# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, జూన్ 24,2014

**TUESDAY, 24TH JUNE, 2014**

14వ శా.స. 1 వ సమావేశం, వాల్యూం-I నంబరు-5

**14TH L.A. I – SESSION, VOL-I NO.-5**

శక సంవత్సరం-1936, ఆషాఢ -3

**3-Ashada, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

----

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**(14వ శాసన సభ)**

**(మొదటి సమావేశము : ఐదవ రోజు )**

**మంగళవారం, జూన్ 24, 2014**

**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభా సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5–6 |
| 2. | సంతాప తీర్మానాలు<br>(ఎ). వి.ఎస్.ఆర్. విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 24మంది విద్యార్థుల మృతిపై సంతాప తీర్మానం)<br>బి) మాజీ సభ్యుల మృతిపై సంతాప తీర్మానం | ..... | 7–9 |
| 3. | పోలవరం ప్రాజెక్టుపై తీర్మానం<br>(గౌ. ముఖ్యమంత్రి గారి ప్రకటన మరియు తీర్మానంపై సభ ఆమోదం ) | ..... | 9–13 |
| 4. | ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ విద్యార్థులచే ఎవరెస్టు పర్వతారోహణపై అభినందన తీర్మాన ప్రతిపాదనకు సభ ఆమోదం | ..... | 13–16 |
| 5. | నల్లధనాన్ని నిరసిస్తూ సభ ప్రతిపాదన మరియు ఆమోదం | ..... | 17–23 |
| 6. | గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చ కొనసాగింపు మరియు సభ ఆమోదం | ..... | 23–109 |
| 7. | గణాంకాల పట్టిక | ..... | 109 & 110 |
| 8. | సభ నిరవధిక వాయిదా (మ.గం.2.30 ని.) | ..... | 110 |

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

**Tuesday, Dated the 24th June, 2014**

(The House assembled at 9.00 a.m. with
Hon'ble Speaker in the Chair)

*****

MR.SPEAKER: Let us take up the Condolence Motions first. I request the Leader of the House to move the Condolence Motion.

SRI NARA CHANDRABABU NAIDU: Sir, I beg to move:

**"That this House places on record its deep sense of sorrow at the demise of 24 students of VNR Vignan Jyothi Engineering College, Hyderabad including a tourist co-ordinator in the recent fatal incident that took place in Beas river, Himachal Pradesh, and conveys its deep sense of sympathy to the members of the bereaved family."**

MR.SPEAKER: Motion moved.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, హైదరాబాద్‌లోని వి.ఎన్.ఆర్. విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కాలేజీకి సంబంధించిన ఇంజనీరింగ్ విద్యార్థులు 24 మంది విహారయాత్రకు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లడం జరిగింది. విహారయాత్రలో భాగంలో బియాస్ నది ఒడ్డున ఫోటోలు తీసుకుంటుంటే అనుకోకుండా వరద నీరు రావడంతో, ఆ నీటిని కూడా ఏ మాత్రం ముందస్తు హెచ్చరికలు చేయకుండా విపరీతంగా వరద నీరు రావడంతో అందులో మొత్తం టూర్ కోఆర్డినేటర్స్‌తో సహా మొత్తం 26 మంది వరద ముంపుకు గురికావడంతో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం. నేను ప్రమాణ స్వీకారం చేసిన జూన్ 8వ తేదీన రాత్రి 8.00 గంటలకు దుర్ఘటనకు సంబంధించిన సమాచారం తెలియగానే వెంటనే అక్కడే ఉన్న హోం శాఖామాత్యుల వారిని సంఘటనకు సంబంధించి సత్వరమే కోఆర్డినేట్ చేయమని ఆదేశించడం జరిగింది. మరుసటి రోజు ఉదయాన్నే మరో మంత్రి శ్రీ నారాయణ గారిని, ఢిల్లీలో స్పెషల్ రెప్రజెంటేటివ్‌గా ఉన్న శ్రీ కంభంపాటి రామ్మోహన్ రావు గారిని, కేంద్ర మంత్రి వర్యులు శ్రీ

పి.అశోక్ గజపతి రాజు గారిని ముగ్గురిని సంఘటన స్థలానికి పంపించడం జరిగింది. అదే విధంగా రాష్ట్రానికి చెందిన ఉన్నతాధికారులను సంఘటన స్థలానికి పంపి మృత దేహాల గాలింపు చర్యలతో పాటు ఇతర తీసుకోవల్సిన చర్యలను తీసుకోవల్సిందిగా ఆదేశించడం జరిగింది. వారు అక్కడే ఉండి అన్ని విధాల సహాయాన్ని అదించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆవేదనతో ఇక్కడ ఉంటే వాళ్లను హిమాచల్ ప్రదేశ్‌లోని సంఘటన స్థలానికి ప్రత్యేక విమానంలో తీసుకువెళ్లడం, దొరికిన మృత దేహాలను అక్కడి నుంచి హైదరాబాద్ నగరానికి ప్రత్యేక విమానంలో తీసుకురావడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు ఓదారుస్తూ వారికి మానోధైర్యాన్ని ఇవ్వడం కోసం ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరిగింది. చేయవల్సిన పనులతో పాటు, అన్ని విధాల సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఇంకా కొన్ని మృతదేహాలు దొరకాల్సి ఉంది. మృతదేహాల వెలికితీత పనులను హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో పాటు ఇటు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాలు పర్యవేక్షిస్తున్నాయి. జరిగిన దుర్ఘటనపైన హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ఒక జడ్జి ద్వారా విచారణ జరిపించారు. విచారణలో కూడా తేలినదేమిటంటే, ఎటువంటి ముందస్తు హెచ్చరికలు చేయకుండా, సైరన్ గానీ మోగించకుండా వరద నీటిని అధికారులు వదలడం తప్పని చాలా స్పష్టంగా విచారణలో తేలింది. జరిగిన దుర్ఘటనపైన నేను కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి రెండు, మూడు లేఖలు వ్రాయడం జరిగింది. కానీ మనం ఎన్ని లేఖలు వ్రాసినప్పటికీ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం తరఫున మృతిచెందిన వారికి ఒక్కొక్కరికి రూ.1,50,000.00 లు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నట్టు ప్రకటించింది. మిగిలిన ప్రక్రియ అంతా మన పైనే వదిలేయడం జరిగింది. నిన్న కూడా కొన్ని మృతదేహాలు హైదరాబాద్‌కు వచ్చాయి. మృతి చెందిన వారిలో కొంత మంది సీమాంధ్రకు మరి కొంత మంది తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నం చేసింది. తల్లిదండ్రులు కోరుకుంటున్నట్టుగా ఆచూకి తెలియాల్సిన మృతదేహాలను కూడా వెలికితీసి రాష్ట్రానికి తీసుకురావడం జరుగుతుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరఫున మృతిచెందిన ఒక్కొక్కరికి రూ.5.00 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికి మనమందరం కూడా ఈ సభ తరఫున చనిపోయిన వారందరికి ఆత్మశాంతి కల్గాలని, అట్లాగే మృతిచెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను. కనుక అందరూ సంతాప తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు చెప్పినట్టుగా 24 మంది మన రాష్ట్రానికి చెందిన హైదరాబాద్‌లోని వి.ఎన్.ఆర్. విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు ఎడ్యుకేషన్ టూర్‌కు సంబంధించి హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లడం జరిగింది. ఆ రాష్ట్రంలోని బియాస్ నది దగ్గర్లోని హైడ్రో పవర్

ప్రాజెక్ట్ పైన అవగాహన పెంచుకునేందుకు ఆ పరిసరాల్లో ఉన్న సమయంలో అనుకోకుండా వరదనీటిని అక్కడి అధికారులు నిర్లక్ష్యంగా ఎటువంటి సిగ్నల్, సైరన్ మోగించకుండా నీటిని నదిలోకి వదలడం వల్ల దాదాపు 24 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు మృతిచెందడం చాలా బాధనిపించే విషయం. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్టుగా ప్రభుత్వం తరఫున కొంత మంది ప్రతినిధులు దుర్ఘటన స్థలానికి వెళ్లడం, ప్రత్యేక విమానం ద్వారా దొరికిన మృతదేహాలను రాష్ట్రానికి తీసుకురావడం, మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించి వారి కోరికె మేరకు సహాయ సహకారాలను ప్రభుత్వం అందించడం జరిగింది. మా పార్టీ తరఫున కూడా ఎం.పి.ల బృందం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి అక్కడి అధికారులతో పరిస్థితిని సమీక్షించడం మేం చేయగల్గిన పనిని చేయడం జరిగింది. మృతుల కుటుంబాలకు మంచి చేసే పనుల విషయంలో ప్రతి ప్రయత్నాన్ని అందరూ చేశారు. అయితే దురదృష్టవశాత్తు జరిగిన ఈ సంఘటనకు అందరూ చింతిస్తున్నారు. అందరం సంతాపం తెలియజేయాల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్టుగా అందరం కూడా సంతాప తీర్మానాన్ని బలపరిచే కార్యక్రమాన్ని చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్: ఈ దుర్ఘటనలో మృతులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించాలని కోరుతున్నాను.

(సభలో అందరూ వారి స్థానాల్లో నిల్చొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

## సభాపతి స్థానం నుండి సంతాప తీర్మానాలు

01. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ గొట్టిపాటి నరసయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

02. ఆంధ్ర శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ మాదాల నారాయణ స్వామి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

03. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ సి.హెచ్. వామన రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

04. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ సి.హెచ్.రామ్ భూపాల్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

05. ఆంధ్ర, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ కె. గోవింద రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

06. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ తవనం చెంచయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

07. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ చిగురుపల్లి శ్యామల రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

08. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ కంభంపాటి లక్ష్మారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

09. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ ఆలె నరేంద్ర గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

10. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ గీట్ల ముకుందరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

11. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ మసాల ఈరన్న గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

12. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యురాలు, మరియు మాజీ మంత్రివర్యులు శ్రీమతి సీతారామమ్మ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

13. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, మాజీ మంత్రివర్యులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, విద్యాదాత గౌరవనీయులు శ్రీ / డా.ఎస్. జనార్ధన్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

14. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు, శ్రీ జి.నరసింహులు నాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

కీర్తిశేషులైన ఈ మాజీ శాసనసభ్యులందరూ రాష్ట్ర ప్రగతి కోసం విశేష కృషి చేశారు. తమ తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసం గణనీయంగా పాటుబడ్డారు. వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ కొద్దిసేపు మౌనం పాటిద్దాం.

(సభలో అందరూ వారి స్థానాల్లో నిల్చొని కొద్దిసేపు మౌనం పాటించారు)

## RESOLUTION ON POLAVARAM PROJECT

MR.SPEAKER: Now, let us take up the Government resolutions. I request the Chief Minister to move the Resolution on Polavaram Project.

**SRI NARA CHANDRABABU NAIDU: Sir, I beg to move:**

**“That this House resolves to request the Government of India to ensure construction and completion of Polavaram Project as a National Project and according to design already approved by Central Water Commission**

**and Government of India; and also to enact a legislation to transfer all submergence mandals of Khammam District to the State of Andhra Pradesh."**

**MR.SPEAKER: Motion moved.**

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర ఒప్పందాల్లోని నిబంధనల ప్రకారం అంతేకాకుండా,1980 GWT అవార్డ్ లోని నిబంధనల ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది. ఆయకట్టు నిర్వహణ 80టిఎంసీల గోదావరి నీటిని కృష్ణానదికి మళ్లించడం. విశాఖపట్నం దాని చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల పారిశ్రామిక అవసరాల కోసం 23.44టిఎంసీలను సరఫరా చేయడం 960ఎన్‌డబ్ల్యు హైడ్రో ఎలక్ట్రికల్ విద్యుదుత్పత్తి కోసం ప్లస్ 150 అడుగుల వద్ద పూర్తి రిజర్వాయర్ మట్టాన్ని నిర్మించడం అత్యంత అవసరం. అంతేగాక సహ నదీ పరివాహక రాష్ట్రాల మధ్య క్షుణమైన చర్చల తరువాత ప్రతిపాదిత ఎఫ్ఐఆర్‌లను నిర్థారించడమైనది. ప్రాజక్టుకు సంబంధించిన అన్నీ చట్టబద్ధమైన సమస్యల్ని పరిశీలించి సరైన పరిశీలన చేసిన తరువాత దానిని ఆమోదించడమైనది. ప్రాజక్టు నిర్మాణ కారణంగా ముంపు అంశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటి అధ్యయనం చేసింది. డిజైన్ మార్చినప్పటికీ కూడా ముంపు ప్రాంతాల్లో ఏదైన గణనీయమైన మార్పుకు వీలు లేదని కాగా, ప్రాజెక్టు ప్రయోజనాలు విపరీతంగా తగ్గిపోతాయని అభిప్రాయ పడింది.

పోలవరం ప్రాజక్టు నిర్మాణం వల్ల భద్రాచలం రెవెన్యు డివిజన్ లోని కొన్ని గ్రామాలు కూనవరం, వరరామచంద్రాపురం, చింతూర్, భద్రాచలం మండలాలు పాల్వంచ రెవెన్యూ డివిజన్ ఏలేర్పాడు, కుక్కునూరు, బూర్గుంపాడు మండలాలు ముంపుకు గురౌతాయి. రీసెటిల్‌మెంట్ పునరావాస పథకాన్ని అమలు చేసే క్రమంలో ప్రాజక్టు ముంపుకు గుర్రైనటువంటి మండలాలన్నింటినీ ప్రాజక్టును అమలు పరుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేర్చడం తప్పనిసరి. ప్రాజక్టు ప్రభావిత కుటుంబాలన్నింటికీ వాస్తవ స్ఫూర్తి మానవీయ కోణంలో ఆర్ అడ్ ఆర్ పథకం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉద్దేశిస్తున్నది. వాస్తవంగా ఆంద్రరాష్ట్రంలో భాగమైన భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లోగల 571 రెవెన్యూ గ్రామాలకు గాను, 280 రెవెన్యూ గ్రామాలను మాత్రమే 2014 మే నెల 29వ తేదీన ఒక ఆర్డినెన్సు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు బదలీ చేయడమైనది.

మునుపటి ఆధ్రాలోని 291 రెవెన్యూ గ్రామాలను తెలంగాణకు వదలి వేయడం జరిగింది. అంతేగాక ఆంధ్ర రాష్ట్రంలో భాగంగా ఉన్నటువంటి నల్గొండ లోని మునగాల,

నడిగూడ, కోదాడ మండలాలకు చెందిన మునగాల పరిగణలోని 23 గ్రామాలను తెలంగాణ రాష్ట్రంలో చేర్చడమైనదని తెలియజేయడమైనది. అందువలన ఇదివరకే ఆమోదించిన డిజైన్‌లకు అనుగుణంగా పోలవరం ప్రాజక్టును 3సంవత్సరాల్లో నిర్మించే విధంగా కేంద్ర ప్రభుత్వం చూడాలని, అంతేగాక సత్వరమే పార్లమెంటులో పోలవరం ముంపు గ్రామాలన్నింటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదలీ చేస్తూ చట్టాన్ని తేవాలని ఈ సభ తీర్మానిస్తున్నది.

మనకు 1956వ సంవత్సరంలో ఏదైతే ఆంధ్ర రాష్ట్రం ఉందో, తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంగా ఏదైతే ఉందో అవి రెండూ కలిసి ఆధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగింది. అనాడు భద్రాచలం రెవెన్యూ డివిజన్ మొత్తం కలిపి 571 గ్రామాలుండేటివి. ఆ గ్రామాల్లో కొన్ని తూర్పుగోదావరి జిల్లాలోనూ, కొన్ని గ్రామాలు పశ్చిమ గోదావరి జిల్లాలోను ఉండేటివి. 1959వ సంవత్సరంలో ఖమ్మం జిల్లా ఏర్పాటు చేసి ఈ గ్రామాలన్నీ పరిపాలనా సౌలభ్యం కోసం ఖమ్మం జిల్లాకు బదలీ చేయడం జరిగింది. నల్గొండలో చూస్తే మునగాల నడిగూడ కోదాడ మండలానికి చెందిన 23 గ్రామాలను ఆరోజు తెలంగాణలో చేర్చారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కు నష్టం జరుగుతుంది.

పోలవరం ప్రాజక్టు నిర్మాణం ఆమోదించబడింది. రాష్ట్రం విడిపోయిన తరువాత కొంతవరకైనా న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతొ ఈ ప్రాజక్టు జాతీయ ప్రాజక్టుగా డిక్లేర్ చేయడం జరిగింది. ఈ విషయంలో కేంద్రంలో ఉండే కాంగ్రెస్ ప్రభుత్వం 220గ్రామాలను ఇచ్చి ఆ గ్రామాల మధ్యలో కొన్ని ముంపుకు గురయ్యే గ్రామాలను ఇవ్వలేక పోయారు. అందువల్ల ఈ ఇబ్బంది ఏర్పడింది. ఎన్నికలకంటే ముందు ఆనాటి యుపిఏ ప్రభుత్వం కొన్ని గ్రామాలను కూడా అంటే ఏవైతే ముంపుకుగురౌతాయో ఆ గ్రామాలన్నింటిని తీసుకొచ్చి ఒక ఆర్డినెన్సు ద్వారా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపించారు, క్యాబినెట్ కూడా నిర్ణయించింది. కానీ ఆ నిర్ణయాన్ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపిస్తూ కొత్త ప్రభుత్వం నిర్ణయం చేయమని తిరిగి పంపించారు. ఆ సందర్భంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం ఇవన్నీ పరిశీలించి ముంపుకు గురయ్యే గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తే తప్ప ఈ ప్రాజక్టు సజావుగా జరుగదు అనే ఉద్దేశ్యంతో ఈ గ్రామాలన్నింటిని ఆంధ్రప్రదేశ్‌లో కలుపుతూ ఒక ఆర్డినెన్స్ జారీచేశారు.

ప్రస్తుతం ఇది ఆర్డినెన్స్ రూపంలో ఉంది. దీనికి చట్టం తీసుకు రావల్సిన అవసరం ఉంది. ఇటీవల కాలంలో చూస్తే తెలంగాణ ప్రభుత్వం మొన్న జరిగిన అసెంబ్లీలో దీనిని ఒక సమస్యగా తయారు చేసే పరిస్థితిని చూశాం. వాస్తవంగా ఆలోచిస్తే చాలా గ్రామాలు నల్గొండలో 23 గ్రామాలు, ఖమ్మంలో 294 గ్రామాలు ఇప్పటికీ తెలంగాణలో ఉన్నాయి. దానికి బదులుగా

కొన్ని ముంపునకు గురయ్యే గ్రామాల్ని ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు డిమాండ్ చేశాం. ఈ ప్రాంతాలన్నీ ఆంధ్రా ప్రాంతంలో ఉన్నాయి, కొన్ని మాత్రం ఎక్కడైతే ముంపుకు గురి అవుతున్నాయో ఆ గ్రామాలన్నింటిని కూడా ఈ రోజు కేంద్ర ప్రభుత్వ చట్టంద్వారా ఆంధ్రప్రాంతానికి ఇచ్చారు. దీనిని రాజకీయం చేయడం మంచిది కాదు. విభజన జరిగింది, తెలుగు వారందరూ కూడా కలిసి ఉండవలిసిన అవసరం ఉంది. ఇటువంటి బహుళార్థక సాధక ప్రాజక్టును అందరం కలిసి ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది.

దీనివల్ల ఒకవైపు గోదావరి డెల్టా పూర్తిగా స్టెబిలైజ్ కావడమే కాకుండా, కృష్ణా డెల్టాకు కూడా కొన్ని నీళ్లు వస్తాయి. కృష్ణా నదిలో చూస్తే కొన్ని నీళ్లు మహారాష్ట్ర, కర్ణాటకలకు వెళ్తుంది. ఓవర్‌ఆల్‌గా చూసినప్పుడు కొద్దిగా ఒరిస్సా, ఛత్తీస్‌గడ్‌లు ముంపుకు గురవుతాయి. ఏది ఏమైనప్పటికీ ఈ ప్రాజెక్ట్ వస్తే, పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో ఐదు, ఆరు జిల్లాలకు నీళ్లు రావడమే కాకుండా మిగిలిన జిల్లాలకు కూడా ఇది ఉపయోగపడుతుంది. ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్ట్ వలన తెలంగాణకు కూడా ఏమాత్రం ఇబ్బంది లేదు. ఎందుకంటే తెలంగాణ ప్రాంతానికి కూడా అన్ని విధాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒకవేళ మనకు కరెంటు ఎక్కువ వస్తే, ఆ కరెంటును కూడా తెలంగాణకు ఇచ్చే పరిస్థితి వస్తుంది. ఇలాంటివన్నీ ఆలోచించినప్పుడు, ఇబ్బందిలేని ప్రాజెక్ట్ మీద, లేనిపోని ఆక్షేపణలు చేయడం మంచిది కాదు. అందుకని ఈ సభ ద్వారా ఆ తెలంగాణ ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కూడా ఇమ్మీడియట్‌గా క్లియర్ చేయవలసిన అవసరం ఉంది. రేపు రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఈ బిల్లుని తీసుకొచ్చి, పూర్తిచేసి, ఒక జాతీయ ప్రాజెక్ట్‌గా తీసుకొని, రాబోయే మూడు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి, తద్వారా కరవు ప్రాంతాలకు, కొన్ని నీళ్లు లేని ప్రాంతాలకు, అప్‌ల్యాండ్స్ వీటన్నిటికీ ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేయడం జరిగింది. దీనిని అందరు కూడా ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా, పూర్తిగా సహకరించవలసిందిగా కోరుతున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు చెప్పినట్టు నిజంగా ఇది ఈ రాష్ట్రానికి అవసరం కూడా. తెలంగాణ రాష్ట్రంలో అక్కడ రాజకీయంగా లబ్ధి పొందేందుకు, దీనిని రాజకీయ అంశంగా వాళ్లు పరిగణించడమే తప్పు. రాష్ట్ర విభజన జరిగేటప్పుడు, రాష్ట్రానికి జరుగుతోన్న అన్యాయంలో కొద్దో, గొప్పో అన్న ఒక అడుగు వాళ్లు ముందుకేసి, మనకు మంచి చేసింది ఏమైనా ఉందా అంటే అది 'పోలవరం' అన్న ఒక 'వరం'ను మనకు

ఇవ్వడమే. అటువంటి విషయాన్ని వాళ్లు క్లియర్‌గా యాక్ట్‌లో కూడా మెన్షన్ చేసినట్లుగా, సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్ట్‌ను కట్టించే బాధ్యత కూడా కేంద్రప్రభుత్వానిదే అని కూడా చెప్పడం జరిగింది. కాబట్టి శ్రీ నారా చంద్రబాబునాయుడు చెప్పినదానికి మేమంతా పూర్తిగా ఏకీభవిస్తున్నాం. సభ కూడా ఏకగ్రీవంగా ఈ తీర్మానానికి ఆమోదం తెలుపుతుందని సంతోషంగా చెబుతున్నాం.

MR. SPEAKER : Now, the Government Resolution moved by the Hon'ble Chief Minister with regard to Polavaram Project is before the House.

The question is :

**"That this House resolves to request the Government of India to ensure construction and completion of Polavaram Project as a National Project and according to design already approved by Central Water Commission and Government of India; and also to enact a legislation to transfer all submergence mandals of Khammam District to the State of Andhra Pradesh."**

**(Pause)**

**The motion was adopted and the Resolution was unanimously Passed.**

**MR SPEAKER: Now, Government Resolution (2) will be taken up. I request the Hon'ble Chief Minister to kindly move the motion.**

ప్రభుత్వ తీర్మానం

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ఇటీవల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ సంఘం చేపట్టిన సాహస యాత్రలో గురుకుల సంస్థ తెలుగు విద్యార్థులైన కుమారి మాలావతి పూర్ణ, 13 సంవత్సరాలు, సాధనపల్లి ఆనందకుమార్, 17 సంవత్సరాలు, ఇద్దరూ పర్వతారోహణ శిక్షకుడు శ్రీ బి. శ్రీకర్‌బాబు ఆధ్వర్యంలో ప్రపంచంలో అతి పెద్ద ఎత్తైన మరియు ఎంతో దుస్సాధ్యమైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం, మన భారతీయులందరికీ, ముఖ్యంగా మన తెలుగుజాతి అంతటకి ఎంతో గర్వకారణం. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఈ ఘనవిజయం సాధించిన ఇద్దరు విద్యార్థుల్ని ముక్తకంఠంతో అభినందిస్తున్నది. అధ్యక్షా, ఈ ఇద్దరు పిల్లలూ సాహసానికి మారు పేరు. కుమారి మాలావతి పూర్ణ, 13 సంవత్సరాల పాప,

**తొమ్మిదవ తరగతి చదవుతుంది. (ఎస్టీ), ధైర్యానికి, సాహసానికి మారు పేరు. ఇంకొకతను సాధనపల్లి ఆనందకుమార్, 17 సంవత్సరాలు, (ఎస్సీ కమ్యూనిటీ), ఇంటర్మీడియట్ చదువుతున్నారు. వీళ్లిద్దరూ కూడ ఇటీవల శ్రీ శేఖర్‌బాబు ఆధ్వర్యంలో అతను ఇన్‌స్ట్రక్టర్‌గా ఉండి, మౌంట్ ఎవరెస్ట్‌ని ఎక్కడం జరిగింది. ఈ సాహసం చేసినప్పుడు వారు చేరుకున్న సమయం ఎర్లీ హవర్స్ 25th May, 2014. ఇంతవరకు చిన్న పిల్లల్లో యంగెస్ట్ అయిన ఆడపిల్లల్లో కుమారి మాలావతి పూర్ణ మొట్టమొదటి అమ్మాయి. ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కడం అబ్బాయిల్లో చూస్తే, ఒక దళిత కుటుంబానికి చెందిన మాస్టర్ సాధనపల్లి ఆనంద్‌కుమార్ మొట్టమొదటి వ్యక్తి. వీళ్లిద్దరూ కూడా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన వాళ్లు. ఏది ఏమైనా తెలుగుజాతికి గర్వకారణం. తెలుగుజాతికి సంబంధించిన ఈ ఇద్దరు పిల్లలు ఒక బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు ఈ విజయం సాధించారు కాబట్టి వారిని మనఃస్ఫూర్తిగా అభినందించాలి. వీళ్ల సాహసానికి మనం అభినందించినట్లయితే, ఇలాంటి సాహసం చేయడానికి ఇంకా చాలామంది ముందుకు వస్తారు. వీళ్ల స్ఫూర్తి అందరికీ ఆదర్శం కావాలి. అందుకనే ఈ హౌస్ ద్వారా వాళ్లిద్దరికీ శుభాకాంక్షలు తెలియజేయజేస్తూ, వాళ్లని మనఃస్ఫూర్తిగా అభినందించివలసిందిగా, అందరూ కూడా సహకరించి ఈ తీర్మానాన్ని బలపరచవలసిందిగా కోరుతున్నాను అధ్యక్షా.**

మిస్టర్ స్పీకర్ః వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు ఈ విషయం చెప్పాలో లేదో నాకు తెలియదు గాని, అజెండాలో ఉన్న అంశాలు మాకు అందలేదు. శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతున్న అంశాలలో ఆయన ఏం మాట్లాడుతున్నారో మాకెవరికీ అర్థం కావటం లేదు. ఈ విషయం చెప్పాలో లేదో నాకు తెలియదు గాని, నేను ఎవరికి చెప్పాలనేది కూడా నాకు తెలీదు. శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు చెబుతున్నారు, మేం వింటున్నాం. అజెండాలో చూస్తే రిసొల్యూషన్స్ అని మాత్రమే ఉన్నాయి. ఏం రిసొల్యూషన్స్ పాస్ చేస్తున్నారో కూడా మాకు తెలియదు, డీటైల్స్ లేవు, ఏమీ తెలయవు. లేచి నిలబడాల్సి వస్తోంది. కాకపోతే రాష్ట్రానికి సంబంధించి మంచి జరిగే కార్యక్రమాలు కాబట్టి అందరం ఏకగ్రీవంగా దీనికి సపోర్ట్ చేస్తున్నాం. కాబట్టి దయచేసి నెక్స్ట్ టైం అయినా దానికి తగ్గ కమ్యూనికేషన్ ఉండేట్లుగా చర్యలు తీసుకోవల్సిందిగా ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః జగన్‌మోహన్ రెడ్డిగారూ, గవర్న్‌మెంట్ రిసొల్యూషన్స్‌కి ముందుగా చెప్పాల్సిన పని లేదు. రెండవ అంశం ఏమంటే బి.ఎ.సి. మీటింగ్‌కి మీరు వచ్చినట్టయితే బాగుండేది. అందువల్ల మీకు కమ్యూనికేషన్ రాలేదు, తప్పితే వేరే ఏం లేదు. ఇందులో.. Subject is very well known to everybody.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, బి.ఎ.సి. మీటింగ్‌కు రావాలనే తపన, తాపత్రయం మాకూ ఉంది. ఉండేవి రెండే పక్షాలు, అధికార పక్షం, ప్రతిపక్షం. అయినా కూడా అధికారపక్షానికి చెందిన వాళ్లని ఎంతమందిని బి.ఎ.సి.లో పెడుతున్నారు? ప్రతిపక్షానికి చెందిన వాళ్లని ఎంతమంది బి.ఎ.సి.లో ఉన్నారన్నది చర్చించవలసి ఉంది. పూర్తిగా ప్రతిపక్షపార్టీ వాయిస్సే లేకుండా చేస్తున్నారన్నది నేను వేరే చెప్పనవసరరం లేదు. ఇది సభ విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. ఇది ఒక ప్రిసిడెంటుగా నాంది పలుకుతోంది. ఇవాళ అధికారంలో మీరు ఉండొచ్చు, రేపు పొద్దున్న అధికారంలోకి మేం రావచ్చు. కానీ ఇవాళ మనం సెట్ చేసే ప్రిసిడెంట్సు మాత్రం రాబోయే తరాలకు అవి ప్రిసిడెంట్సుగా మారతాయనే సంగతిని మర్చిపోకూడదు. ఇది గౌరవ సభకు అధ్యక్షుని ద్వారా తెలియజేసుకొంటున్నాను అధ్యక్షా.

శ్రీ యనమల రామకృష్ణుడు : Sir, there are two issues. ఒకటి సాధారణంగా గవర్నమెంట్ రిజొల్యూషన్స్ పాస్ చేసేటప్పుడు, వాటిని ప్రవేశపెట్టేప్పుడు మెంబర్స్‌కు కూడా ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సివుంటుంది. ఇప్పుడుండే అర్జెన్సీలో, మనకుండేది ఈ ఒక్కరోజే కాబట్టి, ఆ రిజొల్యూషన్స్ ఇస్తామని బి.ఏ.సి.లో రైజ్ చేయడం, తమరి పర్మిషన్‌తోటి ఈరోజున లీడర్ ఆఫ్ ది హౌస్ ఆ రిజొల్యూషన్స్ మూవ్ చేస్తున్నారు. ఒక ఇబ్బంది ఏమిటంటే మేము అది తయారుచేయడంలో కొంత ఆలస్యమైంది. ఇకనుంచి మళ్ళీ అది రిపీట్ చేయకుండా అడ్వాన్స్‌గా మీకు ఆ ఇన్ఫర్మేషన్ ఇస్తాం. రెండో విషయానికొస్తే, బి.ఏ.సి.కి సంబంధించి కాంపొజిషన్... ఇదంతా కూడా రూల్స్, ప్రాక్టీసెస్‌లో ఉంది. రూల్స్ ప్రకారంగా స్పీకర్‌గారికి నిర్ణయం తీసుకునే అధికారం కూడా ఉంది. దానిప్రకారమే మొన్న బి.ఏ.సి.కి పిలిచి, కాంపొజిషన్ చెప్పారు. చెప్పిన ప్రకారంగా గవర్నమెంట్ తరపున మేము పార్టిసిపేట్ చేశాం. ప్రతిపక్షం కూడా రావలసివుంది. కానీ, రాలేకపోయారు. ఎందుకు రాలేకపోయారనే విషయమై మాకు ఇన్ఫర్మేషన్ లేదు. తరువాత..... that is left to the opposition అని అనుకున్నాం. అధ్యక్షా, అందువల్ల బి.ఏ.సి.రూల్స్ ప్రకారంగానే పిలిచారని మేము భావిస్తున్నాం. బి.ఏ.సి. కాంపొజిషన్ అనేది నిర్ణయించవలసినది స్పీకర్ గారు. రూల్స్ ప్రకారంగానే పిలిచారు. ఒకవేళ

వాళ్ళేదైనా రెప్రజెంటేషన్ ఇవ్వదలిస్తే, స్పీకర్‌గారికి ఇస్తే, ఫీజిబిలిటీ ఉంటే, రూల్స్ ప్రకారం చేయడానికి ఎవరికీ అబ్జెక్షన్ లేదు.

మిస్టర్ స్పీకర్ః ప్రిసిడెంట్స్ అని శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారన్నారు. ప్రిసిడెంట్స్ నేను కూడా కోట్ చేశాను. బి.ఏ.సి.కి రావలసినదిగా నేను సిన్సియర్‌గా అప్పీల్ చేశాను. మీరు మీ విషయాలు మీరు చెప్పారు. నేను కూడా గత ప్రిసిడెంట్స్ కోట్ చేసి మిమ్మల్ని రమ్మని చెప్పాను. Again, I will try to convince you. Please continue the debate.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఆ ఇద్దరు పిల్లలకు నిజంగా సభతరపు నుండి అభినందనలు తెలపాల్సిన అవసరముంది. పిల్లలు చేసిన ఈ గొప్పపని మనందరికీ కూడా స్ఫూర్తిదాయకం. ఎవరెస్టు శిఖరం ఎక్కడం అంటే... అందులోనూ ఆ వయస్సులో, అదీ పేద పిల్లలు.... వారికి ఫెసిలిటీస్ కూడా సరిగ్గా ఉండవు. అయినాకూడా వాళ్ళు చేయగలిగారు అంటే వారిని గొప్పగా అభినందిచాల్సి వుంది. ఈ అభినందన కార్యక్రమం యునానిమస్‌గా చేసేందుకు మనస్ఫూర్తిగా మా అభినందనలు కూడా తెలుపుతున్నాను.

(సభలోని సభ్యులందరూ బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

**MR.SPEAKER: The Government Resolution No.2 is before the House. Now, the question is:**

**"The Resolution congratulating the team consisting of Kum.Malavath Poorna, a 13 year old S.T.girl and Mr. Sadanapalli Anand Kumar, a 17 year old boy of S.C. Community from A.P. Residential Educational Institutions Society under the supervision of Sri B.Sekhar Babu on creating history by scaling highest mountain peak in the world, Mount Everest in the early hours on 25th May 2014" be passed".**

**(Pause)**

**The Motion was adopted and the Resolution was passed.**

MR.SPEAKER: Now the Chief Minister will move another Resolution(3).

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ఇది అతిముఖ్యమైన తీర్మానం. **It is a resolution expressing support for the measures initiated by Government of India to control the menace of Black Money."**

**"Sir, this House expresses its strong appreciation and unstinted support to the measures initiated by Government of India to control the menace of Black Money in the Country.**

**The Black Money and Corruption are the twin cancers affecting every sector of the society and adversely impacting every citizen of the country. Corruption and black money directly weaken the efficiency of market economy and undermine the effectiveness of the Government in providing the required public goods and promoting equity.**

**The House expresses its deep concern that this size of India's Black Money is estimated to be around 23% to 26% of the total economy. This menace slows down the economic growth significantly and directly impacts negatively on the efforts to reduce poverty.**

**There is an urgent need for comprehensive reforms that should include the Political System, Electoral Process, Administrative Machinery, Judicial Establishment and the Governance procedures and systems. This requires creation of effective technology based Governance systems, close co-ordination between the Central and State Governments, collaboration with the private sector, Civil Society and Media. Moreover, in an increasingly globalized environment, it would need strong initiatives on the part of India to develop and strengthen mutual co-operation with the world. In this back ground, this House resolves to request the Government of India to take all possible measures to create corruption free India and eradicate the menace of black money. The Andhra Pradesh Government will take all necessary measures to create corrupt free Andhra Pradesh and provide full support to the Government of India to eradicate Black Money".**

MR.SPEAKER: The Resolution moved. Now, discussion on the Resolution.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, రోజూ పేపర్లో చాలామంది చూసుంటారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫస్ట్ కేబినెట్ మీటింగ్‌లో బ్లాక్‌మనీని ఎరాడికేట్ చేయడానికి 'సిట్' వేశారు. ఈరోజు కూడా ఆ దేశానికి ఒక లెటర్ వ్రాస్తూ, ఎవరైతే బ్లాక్‌మనీ హోల్డర్స్ ఉన్నారో, స్విట్జర్‌ల్యాండ్ నుండి వారందరి పేర్ల జాబితా ఇవ్వమని కోరడంజరిగింది. ఇది ఇప్పటినుంచే కాదు, చాలా రోజులుగా దేశంలో అవినీతి పెరిగిపోవడం, బ్లాక్‌మనీ మనదేశాన్ని దాటి విదేశాలకు వెళ్ళిపోవడం, కొన్ని టాక్స్ హెవెన్స్ కంట్రీస్‌లో ఆ డబ్బులు దాచుకోవడం, మళ్ళీ ఆ డబ్బులు తీసుకువచ్చి, అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టేవిధంగా ఖర్చుపెడుతున్నారు. ఎన్నికల్లో కావచ్చు, పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌లో పెట్టడం గానీ... ఇటువంటి చాలా భయంకరమైన పరిస్థితులున్నాయి. పేదవాడికి మాత్రం తినేదానికి తిండి లేదు. త్రాగడానికి మంచినీళ్ళు లేవు. పేదరికంతో బాధ పడుతున్నారు. కానీ డబ్బులు మాత్రం విదేశాల్లో మూలుగుతున్నాయి. అధ్యక్షా, కొంతమందికైతే డబ్బుమీద వ్యామోహం. ఒక ఆశ. లేకపోతే ఒక కోరిక. అవసరాలకు సరిపడా అయితే ఫర్వాలేదు. కానీ, అదొక పిచ్చగా తయారైపోయి, దేశం యొక్క ఆర్థిక వ్యవస్థకు ఒక పారలల్ ఎకానమీ రన్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీ నరేంద్రమోదీ గారు ప్రధానమంత్రి అవుతూనే, మొదటి కేబినెట్ మీటింగ్‌లో చాలా డెసెసివ్‌గా యాక్షన్ తీసుకున్నారు. యుపిఏ గవర్నమెంట్‌లోని కాంగ్రెస్ పార్టీ, ఎన్నో సంవత్సరాలుగా అన్ని ప్రతిపక్షాలు ఎన్నోసార్లు ఒత్తిడి తీసుకువచ్చినా, దేశమంతా ముక్తకఠంతో ఆరోజు ప్రభుత్వాన్ని ఖండించినా, 'అన్నాహజారే' లాంటి వ్యక్తి ఈ కరప్షన్‌ను పూర్తిగా ఎరాడికేట్ చేయాలని, దేశమంతా ఆందోళన చేసినా ఏమాత్రం పట్టించుకోలేదు. దానికి కారణం, ఆనాటి ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయారు. పూర్తిగా అవినీతిని ఎంకరేజ్ చేశారు. ఎక్కడికక్కడ కాంగ్రెస్ పార్టీ పాలన ఒక అవినీతి పాలనగా తయారై, దేశంలో ఒక పారలల్ వ్యవస్థ క్రింద ఈ కరప్ట్ మనీ తయారైంది. ఇలాంటి సందర్భంలో ఒక మంచిపని శ్రీ నరేంద్రమోదీ గారు చేస్తున్నారు. దాన్ని మనస్ఫూర్తిగా మనం స్వాగతం పలకాలి. లేకపోతే దేశంలో ఈయొక్క పేదరికం పోయే సమస్యలేదు. అలాంటి శుభసందర్భంలో మనంకూడా అభినందించడం జరిగింది. అయితే ఒక్క బ్లాక్‌మనీ తేవడమేకాదు. ఇంకా కొన్ని నిర్ణయాలు చేయాల్సిన అవసరముంది. ఈరోజు పొలిటికల్ రిఫార్మ్స్ రావాలి. ఎకనమిక్ రిఫార్మ్స్ రావాలి. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ రావాలి. అవసరమైతే రూ.500/-, రూ.1000/- డినామినేషన్ నోట్లను అవాయిడ్ చేయాలి. అటువంటి హయ్యర్ డినామినేషన్ ఉన్న నోట్లను అమెరికాలో ఎప్పుడో డిమాలిష్ చేశారు. మన దేశంలో కూడా ఇవన్నీ చేయడమే కాకుండా, అన్నింటిని బ్యాంకు అకౌంట్ల ద్వారా జరిగేట్లు చేయగలిగితే, ఎవరైతే ఇలాంటి ఖర్చులు పెడుతున్నారో, అవన్నీ కూడా కంట్రోల్ చేసే పరిస్థితి వస్తుంది. తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో చెప్పాం. మళ్ళీ ఈరోజు చెప్తున్నాం. కరప్ట్ ఫ్రీ ఇండియాను చూడడం, తెలుగుదేశం పార్టీ ఆశయం. దానికోసం పోరాడతాం. పోరాడడమే కాదు.... అన్ని విధాలైన చట్టాలను తీసుకువస్తాం. చట్టాలను తీసుకురావడమే కాదు. అవినీతిని

ఎవ్వరు, ఎక్కడ చేసినా వాళ్ళను కఠినంగా శిక్షించే దిశగా ముందుకుపోతామని, ఈ తీర్మానాన్ని అందరూ కూడా ఏకగ్రీవంగా బలపరచవలసిందిగా అందరినీ కోరుతున్నాను.

గౌరవ సభాపతిః శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారూ.....

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి : శ్రీ నరేంద్రమోదీ గారు పార్లమెంట్‌లో ఈ ప్రస్తావన చేయడమే కాకుండా, సిట్‌ను కాన్స్టిట్యూట్ చేసి, స్విట్జర్లాండ్ లాంటి దేశాల నుంచి, ఇతర దేశాల నుంచి, బ్లాక్‌మనీ ఎక్కడైతే, ఎవరి దగ్గరైతే ఉందో వాళ్ళ డీటెయిల్స్, వాళ్ళ అకౌంట్స్ తెప్పించే కార్యక్రమం చేయడం నిజంగా హర్షణీయం. అందుకు మనస్ఫూర్తిగా అందరం సపోర్టు చేస్తున్నాం. అధ్యక్షా, ఇది ఒక్కటే కాదు, మొన్న జరిగిన ఎన్నికలు అందరం చూశాం. ఏయే పార్టీలు ఎంతెంత డబ్బులు ఖర్చు పెట్టాయన్న సంగతి, ఆ కాన్స్టిట్యుయన్సీలో ఆ ఓటర్లను అడిగితే చాలు చెప్పగలుగుతారు.... ఎవరెవరు ఎంతెంత డబ్బులు ఖర్చు పెట్టారో?

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు)

అది బ్లాక్‌మనీ ఔనో, కాదో నాకు తెలీదుగానీ అధ్యక్షా, నియోజకవర్గాల్లో మొన్న జరిగిన ఎన్నికలు చూస్తే ఏ ఓటరుని అడిగినా కూడా చెప్పగలుగుతాడు. (మైకు కట్ చేయబడింది)

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ప్రతీ హౌస్‌లో కూడా వెనకాల గాంధీ గారి చిత్రపటం వద్ద ''సత్యమేవ జయతే'' అని వ్రాసి ఉంటుంది. అది పెట్టడం మరచిపోయారు. అంచేత శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారు సత్యాలు మాట్లాడితే బాగుంటుంది. ఆ బోర్డు కూడా తొందరగా పెడితే అది చూసైనా సత్యం మాట్లాడతారు.

మిస్టర్ స్పీకర్ః శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారూ......

వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నిజమే శ్రీ యనమల రామకృష్ణుడుగారు చెప్పినట్లు ఎదురుగానే గాంధీ గారి ఫోటో ఉంది, 'సత్యమేవ జయతే' అని రాసి ఉండటం వాస్తవమే. వారు ఏమి చేశారో వారి మనస్సాక్షికి అడగాలి. బ్లాక్‌మనీ, ఇతర దేశాలలో డబ్బులు ఉంచడం, అవసరమొచ్చినపుడు ఆ డబ్బులు తీసుకొనడం, అవసరాలకు వాడుకోవడం, వీటిని ప్రస్తావించదలచాను. 2004వ సంవత్సరానికి ముందు ఇద్దరు ముఖ్యమంత్రులు ఎన్నికల

సమయంలో డబ్బులు తెప్పించుకున్నారని, హసన్ ఆలీ అనే షేర్ మార్కెట్ బ్రోకర్ తన డైరీలో రాసుకున్నాడు. ఆ బిగ్‌బాస్ ఎవరో, ఆ డబ్బు తెప్పించుకున్నవారు ఎవరో మాకైతే తెలియదు. ఆ వివరాలు 'సిట్' అనే సంస్థకు అందజేస్తే బ్రహ్మాండమైన ఫలితాలు వస్తాయి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రసంగానికి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

నేను బిగ్‌బాస్ అన్నానే తప్ప, మిమ్ములను ఉద్దేశించి చెప్పలేదే! గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకుంటారు. మీరా, కాదా అన్నది మనస్సాక్షిని మీరు అడగాలి. మొత్తానికి శాసనసభలో ఈ తీర్మానం చేయడం నిజంగా సంతోషకరమైన పరిణామం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అభినందనలు తెలుపుతున్నాం.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: Now, leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ శాసనసభలో ఎవరి దగ్గరనైనా ఇంకా సమాచారం, డైరీలు, డేటా ఉంటే భారతప్రభుత్వానికి, సంబంధిత ఏజెన్సీస్ లేదా మాకు ఇవ్వండి. వాటి మీద తప్పకుండా చర్య తీసుకుంటాం. అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేయడం తెలుగుదేశం పార్టీ ధ్యేయం. అందులో అనుమానం అవసరం లేదు. ఈ రోజే కాదు గడచిన 10 సంవత్సరాలుగా అవినీతిపై పోరాడుతున్నాం. 'రాజా ఆఫ్ కరెప్షన్' అనే పుస్తకంలో, మైనింగ్ మాఫియా గురించి, ఓబులాపురం మైనింగ్‌పైన, అవినీతిపై జరిగిన విషయాలు ప్రచురించాం. అధ్యక్షా, నేను వ్యక్తులపైన పోరాడను, వ్యవస్థలపై పోరాడుతాను. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు చాలాసార్లు తప్పులు చేస్తే, వాటిపై పోరాడాము. ఒక ఉదాహరణగా స్వర్గీయ నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు చేసిన అవినీతిపై పోరాడితే కోర్టులో స్ట్రిక్చర్స్ పాస్ అయితే అప్పుడు ఆయనను మంత్రి పదవి నుండి కాంగ్రెస్ హైకమాండ్ తీసివేసే పరిస్థితి వచ్చింది. కనుక నాకు వ్యక్తులతో ప్రమేయం లేదనే విషయం గుర్తుపెట్టుకోవాలి.

అదే విధంగా శ్రీ అన్నా హజారే ఢిల్లీలో అవినీతిపై ఉద్యమం చేస్తే నేను ప్రతిపక్ష నాయకుడిగా ఆయనకు సంఘీభావం తెలియజేస్తూ పాదయాత్ర చేశాను. ఈ దేశంలో అవినీతి పూర్తిగా ప్రక్షాళన కావాలి. బ్లాక్‌మనీ పూర్తిగా పోవాలి. పారదర్శక పద్ధతులు రావాలి. కొన్ని దేశాలలో 'జీరో' అవినీతి ఉదంటే వారు అనుసరించే పద్ధతులే కారణం. మన దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి, కాని తగిన విధంగా ఇతర సంస్కరణలు రాలేదు. ఆర్థిక సంస్కరణల

వల్ల వచ్చిన సంపదను కొంతమంది దోచుకొనే పరిస్థితి వచ్చింది. ఇది దేశానికి మంచిది కాదు. మీరందరూ సహకరిస్తే పద్ధతులు మారుద్దాం. దానికి నేను ముందుంటాను. దేశంలో ప్రధానమంత్రి గారు అవినీతిని అంతమొందించడానికి ముందుకు వచ్చారు. కేంద్రంలో మేము కూడా భాగస్వాములం. బీజేపీ, ఎన్‌డీఏ కలిసి ఈ దేశంలో అవినీతి పూర్తిగా ప్రక్షాళన చేయడం కోసం అన్ని విధాలా ప్రయత్నం చేస్తాం, దీనికి ప్రతిపక్షం వారు కూడా సహకరించమని కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, మేము ఆ బిల్లును వ్యతిరేకించడం లేదు, రాజా ఆఫ్ కరప్షన్ పుస్తకం గురించి ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడుపై కమ్యూనిస్ట్ ఆఫ్ ఇండియా ప్రింట్ చేసిన 'బాబు జమానా, అవినీతి ఖజానా' పుస్తకం గురించి మాట్లాడి ఉంటే బాగుండేది.

తన సొంత కూతురిని ఇచ్చిన మామ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి గురించి ఏమి చెప్పారో దానిని కూడా చెప్పి ఉంటే చాలా బాగుండేది.

(అధికారపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

ఆయన గారి మీద ఏవైతే కేసులున్నాయో వాటి మీద విచారణ జరగకుండా, టెక్నికల్ గ్రౌండ్స్ క్రింద కేసులను కొట్టేయించుకోవడమో, స్టేలు తెచ్చుకోవడమో చేశారు. ఒక కేసును ప్రస్తావించదలిచాను ఐఎంజీ కేసు. తన మీద సీబిఐ విచారణ చేయించుకోమనండి, ఇదే చంద్రబాబు నాయుడు గారు ఇవే మాటలు మాట్లాడుతారేమో చూస్తాను.

(అధికారపక్ష సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం.)

ముఖ్యమంత్రి గారికి ఇప్పటికైనా జ్ఞానోదయం అయ్యింది. చాలా సంతోషం. ఇక నుంచి మంచి చేస్తానన్న ఆలోచన వారిలో ఉంది, మరీ మరీ సంతోషం. ఈ తీర్మానానికి ఏకగ్రీవంగా సమ్మతి తెలుపుతున్నాం.

శ్రీ యనమల రామకృష్ణుడుః శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు సభానాయకుడిని అడ్రస్ చేస్తూ 'ఆయన' అనడం మంచి పద్ధతి కాదు. పార్లమెంటరీ ప్రాక్టీస్ కాదు.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు స్పందిస్తూ 'ఆయన గారు' అన్నారన్నారు.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు అవినీతి గురించి మాట్లాడుతుంటే 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు'గా ఉంది.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.)

ఇక్కడున్న సభ్యులు ఎవరూ కూడా 16 మాసాలు జైల్లో లేరు, ఎవరిపై లక్ష కోట్ల ఆరోపణలు రాలేదు, ఎవరిపై కూడా రూ.1,100 కోట్ల అటాచ్‌మెంట్ జరగలేదు. రూ.43,000 కోట్ల అవినీతి జరిగిందని సీబీఐ నిర్ధారించిన విషయం అందరికీ తెలుసు. సభానాయకుడు మంచి సంప్రదాయాన్ని నెలకొల్పడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దాన్ని సమర్థించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే 'అవినీతిరహిత భారతదేశం' ఉండాలని 'సిట్' వేస్తే మనం మద్దతు తెలపాలి. పాత చరిత్రను, లేని విషయాలను, సత్యదూరమైన విషయాల గురించి మాట్లాడం శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి తగదు. వాటి గురించి మాట్లాడదలిస్తే అవినీతి గురించి చర్చ జరపండి. ఎవరెంత అభివృద్ధి చేశారో, అవినీతి చేశారో, ఎంత దోచుకున్నారో, ఇదే శాసనసభలో అందరూ చర్చించుకోవచ్చు.

**MR.SPEAKER: The Government Resolution is before the House. Now, the question is:**

**"Resolution Expressing support for the measures initiated by Government of India to control the menace of Black Money.**

**This House expresses its strong appreciation and unstinted support to the measures initiated by Government of India to control the menace of Black Money in the Country.**

**The Black Money and Corruption are the twin cancers affecting every sector of the society and adversely impacting every citizen of the country. Corruption and black money directly weaken the efficiency of market economy and undermine the effectiveness of the Government in providing the required public goods and promoting equity.**

**The House expresses its deep concern that this size of India's Black Money is estimated to be around 23% to 26% of the total economy. This menace slows down the economic growth**

**significantly and directly impacts negatively on the efforts to reduce poverty.**

**There is an urgent need for comprehensive reforms that should include the Political System, Electoral Process, Administrative Machinery, Judicial Establishment and the Governance procedures and systems. This requires creation of effective technology based Governance systems, close co-ordination between the Central and State Governments, collaboration with the private sector, Civil Society and Media. Moreover, in an increasingly globalized environment, it would need strong initiatives on the part of India to develop and strengthen mutual co-operation with the world. In this back ground, this House resolves to request the Government of India to take all possible measures to create corruption free India and eradicate the menace of black money. The Andhra Pradesh Government will take all necessary measures to create corrupt free Andhra Pradesh and provide full support to the Government of India to eradicate Black Money be passed."**

**(Pause)**

**The Motion was adopted and the Resolution was passed.**

మిస్టర్ స్పీకర్‌ః గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను as proposed by the Minister for Finance అవినీతిపై చర్చ జరపాలంటే సరైన విధంగా రండి, we will take it up during appropriate time.

తరువాతి అంశం, గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై తెలిపే చర్చకు ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. Jagan Mohan Reddy garu, take 10 minutes and conclude.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, స్పీకర్‌గా తమరు పర్మిట్ చేశారు కాబట్టి మాకేమీ అభ్యంతరం లేదు. మీరు హౌస్‌లో ఏ నిర్ణయం తీసుకున్నా దానికి మేం కట్టుబడి వుంటాము. నిన్న మూడు నాలుగు సార్లు మీరు వారిని కంక్లూడ్ చేయమని చెప్పినా కంక్లూడ్ చేయనందున ప్రొలాంగ్ అయిన సందర్భమిది. బిఎసికి వారు రాలేదు కాని మనం ప్రతి రోజూ సమావేశాలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు నిర్వహించాలని స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయం మేరకే తమరు నిన్న

వారికి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సమయమిచ్చి అడ్జర్న్ చేయడం జరిగింది. అయినప్పటికీ నిన్న వారి ప్రసంగం పూర్తి కాలేదని ఈ రోజు తమరు వారికి పది నిమిషాల్లోపూర్తి చేయమని ఇప్పుడు అవకాశమిచ్చారు. దానికి మాకేమీ అభ్యంతరం లేదు. వారిని వీలైనంత త్వరగా పూర్తి చేయమనండి. ఎందుకంటే మధ్యాహ్నం 12.00 గంటలకు లీడర్ ఆఫ్ ది హౌస్ ఇక్కడ రిప్లై ఇవ్వవలసి ఉంది. ఆ తరువాత మరల కౌన్సిల్‌లో కూడా వారు రిప్లై ఇవ్వాల్సిన అవసరముంది. అందుచేత లీడర్ ఆఫ్ ది హౌస్‌కి మధ్యాహ్నం 12.00 గంటలకు రిప్లై ఇవ్వడానికి వీలుగా తమరు సమయం ఇవ్వాలని ఈ లోగా లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ గారి ప్రసంగాన్ని, మిగతా అందరి ప్రసంగాన్ని పూర్తి చేయించేందుకు తమరు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇక్కడుండేది రెండే రెండు పక్షాలు. అధికార పక్షం మరియు ప్రతిపక్షం. దయవుంచి ప్రతిపక్షానికి ఎంత సమయం కేటాయించారో తెలియజేస్తే దానికనుగుణంగా మా కార్యాచరణకు ప్లాన్ చేసుకుంటాము. అధికార పక్షం దాదాపుగా రెండు గంటల 15 నిమిషాలు మాట్లాడగా ప్రతిపక్షం నుంచి నేనొక్కడినే మాట్లాడాను. మీరంటున్నట్లుగా నేను మాట్లాడిన ఆ రెండు గంటల్లో కూడా దాదాపు 17 సార్లు నన్ను ఇంటరప్ట్ చేశారు. దానినిబట్టి నాకెంత సమయం ఇచ్చారన్నది మీరే అర్థం చేసుకోవచ్చు. ఇక గౌరవనీయ మంత్రి రామకృష్ణుడు గారు చెప్పిన అంశానికి చిన్న కరెక్షన్ ఏమిటంటే నిన్న మీరు నన్ను కంక్లూడ్ చేయమన్నప్పుడు మరో 15 నిమిషాల సమయం కావాలని రిక్వెస్ట్ చేశాను. ఆ 15 నిమిషాలు కాకముందే మీరు నా మైకు కట్ చేయడం జరిగింది. అలా కట్ చేయకముందే మధ్యాహ్నం 2.00 గంటలకు సమావేశాలను ముగిస్తున్నామని, మరుసటి రోజు కంటిన్యూ చేయమని మీరు ఒక మాట నాకు చెప్పి వుంటే చాలా సంతోషంగా వుండేది. నేను ఈ విషయం ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే మీరు అలా చెప్పకుండా మైకు కట్ చేయడం చాలా బాధ అనిపించింది అధ్యక్షా. కనీసం ఇకమీదట ఇలాగ జరగకుండా చూడవలసిందిగా తమరిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, మనం బిఏసి నిర్ణయం ప్రకారం నడచుకోవాలి. అందులో ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభ నడుపుకోవాలని నిర్ణయం తీసుకోవడంజరిగింది. ఆ మేరకే మీకు మధ్యాహ్నం 2.00 గంటలకు అవకాశమివ్వడం జరిగింది. అంతకు పది నిమిషాల ముందు నుండే కంక్లూడ్ చేయమని మీకు పదే పదే చెప్పడం జరిగింది. అందుకనే మీకు ఇప్పుడు పది నిమిషాల సమయమివ్వడం జరిగింది. ఎందుకంటే సభలో ప్రతి సభ్యుడికీ రెస్పెక్ట్ ఇవ్వడం జరుగుతుంది. మరీ ముఖ్యంగా లీడర్ ఆఫ్ ది హౌస్‌కి కాని, లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కి గాని తగిన రెస్పెక్ట్

ఇవ్వడం జరుగుతుంది. దానిని సద్వినియోగం చేసుకోవాలి. నిన్న మీరు గంటా 40 నిమిషాలు మాట్లాడారు. ఇప్పుడు పది నిమిషాల్లో ముగించండి.

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డిః మీరన్నట్లుగా కంక్లూజన్ అయిపోవచ్చింది అధ్యక్షా. మరో పది నిమిషాలకున్నా ఎక్కువ సమయం తీసుకోను. కాని అధ్యక్షా అపోజిషన్ నుండి మాట్లాడింది నేనొక్కడినే. నేను గంటా 40 నిమిషాల సమయం మాట్లాడానని మీరుంటున్నారు. అపోజిషన్ పార్టీకి ఎంత సమయం కేటాయించారో చెబితే దాని ప్రకారం మేం మాట్లాడడానికి తగిన సమయాన్ని ప్లాన్ చేసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః వారు కాని, మీరు కాని మెంబర్స్ ఎవరైనా తక్కువ టైం తీసుకుని మాట్లాడితే ఎక్కువ మంది మాట్లాడడానికి అవకాశముంటుంది.

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా మాకు ఓవరాల్ టైం ఎంత ఇస్తున్నారు?

మిస్టర్ స్పీకర్ః రెండున్నర గంటలు.

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి ః మాకు ఎండున్నర గంటలైతే మరి వారికి ఎన్ని గంటలు?

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, టైం ఎలకేషన్ అనేది పార్టీ సభ్యుల సంఖ్యను బట్టి ప్రపోర్షనేట్‌గా తమరి ఆఫీసు వారు నిర్ణయించడం జరుగుతుంది. వారు నిర్ణయించిన ప్రకారం అధికార పార్టీకి నాలుగు గంటలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి రెండున్నర గంటల టైం ఎలాట్ చేయడం జరిగింది. వాళ్లకు కేటాయించిన ఆ రెండున్నర గంటల్లో జగన్మోహన్ రెడ్డి గారే మాట్లాడినా మేం వింటాం. ఆ టైంలో వాళ్లు ఒక్కరే మాట్లాడతారా, ఇద్దరు మాట్లాడతారా లేక ముగ్గురు మాట్లాడతారా అనేది వాళ్లిష్టం. వాళ్లకు రెండున్నర గంటల టైం కేటాయిస్తే మాకు నాలుగు గంటల టైం కేటాయించడం జరిగింది.

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డిః ప్రపోర్షనేట్‌గా టైం కేటాయిస్తారని చెప్పినందుకు థ్యాంక్స్ రామకృష్ణుడు గారూ. కంక్లూజన్‌లో నేను చెప్పదలకుచున్నవి రెండు సూచనలు అధ్యక్షా. ఈ రెండు సూచనలు కూడా చాలా అవసరం. నేను నిన్ననే వాటి గురించి చెప్పవలసివుండేది. కాని నిన్న నాకు సమయం దొరకని కారణంగా చెప్పలేకపోయాను. అధ్యక్షా, మీ అందరికీ తెలిసిన విషయమే. ఇవ్వాళ కృష్ణా ఆయకట్టుకు నీరందని పరిస్థితి వుంది. గవర్నర్ గారు

మార్చినెలలోనే శ్రీశైలం నుంచి, నాగార్జున సాగర్ నుంచి 33 టిఎమ్‌సీల నీరు పంపించడం, దాని తరువాత పది టిఎమ్‌సీల నీరు ప్రకాశం బ్యారేజ్‌కు పంపించి వ్యవసాయ అవసరాలకు వినియోగించమని చెప్పడం జరిగింది. కాని ఇవ్వాళ పరిస్థితి చూస్తే క్రిష్ణా జిల్లాలోని రైతాంగం త్రాగు నీటికైతేనేమి, వ్యవసాయం కోసమైతేనేమి, చెరువులు నింపే కార్యక్రమానికైతే నేమి తీవ్ర ఇబ్బందులో వున్నారు. నాగార్జున సాగర్ నుంచి నీరు వదలని పరిస్థితి కనపడుతోంది. దయవుంచి దాని మీద ధ్యాస పెట్టవలసిందిగా సభా ముఖంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా అడగదలచుకున్నదేమంటే ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు నెల కావస్తోంది. కాస్తో కూస్తో నెల కూడా దాటబోతోంది. ఈ నెల రోజుల్లో ప్రభుత్వం ఏం చేసిందన్నది గుండెల మీద చేయివేసుకొని ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఈ నెల రోజుల్లో మీ ప్రోగ్రెస్ రిపోర్టు ఏమిటంటే మీ అధికార పక్షానికి ఓట్లు వేయలేదన్న ఒకే ఒక కారణం చేత ఎన్నికలైన తరువాత ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వారిపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరిగాయి. ఈ దాడుల వల్ల ఈ నెల రోజులలోపల దాదాపు 17 మంది వైఎస్‌ఆర్‌సీపీ కార్యకర్తలు చనిపోయారు. విజయనగరం జిల్లాలో ఒకరు, తూర్పు గోదావరి జిల్లాలో ఇద్దరు, క్రిష్ణా జిల్లాలో తొమ్మిది మంది గుంటూరు జిల్లాలో ఒకరు, ప్రకాశం జిల్లాలో ముగ్గురు, కర్నూలు జిల్లాలో ఒకరు చొప్పున మొత్తం 17 మంది చనిపోయారు. అట్లాగే తీవ్రంగా గాయపడిన వారు మొత్తం 41 మంది వుండగా విజయనగరం జిల్లాలో ముగ్గురు, క్రిష్ణా జిల్లాలో నలుగురు, గుంటూరు జిల్లాలో 18 మంది, ప్రకాశం జిల్లాలో ముగ్గురు, అనంతపురం జిల్లాలో ఏడుగురు, కర్నూలు జిల్లాలో ఒకరు వైఎస్‌ఆర్ జిల్లాలో ఐదుగురున్నారు. గాయపడిన వారు చూస్తే మొత్తం 110 మంది వుండగా శ్రీకాకుళం జిల్లాలో ఇద్దరు విజయనగరం జిల్లాలో నలుగురు, తూర్పు గోదావరి జిల్లాలో 18 మంది, క్రిష్ణా జిల్లాలో 15 మంది గుంటూరు జిల్లాలో ఇద్దరు, ప్రకాశం జిల్లాలో ఏడుగురు, నెల్లూరు జిల్లాలో 14 మంది, కర్నూలు జిల్లాలో ఇద్దరు, అనంతపురం జిల్లాలో 46 మంది. నేను ఎందుకు ఈ ప్రస్తావన చేస్తున్నానంటే అధ్యక్షా ఇలా దాడులు జరుగుతుంటే కేసులు పెట్టడానికి పోలీసు స్టేషన్లకు వెళితే కేసులు కూడా తీసుకోని పరిస్థితి వుంది. అంతేకాదు అనంతపురం జిల్లాలో మా కార్యకర్తలకు సంబంధించిన చీనీ, మామిడి,నిమ్మ, దానిమ్మ తోటలను నరికివేస్తున్న ఘటనలు జరిగాయి. పండ్ల తోటలను నిర్వీర్యం చేయడానికి చెట్ల పాదుల్లో కిరోసిన్ పోస్తున్న దుర్మార్గపు ఘటనలు కూడా చోటు చేసుకున్న పరిస్థితి వుంది. నేను ఇది ఎందుకు చెబుతున్నానుంటే అధికారంలో ఇవ్వాళ మీరుండొచ్చు. రేపు నేనుండొచ్చు. ఇలాంటివి జరుగుతున్నప్పుడు నాయకత్వం వైపు నుంచి అలాంటి ఘటనలను ఖండించాల్సిన అవసరముంది. అలాంటివి జరుగుతున్నపుడు అలాంటి ఘటనలు తప్పు. ఎలాంటివి ఎవరు చేసినా పోలీసుల తీవ్ర చర్యలకు గురికావలసి వుంటుందని చెప్పే నాయకత్వం కావాలి అధ్యక్షా. అధికారంలో ఎవరున్నారన్నది ముఖ్యం కాదు. అధికారంలో ఎవరున్నా ఇలాంటి చర్యలను ఖండించకపోతే మనం తప్పు చేసిన

వారమవుతామని దయచేసి గుర్తెరగమని సవినయంగా ప్రార్థిస్తున్నాను అధ్యక్షా. అంతే కాదు, ఈ నెలలో జరిగిన ప్రోగ్రెస్ రిపోర్టు ఒకసారి చూసుకోవాలి. మనం గుండెల మీద చేయి వేసుకొని ఈ నెలలో జరుగుతున్న కార్యక్రమాలు ఏమిటి? ఎంపీటీసీలు, జడ్పీటీసీలను ప్రలోభాలు పెట్టి వారి పార్టీలోకి తీసుకొనే కార్యక్రమాలు చేస్తున్నారు. ఇతర పార్టీల బి ఫారంల మీద గెలిచిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలను కూడా వారి పార్టీలోకి లాగే కార్యక్రమాలు చేస్తున్నారు. ఇదొక్కటే కాదు, కాస్తో కూస్తో ఎంపీలను కూడా లాగుదామని అనుకున్నారు. అదే కాకుండా కౌన్సిల్‌లోని ఏడుగురు ఎమ్మెల్సీలను సైతం ప్రలోభపెట్టి లాగే కార్యక్రమం చేస్తున్నారు. నేనిక్కడ ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, ఈ రకంగా ఎంపీటీసీలను, జడ్పీటీసీలను, కొద్ది మంది ఎంపీలను, ఏడు మంది ఎమ్మెల్సీలను మీరు లాగే ప్రయత్నం చేసి ప్రతిపక్షం గొంతు నొక్కేయవచ్చు, ప్రతిపక్ష మాట బయటికిపోదని అనుకో వచ్చు, కానీ ప్రతిపక్షంలో ఉన్న మా గొంతును మీరు నొక్కవచ్చేమో గానీ, నిజమైన ప్రతిపక్షం మేం కాదు. మిమ్మల్ని నమ్మి, మీరు విడుదలచేసిన మేనిఫెస్టోను నమ్మి మీకు ఓటు వేసిన ప్రజలే నిజమైన ప్రతిపక్షంగా నిలబడతారని మరచిపోవద్దు.

మీ ధ్యాస ప్రజలకు మేలు చేయడంలో పెట్టండి, మీ మేనిఫెస్టోను తూ.చ తప్పకుండా అమలుచేయడంలో పెట్టండి. ప్రజలకు మంచి చేసి వారి మనసులో స్థానం సంపాదించుకొనే ప్రయత్నం చేయండి, వారు నిజమైన ప్రతిపక్షం కాకుండా చేసుకోండని ఈ ప్రభుత్వానికి నా సూచన. ఇక్కడ కూడా నేనెందుకు చెబుతున్నానంటే ఇప్పటికే నెల జరిగింది. ఈ నెలలో జరిగిన ప్రోగ్రెస్ రిపోర్టు మాత్రమే చెప్పాను. దీనిని రెండు రకాలుగా చెప్పుకోవచ్చు. ప్రతిపక్షంలో ఉన్న జగన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని మాట్లాడుతున్నారు కాబట్టి వారి మాట ఖండించాలి, వారి మీద బండ వేయాలి అన్నది ఒక ధోరణి. రెండో ధోరణి వారు చెప్పిన దాంట్లో కూడా నేను ఇంతవరకు మొత్తం గవర్నర్ గారి ప్రసంగంలో వ్యక్తిగతంగా వారి గురించి మాట్లాడలేదు. వ్యవస్థలో జరిగిన తప్పులను ఎత్తి చూపించాను. సరిదిద్దుకోమని వారికి చెప్పడం జరిగింది. ప్రతిపక్షం నుంచి వస్తున్న సూచనలను కన్‌స్ట్రక్టివ్‌గా తీసుకొని, విమర్శలను ఓపికగా విని ఈ తప్పులను సరిదిద్దుకోగలిగితే ప్రభుత్వం ఇంకా గట్టిగా పరిపాలన చేయగలదు. దయచేసి ఆ విషయాలపై ధ్యాస పెట్టిండని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు హృ దయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: కాల్వ శ్రీనివాసులు గారు.

శ్రీ కాల్వ శ్రీనివాసులు: అధ్యక్షుల వారికి నమస్కారం. ప్రతిపక్ష నాయకులు నిన్న, ఈ రోజు చేసిన ప్రసంగం సుదీర్ఘంగా ఉన్నది. నిన్న వారి ప్రసంగంలో ఒక మంచి ప్రతిపక్షంగా

ఉంటాం, ప్రతిపక్షంగా అంటే ప్రతిదీ వ్యతిరేకించే పక్షం కాదని వారు చెబితే మేం చాలా సంతోషించాం. నిజంగా ఒక నిర్మాణాత్మకమైన, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా విలువైన సూచనలు, సలహాలు ఇచ్చి ప్రతిపక్షంగా మాకు ఈ సభలో ఒక పక్షం దొరికిందని మేం కూడా అనుకొన్నాం. దురదృష్టమేమంటే, ఆ వాక్యం తప్ప మిగతా అంతా కూడా అంకెల గారడీ, అనవసరమైన అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అదనపు సహాయం కేంద్రం నుంచి రాకుండా అడ్డుకొనే కుట్ర .......

(అంతరాయం)

ప్రసంగం ప్రారంభంలో ఆ విధంగా చెప్పారు, మధ్యలోకి వచ్చేవరకు అంకెల గారడీ చేశారు, అనవసరమైన ఆరోపణలు చేశారు, మా నాయకుడిని లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పించారు. మరలా మధ్యాహ్నం తరవాత తన ప్రసంగంలో జరిగిన పొరపాట్లు గానీ, చేసిన అంకెల గారడీ గాని తాను గానీ లేదా తన సహచర సభ్యులు గానీ, నిన్న జగన్మోహన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా వారి రాజకీయ సలహాదారులు గానీ, ఆర్థిక సలహాదారులు గానీ మంచి సలహాలు ఇచ్చినచో ముగింపు అయినా కనీసం అర్థవంతంగా, వాస్తవాలకు దగ్గరగా ఉంటుందని అనుకొంటే, ఈ రోజు నిన్న కంటె మరింత సాహసోపేతంగా అంటే అబద్ధాలను ఇంత అద్భుతంగా చెప్పవచ్చు, తాను చేసిన తప్పులే ఇతరులు చేస్తారు, ఈ సమాజంలో అందరూ తనలాగే ఉంటారు అనుకొనే ఒక వ్యక్తి ఆలోచన విధానాలను ఈ రోజు ప్రధాన ప్రతిపక్ష నాయకులు చాటుకోవడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం.

2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. పది సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని, కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వమే పరిపాలన చేసింది. కాంగ్రెస్ పార్టీకి 128 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ అని చెప్పుకొంటారు. పదేళ్ల పాలనలో వైఫల్యం, ప్రజావ్యతిరేక విధానాలు, కుంభకోణాలు, అడుగడుగునా అవినీతి, అక్రమాలు, అరాచకం, హింస, దౌర్జన్యాలు, శాంతభద్రతల పరిరక్షణలో ఘోరమైన వైఫల్యాలు ఇవన్నీ కూడా ప్రజలు చూసి... చూసి, విసిగి వేసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తావనే లేకుండా చేశారు. కనీసం ఒకటంటే ఒక స్థానం కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి లేకుండా చేశారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా బాధగా ఉందా మీకు అని అన్నారు)

కాంగ్రెస్ పార్టీని అంటే మీకెందుకు బాధ?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి గారి నుంచి అంతరాయం)

కాంగ్రెస్ పార్టీని అంటే భూమా నాగిరెడ్డి గారెందుకు బాధ పడుతున్నారు?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి గారు తన పేరు ప్రస్తావించినందున తనకు మాటాడే అవకాశాం ఇవ్వాలని కోరారు)

కానీ దేశంలో కాంగ్రెస్ పార్టీకి 44 మంది మాత్రమే ఎన్నికైనారు. ఇవాళ కనీసం ప్రధాన ప్రతిపక్ష హోదాకు అవసరమైన స్థానాలు కూడా ప్రజలు ఇవ్వలేదు. దేశ ప్రజలే కాదు, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా చేశారు. తల్లి కాంగ్రెస్ అని మనం చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు తన్ని తరిమేశారు. ఇదొక మంచి పరిణామం. ప్రజా వ్యతిరేక విధానాలకు, అక్రమాలకు, అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు తన్ని తరిమేశారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా నుంచి అంతరాయం)

ఎందుకమ్మా అంత బాధ నీకు? మీరు తల్లి కాంగ్రెస్‌లో చేరి పిల్ల కాంగ్రెస్‌లో కొనసాగుతున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని ఈ సభలో లేకుండా చేసి ప్రజలు చాలా సంతోషపడుతున్నారు. మా జీవితాలను, భవిష్యత్తును ఫణంగా పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకొన్న కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పగలిగామని ఆంధ్రప్రదేశ్ శాసనసభను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి పల్లెలోని, ప్రతి పట్టణంలోని ప్రజలు సంతోషపడుతున్నారు. ఎందుకంటే ఒక్కటంటే ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీకి ఇవ్వలేదు కాబట్టి వారిని శాసనసభలో లేకుండా చేయగలిగామని సంతోషపడుతున్నారు.

అయితే నిన్న ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి గారు ఆ సంతోషం గంటో, రెండు గంటలో కూడా లేకుండా చేశారు. పదేళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రగతి నివేదికలను ప్రశంసించడం ద్వారా అద్భుతంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో మానవాభివృద్ధి.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఇక్కడ నేను చిన్న క్లారిఫికేషన్ ఇవ్వాలి. ఎన్నిసార్లు చెప్పినా వాళ్లకు అర్థం కావడం లేదంటే నాకు ఆశ్చర్యంగా ఉంది. కారణం గవర్నర్ గారి స్పీచ్‌లో మీరంతట మీరే గవర్నర్ గారి చేత చదివించారు. పది సంవత్సరాల కాలం.... డికేడ్.... డికేడ్ అని ఒకసారి కాదు, రెండు సార్లు కాదు చాలాసార్లు మీరు గవర్నర్ స్పీచ్‌లో రాసారు కాబట్టే

నేను 1984-1994 సంవత్సరం వరకు, 1994 - 2004 వరకు, 2004 -2014 వరకు ఈ విధంగా మూడు దశాబ్దాల లెక్కలు చెప్పాను. 1984 నుంచి 1989వ సంవత్సరం దాకా, 1989 నుంచి 1994 సంవత్సరం దాకా అధికారంలో ఉన్నది తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలో వుంది. వాళ్ల గురించి కూడా చెప్పాము. ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టినందుకు ప్రజలకు నేను ధన్యవాదాలు చెబుతున్నాను. కానీ అదే కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కయింది ఎవరు అనేది మీరు మీ గుండెల మీద చేయి వేసుకుని ఆలోచించుకోవాలి.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ నుంచి గౌరవ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

అవిశ్వాస తీర్మానంలో రూ.32000 కోట్ల కరెంటు భారాన్ని బాదుతున్నారని కిరణ్ సర్కార్ మీద అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షంలో ఉన్న మేమంతా పెడితే.....

MR.SPEAKER: Jagan Mohan Reddy garu, intervention need not be a long speech. Intervention should be in brief.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః 145 మంది మద్దతు ఉంటే తప్ప కాంగ్రెస్ పార్టీ బ్రతకని పరిస్థితుల్లో 6 మంది తెలుగుదేశం శాసన సభ్యులు మీరిచ్చిన విప్‌ను ఉల్లంఘించి ప్రజల తరఫున నిలబడి డిస్‌క్వాలిఫై అయ్యారు. 9 మంది కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు అవిశ్వాస తీర్మానంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి డిస్‌క్వాలిఫై అయ్యారు. తీరా ఆ అవిశ్వాస తీర్మానం అసెంబ్లీలో వీగిపోయేసరికి.......

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డి గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః 146 మంది సభ్యులతోనే ఆరోజు సభ జరిగింది. అంటే దానర్థం మీరు ఆరోజు అవిశ్వాస తీర్మానానికి ఓటు వేసి వుంటే కాంగ్రెస్ సర్కార్ ఇంటికి వెళ్లి వుండేదన్నది నేను వేరే చెప్పనవసరం లేదు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః స్పీకర్ సార్, నేను ప్రతిపక్ష నాయకులను ఒక్కటే అడుగుతున్నాను. వారి తండ్రి గారు ఆపరేషన్ ఆకర్ష్ అని చెప్పి ఎంఎల్ఏలను చేరదీసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి గారు ఆకర్షణ పెట్టి ఇతర పార్టీల వాళ్లను ఆకర్షించారు. వాళ్లంతా అక్కడ కూర్చుని వున్నారు. మీ తల్లిగారు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పార్టీతో చేసిన మంతనాల సంగతేమిటని నేను అడుగుతున్నాను. మిమ్మల్ని జైలు నుంచి బయటకు తీసుకు రావడానికి చేసిన ప్రయత్నాలేమిటో చెప్పాలని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓకే. దయచేసి కూర్చోండి. శ్రీనివాసులు గారూ, దయచేసి మాట్లాడండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ(మైకు లేకుండా)ఃఅధ్యక్షా,సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ కాలవ శ్రీనివాసులుః మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడవచ్చు కదా? తల్లి కాంగ్రెస్‌ను తిడితే పిల్ల కాంగ్రెస్‌కి అక్కసు వస్తుందేమిటి?

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సీపీ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి శ్రీ జ్యోతుల నెహ్రూకి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః మీ తరఫున మీ లీడర్ కల్పించుకుని వివరంగా మాట్లాడారు. దయచేసి మీరంతా కూర్చోండి.

(వైసిపి సభ్యులచే సభకు అంతరాయం)

జగన్మోహన్‌రెడ్డి గారూ మీ సభ్యులను దయచేసి కూర్చోమని చెప్పండి. Please cooperate. జగన్మోహన్ రెడ్డి గారు వివరంగా మాట్లాడారు what more do you want? Let the House run peacefully. Please cooperate. జగన్మోహన్‌రెడ్డి గారు వివరంగా మాట్లాడిన తరువాత what more do you want to speak?

శ్రీ జ్యోతుల నెహ్రూ(మైకు లేకుండా)ః అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ః నెహ్రూ గారూ, తరువాత మీరే మాట్లాడాలి కాబట్టి మీరు చెప్పదలచుకుంది అప్పుడు చెప్పండి. Make note of the things and speak later. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

Please cooperate and allow the House to run peacefully. దయచేసి సహకరించండి.

(ఈ సందర్భంలో వైసీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు – సభకు అంతరాయం)

శ్రీ జ్యోతుల నెహ్రూ (మైకు లేకుండా)ః నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః ప్రతిపక్ష నాయకులకి మాట్లాడటానికి అవకాశం ఇచ్చాను. Nehru garu, you will get your turn, then you can speak. Please be seated. Please cooperate with the Chair. మీరు సహకరించక పోతే మీకే నష్టము. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడవచ్చు. దయచేసి కూర్చోండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ(మైకు లేకుండా)ః బుచ్చయ్య చౌదరి గారికి మైకు ఇచ్చారు కదా? ఒకసారి నాకు కూడా మైకు ఇవ్వండి సార్.

(పోడియం వద్దనున్న వైసీపీ సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మీరు వెల్‌లోకి రావడం కరెక్ట్ కాదు.

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ః అధ్యక్షా, దయచేసి అధికారం పక్షంలో ఉన్న గౌరవ సభ్యులకు తమరి ద్వారా నేను విన్నవించేదేమంటే సభలో లేని విజయమ్మ గారి గురించి గానీ, చనిపోయిన రాజశేఖరరెడ్డి గారి గురించి గానీ మాట్లాడటం వలన సాధించేదేమి లేదు. ఎన్‌టిఆర్ గారి పేరును చెడుగా ఏరోజున మేము మాట్లాడలేదు, మాట్లాడము కూడా.

(అంతరాయం)

దయచేసి అధికార పక్షంలో ఉన్న సభ్యులకు తెలియని విషయాల మీద వాళ్లంతకు వాళ్లే ఊహించుకొని సభలో లేని వ్యక్తులు, వచ్చి సమాధానం చెప్పుకోలేని వ్యక్తుల మీద అభాండాలను వేయడం మంచి సాంప్రదాయం కాదు, మంచి పద్ధతి కాదనేది గుర్తు పెట్టుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, నేనింకా మాట్లాడటమే ప్రారంభించలేదు, ముందు మాటకే అంత మండిపాటైతే ఎట్లా సార్. తల్లి కాంగ్రెస్‌ని తిడితే పిల్ల కాంగ్రెస్‌కు అంత ఉడుకెందుకో నాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం)

నేనింకా విషయం పైన మాట్లాడటమే ప్రారంభించలేదు. అసలు విషయాలు చెబితే మీరు జీర్ణించుకోలేరు. వాస్తవాలు మీరు చెప్పినా నేను చెప్పినా ప్రజలందరికీ తెలుసు. కాబట్టి మీకు జీర్ణమైనా కాకపోయినా మరోసారి ప్రజల దృష్టికి ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మా మీద ఉంది కాబట్టి చెబుతున్నాము, దయచేసి అర్థం చేసుకోండి. అట్లాగే నిన్న జగన్ మోహన్ రెడ్డి గారు గత 10 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ప్రగతి మీద బ్రహ్మాండమైన ప్రశంసలను కురిపించారు సంతోషం. ఎందుకంటే ఆయనకు ఆ కృతజ్ఞత ఉంటుంది, మేము కాదనడం లేదు. రాజశేఖరరెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేసిన పార్టీ, తనకు రాజకీయ జన్మనిచ్చిన పార్టీ, ఒకసారి పార్లమెంటుకు పంపించిన పార్టీ..

(అంతరాయం)

కాబట్టి కృతజ్ఞత ఉండటంలో తప్పులేదు. మా విజ్ఞప్తి ఏమంటే మీరు చాలా కాలంపాటు ప్రతిపక్షంలో కూర్చోవాలని కోరుకుంటున్నాము. కాబట్టి ఇప్పుడే ఆ పాత్రను కూడా పోగొట్టుకోవద్దనేదే మా బాధ. కాబట్టి నేను ఒక్కటే విజ్ఞప్తి చేయదల్చుకున్నాను, 10 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలనను రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు చీత్కరించుకున్నారు. వారికి రాజకీయంగా తీవ్రంగా శిక్ష వేశారు.

శ్రీ భూమా నాగిరెడ్డి :(మైక్ లేకుండా)తప్పు మాట్లాడుతున్నారని సభ్యులు లేచి వెళ్లిపోతున్నారు చూసుకోండి.

శ్రీ కాలవ శ్రీనివాసులు : ఏమి పర్వాలేదు మీరు వింటే చాలు. అందరికీ తెలిసిన విషయాలనే నేను మరోసారి చెబుతున్నాను. విభజన తర్వాత పేరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పటికీ, మనది పూర్తిగా కొత్త రాష్ట్రం. మనకు రాజధాని లేదు, అనేక ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నాయి, ప్రజలు కూడా తీవ్రసమస్యలతో సతమతమవుతున్నారు, ఒక వైపు సకాలంలో పంటలు పండక వరుస కరువులతో విలవిలలాడిపోయిన రైతులు..

శ్రీమతి ఆర్.కె. ఆర్.కె.రోజా : వర్షాలు లేక.. (మైక్ లేకుండా)

శ్రీ కాలవ శ్రీనివాసులు : అరే.. ఏందమ్మా ప్రతిసారి డిస్టర్బ్ చేయడం ఏమిటి? శాసనసభకు వచ్చిన తర్వాత సభ్యత సంస్కారాలను మీరు నేర్చుకోవాలి. ఇది శాసనసభ, టీవీ డిబేట్ కాదు. మీరు సభ్యత సంస్కారాలను నేర్చుకోవాలి. ప్రతి మాటకు అడ్డు తగిలితే ఎట్లా? నేను రోజంతా మాట్లాడగలను. నాకు ఆ ఓపికను దేవుడు ఇచ్చాడు.

(అంతరాయం)

మీ గురించి, మీ ప్రభుత్వం గురించి, మీ ప్రభుత్వంలో ఉన్న పెద్దల గురించి, వాళ్ల పెద్దల గురించి గంటల తరబడి రోజుల తరబడి నేను మాట్లాడగలను మీరు వినగలరా? విని తట్టుకునే ధైర్యం మీకు ఉందా? మాట మాటకు అడ్డుపడకండి దయచేసి అర్థం చేసుకోండి. సభాసాంప్రదాయాలను గౌరవించండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ : (మైక్ లేకుండా) అధ్యక్షా మమ్మల్ని కాదు, మిమ్మల్ని ఎడ్రస్ చేయమనండి.

మిస్టర్ స్పీకర్ :అందరికీ విజ్ఞప్తి. ఒకరిని ఉద్దేశించి మరొకరు.. మీకు మీరే మాట్లాడుకోకూడదు. You have to address the Chair.

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు గారు నిన్న చేసిన ప్రసంగం పూర్తిగా అబద్ధాల పుట్ట. ఆయన అంకెల గారడీ చేశారు. అసలే ఈ రాష్ట్ర భవిష్యత్తు ఏమిటని తీవ్రమైన ఆందోళనలో ఉన్న సామాన్యులు, సగటు మనిషి ఆలోచనలను మరో విధంగా ఉండే విధంగా ఆయన మాట్లాడారు. అంటే విభజన వలన మనకేమి నష్టం లేదు. విభజన జరగడం వలన మనకు చాలా అద్భుతంగా ఉంది. ఈ రాష్ట్రం బ్రంహ్మాండంగా ఉంటుందని చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయినారు కాబట్టి భవిష్యత్తు అద్భుతంగా ఉంటుంది, అభివృద్ధి బ్రంహ్మాండంగా జరుగుతుంది దాంట్లో ఎవరికీ ఎటువంటి అనుమానం అవసరం లేదు. అయితే ఇప్పుడున్న వాస్తవాలను ప్రజలకు చెప్పి ఉంటే, ఇప్పుడున్న సమస్యలను రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను, మన ఆర్థిక పరిస్థితుల్ని వివరించి ఉంటే నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా ఉండేవారు. ప్రతిపక్ష నాయకుడిగా జగన్ మోహన్ రెడ్డి గారు సమస్యల పట్ల లోతుగా అధ్యాయనం చేశారు. ఆయన బాధ్యతతో విమర్శలు చేసి ఉంటే భవిష్యత్ పట్ల ఆయనకు కూడా బాధ్యత ఉంది, ఆందోళన ఉందని ప్రజలు భావించే వాళ్లు. అట్లా కాకుండా అంతా బాగుంది, కేంద్రం నుండి ఏమి సహాయం రాకపోయిన మనం అభివృద్ధి చేసుకోగలము, అనే విధంగా సామాన్యుల్లో అపోహలను సృష్టించడం,

బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకులకు మంచిది కాదనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే గత 10 సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అద్భుతంగా అభివృద్ధి జరిగింది, అంతకు ముందు దశాబ్దంలో చంద్రబాబు నాయుడు గారి పరిపాలన కాలంలో అభివృద్ధి ఏమి జరగలేదు అని చెప్పడం జరిగింది. అట్లాగే కొన్ని ఉద్యోగాల విషయంలో కూడా ఆయన తీవ్రంగా బాధపడ్డారు. 1) ఆదర్శ రైతులు 2) ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు 3) ఆయుష్ సంస్థలో పని చేస్తున్న వారు 4) గృహ నిర్మాణ సంస్థలో పని చేస్తున్న వారు. వీళ్లందరూ కూడా ఉద్యోగాలను కోల్పోతున్నారు, ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ప్రభుత్వ ఖజానా నుంచి ఎవరికైతే డబ్బును చెల్లిస్తారో వాళ్లందరు కూడా ప్రభుత్వ ఉద్యోగులే అనే విధంగా మాట్లాడటం జరిగింది.

కొంత మంది కామెంట్ చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారు 5 సంతకాలలో భాగంగా బెల్ట్ షాపులను కూడా రద్దు చేశారు. బెల్ట్ షాపుల ద్వారా కొంత మంది ఉపాధిని కోల్పోయారు. అట్లాగే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత అంతకు ముందు నాలుగైదు రోజులు ముందు నుంచి తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఎర్ర చందనం స్మగ్లర్ల మీద ఉక్కుపాదం మోపి, చాలా మందిని జైళ్లకు పంపించడం కూడా జరిగింది.

అటువంటి వారి పైన కూడా గౌరవ ప్రతిపక్షనాయకులు బాధపడతారని మేం కొంత ఇబ్బంది పడినాం. కానీ వారు ఎర్రచందనం స్మగ్లర్ల విషయాన్ని వదిలేశారు. అందుకు సంతోషం.

అధ్యక్షా, ఆదర్శరైతులనే వాళ్లు ప్రభుత్వోద్యోగులుకారు. ఆదర్శరైతులనేవారు వ్యవసాయంలో కొంత నైపుణ్యం కల్గి ఇతర రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చే స్థాయిలో ఉండే వాళ్లను ఆదర్శరైతులుగా ఎంపికచేయాలని అప్పటి ప్రభుత్వం ప్రజలకు చెప్పిన విషయం. అయితే ఆ ఆదర్శరైతుల పేరుతో నిజమైన రైతులను ఎంపికచేయకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆదర్శ రైతులుగా ఆనాటి ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఒకవైపు ఈ ఆదర్శ రైతులను తీసివేస్తే రైతులు సంతోషపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఫలహారంగా మారిన ఈ ఆదర్శ రైతు కార్యక్రమం పట్ల శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మంచి నిర్ణయం తీసుకున్నారని సంతోషపడుతున్నారు. కానీ ఆ విషయంలో బాధపడుతున్నది కేవలం ఇద్దరే ఇద్దరు. అందులో ఒకరు సీమాంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. ఎన్.రఘువీరారెడ్డి గారు మరొకరు గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ వై.ఎస్.

జగన్మోహన్ రెడ్డి గారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఆదర్శ రైతులుగా ఉన్నప్పుడు వారిని తీసివేస్తే, కార్యకర్తలకు ఉపాధి పోతుందనే బాధ ముఖ్యంగా కార్యకర్తల కంటే వీరికే ఎక్కువ బాధ ఉన్నట్టుగా తెలుస్తోంది. వీళ్లకెందుకంత బాధో నాకైతే అర్థం కావడం లేదు. ఆదర్శ రైతులుగా ఉన్నవాళ్లు అన అనర్హులుగా భావించి, చాలా అక్రమాలు అన్యాయాలు ఆ కార్యక్రమంలో జరిగాయని, కేవలం ప్రభుత్వ ధనాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పంచడానికే ఆ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని మీడియాల్లోనూ, పత్రికల్లోనూ, ప్రజల్లోనూ గ్రామ గ్రామాల్లో విస్తృత ప్రచారం సాగిన నేపథ్యంలో అంతకంటే మెరుగైన విధానాలు తీసుకురావాలని, రైతులకు ఉపయోగపడే పద్ధతుల్లో వ్యవసాయ కార్యక్రమాలు ప్రభుత్వపరంగా జరగాలని ప్రగాఢంగా కాంక్షించే ప్రభుత్వం తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం. కాబట్టే మెరుగైన పథకాల రచనలో భాగంగానే ఇటువంటి నిరుపయోగమైన పథకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయాలను తీసుకోవల్సి ఉంటుంది. ఆ విషయాన్నే సభాముఖంగా ప్రతిపక్షపార్టీ సభ్యులకు తెలియజెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు కొన్ని హామీలిచ్చింది. అందులో భాగంగా రాష్ట్ర రైతాంగానికి వినియోగమయ్యే ప్రతి యూనిట్ విద్యుత్‌ను రైతాంగానికి మా ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, ఈ రోజు నుంచి ఈ రాష్ట్రంలో విద్యుత్ కొరత వల్ల ఏ **ఒక** రైతు కూడా ఆత్మహత్య చేసుకోవడానికి వీలేలేదనే విధంగా రైతులకు స్పష్టమైన హామీలిచ్చి అధికారం చేపట్టిన మొట్టమొదటి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. బక్కచిక్కిన బడుగు రైతులకు న్యాయంగా చట్టప్రకారంగా రావల్సిన ఇన్‌పుట్ సబ్సిడీని 2004వ సంవత్సరంలో ఎగరగొట్టారు. ఆ అంశం గురించి కూడా గౌరవ ప్రతిపక్షనాయకులు నిన్నటి ప్రసంగంలో చెప్పింటే బాగుండేది. అట్లాగే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పేరుతో ఎప్పుడిచ్చారు, ఎన్ని గంటలిచ్చారు, ఆ విధంగా ఇచ్చిన ఉచిత విద్యుత్ వల్ల ఈ రాష్ట్రంలో ఎంత మంది రైతులు రాత్రివేళల్లో పాము కాటుకు, కరెంటు షాక్‌కు గురై మరణించినారనే అన్ని లెక్కలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. నేను మళ్లీ చర్వితచరణంగా ఆ విషయాన్ని సభలో చెప్పాల్సిన అవసరం లేదు. ఇట్లాంటి మోసపూరితమైన వాగ్దానాలు, ఒకటి చెప్పి మరొకటి చేసే పద్ధతులు కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య. ఆ విషయాలను ఎప్పటికప్పుడు ప్రతిపక్ష పార్టీగా మా తెలుగు దేశం పార్టీ ప్రజాక్షేత్రంలో ప్రజలకు వివరించడం జరిగింది.

అధ్యక్షా, తమరు కూడా అనేక ప్రజా సమస్యలపైన, రైతు సమస్యల పైన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు, పోరాటాలు చేశారు, అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా "రైతు పోరుబాట"

అనే కార్యక్రమాన్ని నిర్వహించి రైతాంగ సమస్యల గురించి తెలుసుకుని ప్రభుత్వం పైన పోరాటం చేశారు. గతంలో అనేక రూపాల్లో రైతుల కోసం ఉద్యమాలు చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉంది. రైతాంగం ఇబ్బందుల్లో ఉందని, అట్లాంటి రైతుకు న్యాయం చేయాలని భావించి అందులో భాగంగానే రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని అమలుచేయాలనే సాహసోపేత నిర్ణయాన్ని తెలుగు దేశం పార్టీ తీసుకుంది. నేను అనంతపురం జిల్లా నుంచి శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఈ నిర్ణయ నేపథ్యమేమిటంటే, మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అనంతపురం జిల్లా హిందూపురం నుండి అక్టోబర్ 2వ తారీఖున పాదయాత్రను ప్రారంభించి పన్నెండు రోజుల పాటు అత్యంత అనావృష్టి పీడిత జిల్లా, అత్యంత దుర్భిక్షంతో అల్లాడిపోయే జిల్లా అయిన అనంతపురం జిల్లాలో అడుగడుగున రైతుల కష్టాలు చూశారు. నేనూ వారి అడుగులో అడుగువేసుకుంటూ, ఆ పాదయాత్ర సందర్భంగా రైతులు ఆయనకు చెప్పిన బాధలు, రైతుల అప్పులకు సంబంధించిన విషయాలన్నీ విన్న తరువాత పదమూడవ రోజు పాదయాత్రలో భాగంగా జిల్లాలోని గుంతకల్లు పట్టణానికి చేరుకున్న తరువాత ఒక నిర్ణయం మా నాయకుడు తీసుకోవడం జరిగింది. ఎట్లాగైనా సరే రైతులకు ఒక నమ్మకం కల్గించాలని, వారిలో ఒక హోప్ కల్గించకపోతే రైతులందరూ చాలా అన్యాయమైపోతారని భావించి, అప్పుల ఊబిలో నుంచి రైతాంగాన్ని బయటపడేయాలనే ఉద్దేశంతో, ఎంతో గురుతర బాధ్యత మనపైన ఉందని ఎంతో విశ్వాసంతో, నమ్మకంతో రైతులు తమ బాధను మనకు చెప్పుకున్నారనే ఒకే ఒక ఉద్దేశంతో అధికారం చేపట్టగానే బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను రద్దుచేస్తామనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఆ విషయంలో నూతన ప్రభుత్వం తీసుకున్న మొట్టమొదటి రుణ మాఫీ నిర్ణయాన్ని ప్రతిపక్షం హర్షించాల్సిందిపోయి, గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు గానీ వారి ఫైనాన్షియల్ అడ్వయిజర్స్ గానీ కూర్చొని తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, రైతుల రుణాలు రద్దుకావల్సిన అవసరముంది, అందుకుగాను తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వంతో సహకరిద్దామనే ఆలోచన చేస్తారని మేం భావించాం. ఎందుకంటే గతంలో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండే రోజుల్లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం కొంత వరకు రైతుల రుణ మాఫీని అమలుపర్చింది. అంటే ఆనాడు జాతీయ స్థాయిలో ఒక పాలసీ ప్రకారం రైతుల రుణ మాఫీని ఆనాటి కేంద్ర ప్రభుత్వం అమలుచేసింది. కానీ ఆనాడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రైతు రుణ మాఫీకి సంబంధించి పాలసీ కరెక్టు కాదని ఆనాటి ముఖ్యమంత్రి గారైన డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు చెప్పినట్టుగా మనకు దుష్టాంతాలున్నాయి, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు కూడా మన దగ్గర ఉన్నాయి. అంటే ఆయన గారు ఆనాడు కేంద్రానికి వ్రాసిన లేఖ తదితర సమాచారం అంతా మన దగ్గర ఉంది. ఎందుకో ఆనాడు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారికి మరియు ఈనాటి జగన్మోహన్ రెడ్డి గారికి రైతుల రుణాలు రద్దుకాకూడదనే బలమైన కోరికె ఎక్కడో ఉన్నట్టుగా నాకనిపిస్తోంది.

ఎందుకుందో నాకైతే అర్థం కావడం లేదు. కానీ ఎందుకుండాలని నేను మీ ద్వారా అడుగుతున్నాను. అంటే రైతులు అప్పుల్లో లేరా, ఇబ్బందుల్లో లేరా? రైతులు అప్పుల ఉరికొయ్యల మీద వేలాడుతూ మరణించారు. దాదాపుగా 9,600 మంది రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అప్పుల బాధతో అకాల మరణాలకు, ఆకలి మరణాలకు ఉరి వేసుకుని మరణించారనే కఠోర సత్యాన్ని మీరు గ్రహించలేకపోతున్నారా? మహారాష్ట్ర రాష్ట్రంలోని విదర్భ తరువాత ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అన్నదాతలు అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందనే విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికలు, లెక్కలు మీకు తెలియడం లేదా? ఎందుకు రైతుల పట్ల మీకు అంత కసి, కక్ష అని నేను అడుగుతున్నాను. రైతులు ఆపదలో ఉన్నారనే విషయాన్ని వారు గ్రహించలేకపోయారు.

అధ్యక్షా, ఒక రైతు కుటుంబంలోని తండ్రికి ఇద్దరు కొడుకులు గానీ, ముగ్గురు కొడుకులు గానీ ఉంటారు. అందులో ఒక కొడుకు తన భూమిలో బోర్ వేయడం వల్లో, పంటలు పండకపోవడం వల్లో తద్వారా ఇబ్బందులు పడుతుంటే, మిగతా ఇద్దరు తమ్ముళ్లు గానీ, అన్నలు గానీ ఇబ్బందుల్లో ఉన్న తమ్ముడి తరఫున అప్పు ఇచ్చిన ఆసామి దగ్గరకుపోయి మా తమ్ముడు ఇబ్బందుల్లో ఉన్నాడు, అప్పు తీర్చలేని పరిస్థితిలో మా తమ్ముడున్నాడని, మీ వద్ద మా తమ్ముడు చేసిన అప్పును వాడి తోడబుట్టిన వాళ్లుగా మేమంతా ఆ బాధ్యతను మోసి మీకు తీర్చాల్సిన అప్పును మేం తీరుస్తామని ప్రైవేట్‌గా అప్పు ఇచ్చిన ఆసామి దగ్గరకు వెళ్లి ఒక భరోసాను ఇస్తారు. ఎక్కడైనా సహజం. ఆరు నెలల్లో, సంవత్సరం పాటో, అవకాశం ఉంటే ఏక మొత్తంగానే, కంతులవారీగానో చేసిన అప్పును ఆసామికి చెల్లిస్తారు. ఆ సాంప్రదాయాన్ని మనం ప్రతి పల్లెలో చూస్తుంటాం. అంటే బాధ్యతలను పంచుకోవడం. కష్టాలను పంచుకోవడం, సమస్యల్లో ఉన్నవాళ్లకు వెన్నుదన్నుగా నిలబడటం. తోడబుట్టిన వాళ్లను ఆదుకునే సాంప్రదాయం ఆయా కుటుంబాల్లో ఉంటుంది. లేకుంటే మనస్సు ఇంకా విశాలంగా ఉంటే ఇంటిలోనే గాకుండా, పక్కింటి వాళ్లకో, బంధువుకో, గ్రామంలోని ఇతరులకో ఏదైనా కష్టం వస్తే వాళ్ల కష్టాల్లో మనం భాగస్వామ్యులం కావాలనే ఆలోచన ఎవరికైనా ఉంటుంది. అట్లాగే ఈ రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టాక రుణ మాఫీ విషయమై ఒక సాహసోపేత నిర్ణయం తీసుకుంటే నిర్ణయం తీసుకున్న నాటి నుంచి కూడా విపరీతంగా ఆ నిర్ణయం పైన వ్యతిరేకంగా ప్రచారం చేసి, ఈ నిర్ణయం అమలు సాధ్యం కాదని, ఈ నిర్ణయం సరైంది కాదని, రైతుల రుణాలు మాఫీ కావని విపరీతంగా ప్రచారం చేశారు, చేస్తున్నారు. ఎందుకు చేయాలో చెప్పాల్సిన అవసరముంది. ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలి. ఏ విషయమైనా ప్రభుత్వాన్ని అడగడంలో ప్రతిపక్షానిది ఏమి తప్పు లేదు. ఆ హక్కు వారికుంది. కానీ ఈ రోజు రైతులకు, నిరుపేద పెన్షన్‌దారులకు, వితంతువులకు, వికలాంగులకు ఒక భయం కల్గే విధంగా, అపోహలు కల్గే విధంగా అబద్ధాలను అద్భుతంగా

చిత్రీకరించడంలో అందెవేసిన చేయి మాది, ఆ పార్టీకి మేం వారసులం అని చెప్పకనే చెప్పినట్లు నిన్న గౌరవ ప్రతిపక్ష నాయకులు సభలో వినిపించిన ప్రసంగ పాఠం విన్న తరువాత మాకందరికి కూడా అనిపించింది. ఎందుకంటే ఈ దేశంలో తిమ్మిని భమ్మి చేసి, అబద్ధాలను ప్రచారం చేసి, ఒకటికి పదిసార్లు పదే పదే చెప్పడం ద్వారా అబద్దాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం కొంత మంది చేస్తుంటారు. దీన్ని మనమంతా నమ్మకూడదు. అప్పుడెప్పుడో గోబెల్స్ ప్రచారం చేశాడు. ఇటువంటి ప్రచారానికి ఆధ్యుడు, బాధ్యుడని మనం చెప్పుకుంటుంటాం. ఆయన వారసులు వీరేనని మనకు అనిపిస్తుంటుంది.

ఇటువంటి గోబెల్స్ ప్రచారం మానుకోండి. మీరు నిజంగా నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు చేయాలని, అవి మీ మనస్సులో ఉంటే ఇవ్వమని కోరుతున్నాను. ఒక ముఖ్యమంత్రి తన అనుచరుల కోసం, తమ అనుయాయులకోసం లక్షఎకరాలను వ్యక్తులపేరుతో అనర్హులకు ధారాదత్తం చేయగా లేనిది, ఒక ప్రభుత్వం 100ఎకరాల పొలానికి కూడా నీరు ఇవ్వకుండా రూ.80వేల కోట్లు ఖర్చు చేయగా లేనిది, ఒక వ్యక్తి రూ.1.లక్ష కోట్లు సంపాధించగా లేనిది, నిజాయితీకి నిలువెత్తు రూపం, పరిపాలనా దక్షతకు ఆయనే ప్రతి రూపం. ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రపంచ దేశాల అధ్యక్షులతో ప్రశంసలు అందుకున్న నాయకత్వం, 35సంవత్సరాల సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఈ రాష్ట్ర రైతాంగానికి వెసులుబాటు కల్పించలేరా అని నేను అడుగుతున్నాను.

MR SPEAKER : Srinivasulugaru, Please conclude. Please conclude.

శ్రీ కాలవ శ్రీనివాసులు : శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ఆయనకు ఆ శక్తి సామర్థ్యాలున్నాయి. ఉన్నాయని చాలా సందర్భాలలో నిరూపించారు. హైదరాబాద్‌కు దీటుగా అన్నింటికి మేటుగా సైబరాబాద్ నిర్మాణం చేసి లక్షలమందికి ఉపాధి అవకాశాలు కల్పించారు.

(వైఎస్ఆర్ పార్టీ వైపు నుండి మైకు లేకుండా వ్యవసాయం దండగా అని కూడా అన్నారు, )

మీరు పండగ చేసుకుని 10వేల మంది రైతుల్ని పొట్టన పెట్టుకున్నారు. అందుకు సిగ్గు పడాల్సి వస్తోంది. విధర్భ తరువాత అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు రికార్డులున్నాయి ఒక సారి చూసుకోండి. మీ మనస్సాక్షికి మీరు సమాధానం చెప్పుకోవల్సిన అవసరం ఉంది. రైతుల రుణమాఫీలపై అపోహలు సృష్టించే ప్రయత్నం చేయవద్దని కూడా మీద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే జీడీపీ, జీఎస్‌డీపీ వంటి లెక్కలు వేశారు. నేను లెక్కల్లో పూర్, నాకు తెలియదు, కానీ నేను వెరొకరితో మాట్లడిన సందర్భంలో ద్రవ్యోల్బణం పెరిగితే జిడిపి కూడా పెరుగుతుంది, జీడీపితో పాటు ద్రవ్యోల్బణం గురించి కూడా

మాట్లాడి ఉంటే బాగుండేదని సలహా ఇచ్చారు. చంద్రబాబునాయుడు గారు రూ.50వేల కోట్ల రూపాయలు అప్పులు చేశారని చెప్పారు. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.1.50వేల కోట్ల రూపాయలు అప్పులు చేసింది కూడా పొందుపరచి ఉంటే ప్రజలకు నమ్మకంగా ఉండేదని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈ రూ1.50వేల కోట్లు వల్ల సగటు మనిషికి రూ.20వేల భారం పడుతుంది, ఇది కూడా మనం గ్రహించాలి. ఈ రోజు జగన్మోహన్ రెడ్డి గారు ముగింపు సందర్భంగా చేసిన వాఖ్యలు చాలా బాధాకరంగా ఉన్నాయి. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో 280మంది తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను, అతి ధారుణంగా కాంగ్రెస్ పార్టీ గూండాలు నడివీధుల్లో కిరాతకంగా హత్య చేస్తే అడిగే నాధుడు లేడు. పోలీసు స్టేషన్‌కు పోవాలంటే భయం. ఎవరి దగ్గరకు పోవాలో దిక్కుతోచని పరిస్థితి. మా అనంతపురం జిల్లాలో 56వంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను అతి ధారుణంగా హత్య చేశారు. చనిపోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించేందుకు మా రాష్ట్ర పార్టీ వారు వస్తే, వారు అక్కడుండగానే మరోచోట హత్య చేసేవారు. వారు శ్రద్ధాంజలి ఘటించి అక్కడే ఉండి, మరోచోట చనిపోయిన మరొక తెలుగుదేశం కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు అక్కడే ఉండిన సందర్భాలుండేవి. అంటే దాదాపు ఒకటిన్నర–రెండు సంవత్సరాలు పాటు అనంతపురంజిల్లాలోని ఏ తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు రోజుకు రెండు గంటల నిద్ర కూడా లేదు. ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయం ఉండేది. అటువంటి భయాందోళన వాతావరణం ఉందేది. ఈ రాజకీయ హత్యలపై ఆనాటి ముఖ్యమంత్రి స్వయంగా ఈ శాసనసభలో మాట్లాడుతూ, ప్రతి హత్యకు ఒక చారిత్రక ఘట్టం ఉందని చెప్పారు.

(వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టి సభ్యులు శ్రీ భూమా నాగిరెడ్డి తమ స్థానం నుండి లేచి, మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరారు.)

శ్రీ భూమా నాగిరెడ్డి : అనంతపురం జిల్లా గురించి మాట్లాడారు, అనంతపురం జిల్లాలో ఎన్ని హత్యలు జరిగాయో, ఎవరి మీద మీరు ఆరోపణలు చేశారో, వారు ప్రస్తుతం ఎక్కడున్నారో ఒక్కసారి మీరు ఆలోచన చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి : గౌరవ సభ్యుల మాటలు కొంచం మిస్‌లీడ్ అయినట్లుగా ఉన్నాయి. వారికి తెలియజేసుకునేదేమనగా తప్పులు ఎవరు చేసినా ఖండించాల్సిన బాధ్యత, ధర్మం మనందరిపై ఉంది. దయచేసి ఖండించండి, ఇకపై జరుగకుండా ఉండే విధంగా మన నోటి మాటలు ద్వారానే ఆగిపోతాయని గుర్తించమని సవినయంగా సభద్వారా ముఖ్యమంత్రి

గారిని కోరడం జరిగింది తప్ప, ఇంతకు మునుపు ఎవరో చేశారని చెప్పి, మనం చేయడంలో ఏం సాధిస్తాం అని ఆలోచన చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. .

( వైఎస్ఆర్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. )

MR SPEAKER : Please co-operate. Please conclude.

శ్రీ కాలవ శ్రీనివాసులు : హత్యా రాజకీయాలుకు ఎవరు ఆజ్యులు, బాధ్యులు అనేది ఈ రాష్ట్రంలో అందరికి తెలుసు. హత్యలకు, అవినీతికి, అవాస్తవాలకు, అక్రమాలకు పుట్టినిల్లు పులివెందుల, అభివృద్ధికి, శాంతి భద్రతలకు పుట్టినిల్లుగా కుప్పంగా ఉంది. మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ అవినీతి జరిగినా, ఎక్కడ అక్రమాలు జరిగినా, ఎక్కడ హత్యా రాజకీయాల గురించి ఎవరు మాట్లాడినా సహించే ప్రసక్తే లేదు. అయితే గతాన్ని ఒక్కసారి గుర్తుంచుకొవల్సిందిగా ప్రతిపక్ష నాయకులను కోరుతున్నాను. ఎందుకంటే ఈ రాష్ట్రంలో కొడుకుల్ని కోల్పోయిన తల్లిదండ్రులు, భర్తల్ని కోల్పోయిన వితంతువులు, నిత్యం అనేక మంది. వాళ్ల బాధలు, వాళ్ల పిల్లల చదువులు లేక వారి అవస్తలు అంతా ఇంత కావు, అటువంటి సందర్భాలున్నాయి. రాజశేఖరరెడ్డి గారు ప్రారంభించిన ఈ నరమేధాన్ని ఎవరు కొనసాగిస్తారో, ఎవరు ప్రజల్ని భయపెడుతారోనని ప్రజలందరూ భయపడుతున్నారు. ప్రజల్లో ఉన్న ఆ భయాలందోళనల కారణంగానే శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు వస్తే రాష్ట్రంలో శాంతి భద్రతలుంటాయనే నమ్మకంతోనే ఎన్నికల్లో గెలిపించి ప్రజలు మాకు అధికారాన్ని ఇచ్చారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈ సందర్భంగా తెలియజేసేదేమనగా చీనీచెట్లు నగికిన సందర్భాలు, రాజకీయ హత్యలు జరిగిన సందర్భాలు ఉన్నాయి.

పరిటాలరవి గారు ఒక శాసనసభ్యునిగా ఉన్నప్పుడు పట్టపగలు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ, దాదాపు 300మంది సమక్షంలో అతి కిరాతకంగా ఆయనను హత్యచేశారు. ఆరోజు శోభా నాగిరెడ్డి గారు కూడా ఉన్నారు. దానికి ఎవరు బాధ్యులు అని అడుగుతున్నాను. ఆనాటి ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఉన్న శ్రీ ఎస్.కిరణ్ కుమార్ రెడ్డి గారు ఒక మాట చెప్పారు. పరిటాల రవి హత్య కేసు నుండి జగన్మోహన్ రెడ్డిని కాపాడటానికి నేను రాత్రి పగలు కష్టపడాల్సి వచ్చిందని ముఖ్యమంత్రిగా ప్రకటన చేశారు. ఆ మాటలు మనందరం విన్నాం, ప్రత్యక్షంగా చూశాం. అంటే వారు చేసినవి ఇతర్లుపై మోపి దాని నుంచి రక్షణ పొందాలనుకుంటే, ప్రజలు అమాయకులు కారు. ఎన్నికల్లో గెలుస్తున్నాం అంటు విపరీతంగా ప్రచారం చేసుకున్నారు. దొంగ సర్వేలు చేయించారు. శాఖలు పంచుకున్నారు.

మేమే ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాం అంటూ ప్రచారం చేసుకుంటూ ప్రజల్ని మభ్యపెట్టి అధికారాన్ని అప్పనంగా పొందాలనుకునే మమ్మల్ని ప్రజలు ఆస్థానంలో ఉంచారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః గౌరవ శాసనసభ్యునికి ఒకే ఒక్క చిన్న క్లారిఫికేషన్. గాయ పడిన వారిలో 17 మంది చనిపోయారు. 41 మంది తీవ్రంగా గాయపడ్డారు. 110 మంది గాయపడ్డారు. ఇక్కడ బాధ ఎక్కడ అనిపిస్తుందంటే వీరిలో దాదాపు సగంమంది మహిళలే ఉన్నారు. ఎస్సీలు ఉన్నారు. దయచేసి టాపిక్ ఎక్కడికెక్కడికో వెళ్లిపోకుండా, ఏదేదో చేయడం కన్నా... మనం అధికారంలోకి వచ్చి నెల రోజులు అయింది. దాడులు మన కళ్ల ముందే జరుగు తున్నాయి. ఖండించండి. దాడులు చెయ్యొద్దని పిలుపునివ్వండి. పోలీసులు సీరియస్‌గా యాక్షన్ తీసుకుంటారని చెప్పండి. దాడులకు గురైన వాళ్లల్లో మహిళలు, ఎస్సీలు ఉన్నారు.

(అధికార పక్షం నుండి అంతరాయం)

MR. SPEAKER: Please co-operate. Please.

శ్రీ కాలవ శ్రీనివాసులుః తెలుగుదేశం పార్టీలో బడుగు, బలహీనవర్గాలు అత్యధికంగా ఉన్నారు అధ్యక్షా. కాంగ్రెస్‌పార్టీ రాజకీయ దుర్మార్గాలకు, దుర్నీతికి బలైపోయిన బడుగు, బల హీన వర్గాల కుటుంబాలలో పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయమని నేను మీద్వారా కోరుతున్నాను. అట్లాగే ఎక్కడ ఏ సంఘటన జరిగినా, ఎక్కడ ఎవరు చట్టాన్ని ఉల్లంగించినా, కచ్చితంగా ఈ ప్రభుత్వం వాళ్లని శిక్షిస్తుంది. ఎవరు తప్పు చేసినా, వాళ్లని క్షమించే ప్రసక్తే లేదని, ఆ ప్రగాఢమైన విశ్వాసం తెలుగుదేశం పార్టీ మీద ప్రజలకుంది. కాబట్టి రాజకీయ హత్యలను ఎప్పుడూ మేం ప్రోత్సహించలేదు. ప్రతీకార వాంఛ తెలుగుదేశం పార్టీ నాయకుల్లో ఎవరిలోనూ లేదు. మేం ఒకటే కోరుతున్నాం. మీరు నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని చెప్పి, అబద్దాలు చెప్పి, ప్రజలను మరోసారి మభ్య పెట్టే ప్రయత్నం చేయొద్దు. సభ్యులు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు తమ ప్రసంగంలో చెప్పారు అధ్యక్ష.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః దయచేసి గౌరవ సభ్యులకు విన్నపం చేస్తున్నాను. ప్రస్తుతం Central Statistical Organizations (CSO), Comptroller & Auditor General (CAG), RBI డాటాను, గౌరవ శాసనసభలోని డాక్యుమెంట్సును శాసనసభకు నేను సమర్పి స్తాను. ఛాలెంజ్ కూడా చేస్తున్నాను. ఇవి తప్పుడు డాక్యుమెంట్లు అని ప్రూవ్ చేయగలిగితే

మీరు ఏ శిక్ష విధించినా నేను సిద్ధం.  లేదంటే రాజీనామా చేసి, తప్పు చేశామని ఒప్పుకుని ఇంటికి వెళ్లిపోండి.

MR. SPEAKER: Srinivasulu garu, please conclude.

శ్రీ కాలవ శ్రీనివాసులుః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట ఎత్తితే రాజీనామా చేస్తాం, రాజీనామా చేస్తాం అంటున్నారు.  అంత మోజు ఉంటే రాజీనామా చెయ్యమనండి అధ్యక్షా. నేను అంకెల గారెడీ చెయ్యొద్దు అని చెబుతున్నాను తప్పితే రాజీనామా చెయ్యమని డిమాండ్ చెయ్యటం లేదు.

(వై.ఎస్సార్.సి.పి. కొంతమంది సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఈ రాష్ట్రంలో సంపదలు, ఉద్యోగాలు సృష్టించారు. సగటు మనిషి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఆయన శక్తివంచన లేకుండా ప్రయత్నం చేశారు. పెరిగిన సంపద, వచ్చిన ఇనిస్టిట్యూషన్లు, సంస్థల వల్ల ఆదాయం పెరుగుతుంది.  ఆ ఆదాయాన్ని అనుభవించింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.  2008, 2013 సంవత్సరం తర్వాత పరిస్థితి చెప్పాలి కదా.  కాబట్టి 1994 నుంచి 2004వ సంవత్సరం వరకు అంటే శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి పరిపాలన కాలంలో సృష్టించిన సంపదను అనుభవించినది ఎవరు?  అక్రమార్జన చేసింది ఎవరు?  ఆ సంపద ఫలితాలు, ఫలాలు సామాన్యుడికి చేరకుండా చేసింది ఎవరు?  ఈరోజు బిల్లులు రాని ఇళ్లు కట్టుకున్న పేదలు, పెన్షన్ల పేరుతో మోసగించబడిన వికలాంగులు, వృద్ధులు గ్రామ గ్రామాన చాలా బాధపడుతున్నారు.  ఉన్న ఇల్లు పీకేసుకొని, లేని ఇంటి కోసం తాపత్రయం పడి, ఈరోజు గూడు కోల్పాయమని చాలా బాధ పడుతున్నారు.  మా వ్యవస్థాపక అధ్యక్షులు మాకు ఒకటే చెప్పారు 'పేదవాడికి ఇంత తిండి పెట్టడమే రాజకీయం' అని.

MR. SPEAKER: Please conclude.

శ్రీ కాలవ శ్రీనివాసులుః పేదవాడి సంక్షేమమే మన ధ్యేయం.  కాబట్టి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కూడా పేదవారి పక్షాన, రైతుల పక్షాన, మహిళల పక్షాన, బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేయడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తుంది.  కాబట్టి అట్లాంటి ప్రయత్నాల పట్ల ఎవరికీ, ఎలాంటి అనుమానాలు అవసరం లేదు.  మేం ముందుచూపుతో ఒక భవిష్యత్ ప్రణాళికను రూపకల్పన చేసుకున్నాం.  'విజన్ 2020' డాక్యుమెంట్‌ను తయారుచేసుకొన్నాం.  గతంలో డాక్యుమెంట్ ప్రకారం ప్రతీ సంవత్సరం జి.డి.పి. ఈవిధంగా ఉంటే దీని ప్రకారం ఇంత వృద్ధి

చెందుతాదని, మేం చెప్పిన ప్రకారమే 2004వ సంవత్సరం తర్వాత, 2005, 2006 ఆర్థిక సంవత్సరాలలో జి.డి.పి. వృద్ధి చెందింది. తర్వాతి కాలంలో వచ్చిన ప్రభుత్వాల తప్పిదాల వల్ల అనేక దుష్పరిణామాలు, దుష్ఫలితాలు ఈ రాష్ట్ర ప్రజానీకం అనుభవించాల్సిన పరిస్థితి ఏర్ప డింది. కాబట్టి కచ్చితంగా ఈ రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వస్తున్నాయి.

MR. SPEAKER: Please conclude.

శ్రీ కాలవ శ్రీనివాసులుః ఈ రాష్ట్రం ఒక మంచి నాయకుడి చేతిలో అద్భుతంగా రూపుదిద్దుకోబోతోంది. బలహీన వర్గాలకు, పేదలకు, రైతలకు న్యాయం జరగబోతోంది. దుర్మార్గుల పక్షాన, అవినీతిపరుల పక్షాన, హైదరాబాదు సిటీని స్కాం కాపిటల్‌గా, టెర్రరిస్ట్‌ల కేంద్రంగా చేసినా, ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం శ్రీ నారా చంద్రబాబునాయుడిగారికి పట్టం కట్టడం ద్వారా, దుర్మార్గుల బారినుంచి వాళ్లకి వాళ్లే రక్షించుకున్నారు. కాబట్టి ఉజ్వలమైన భవిష్యత్ ఈ రాష్ట్రానికి తప్పకుండా ఉంటుంది. మరి ఈరోజు సభ్యులు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు చేసిన ప్రసంగం అంతా కూడా అపోహలు సృష్టించేవిధంగా ఉంది. దయచేసి వాళ్లకి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మీ నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారు 'మాకు మితిమీరిన విశ్వాసం వల్ల కోలుకోలేని దెబ్బ తగిలింది' అని చెప్పారు. ఆ షాకు నుంచి ఇంకా బయటికొచ్చి నట్టు లేదు. కాబట్టి త్వరగా బయటపడాలని కోరుకొంటున్నాను. బయటపడి వాస్తవంలోకి రండి..

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

(శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) ఆయన చెప్పిందే సర్, నేను చెప్పింది కాదు. ఆయన చెప్పినదాన్నే నేను కోట్ చేస్తున్నాను. 'మాకు మితిమీరిన విశ్వాసం వల్ల కోలుకోలేని దెబ్బ తగిలింది' అని అన్నారు.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.. దయచేసి పూర్తి చేయండి.

శ్రీ కాలవ శ్రీనివాసులుః కోలుకోలేని దెబ్బ నుండి మీరు త్వరగా కోలుకోవాలని, వాస్తవంలోకి రావాలని, నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషించే ప్రయత్నం చేయాలని, ఇప్ప టికైనా, నిజాలు మాట్లాడటం నేర్చుకోవాలని, ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ, మీ అందరిదగ్గర సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ జయ నాగేశ్వర రెడ్డి గారు.

శ్రీ బి. జయ నాగేశ్వర రెడ్డి: అధ్యక్షా, తొలి అడుగు, అత్యున్నత చట్ట సభ అయినటు వంటి ఈ శాసనసభలో అడుగుపెట్టిన నాకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయు డుగారు ఈ అవకాశం ఇచ్చినందుకు శుభాభినందనలు తెలుపుతూ, ముఖ్యంగా కీర్తి శేషులు, నా తండ్రి బి.వి. మోహన్‌రెడ్డిగారు 25 సంవత్సరాలుగా ఎం.ఎల్.ఏ. గా మరియు మంత్రిగా, ఈ రాష్ట్రానికి చేసిన సేవలు, ఆయన వారసునిగా ఈ శాసనసభలో మాట్లాడటానికి అవకశాం కల్పించిన మా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలుపుతూ, ప్రప్రథమంగా ప్రథమ పౌరులు అయిన గవర్నరుగారి ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానానికి మాట్లాడే అవకాశం వచ్చినందుకు అదృష్టంగా భావిస్తూ, ముఖ్యంగా గత దశాబ్ద కాలంలో ఎవరు ఎన్ని కాదన్నా, అవునన్నా కూడా కళ్లారా చూసే వాస్తవాలు, రైతులు పడ్డ ఇబ్బందులు, ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతు ఈరోజు కనీసం తమ కుటుంబం పొట్టలను నింపలేక, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ముఖ్యంగా చేనేత వర్గాలు, చేనేత కార్మికులు, ఒక అగ్గిపెట్టెలో పట్టే చీరను నేయగల విశ్వవిఖ్యాతిమైనటువంటి ఎంతో పేరుగాంచిన చేనేత కార్మికులుగా, నైపుణ్యం కలిగిన వ్యక్తులు ఈరోజు హోటల్‌లో గ్లాసులు కడుక్కొంటూ, తీవ్రమైన ఇబ్బందులలో ఉన్నారు. ఈ రాష్ట్రం ఆ దశాబ్ద కాలంలో జరిగినటువంటి అవినీతి, అసమర్థ పరిపాలన వలన చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉంది. 'పుండు మీద కారం చల్లినట్టు' ఇవాళ మన రాష్ట్రం విడిపోవడం జరిగింది. ముఖ్యంగా ఒక్క విషయాన్ని గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. నిన్న గౌరవ ప్రతిపక్షనాయకులు గారు ఒక మాట చెప్పడం జరి గింది.

మీరు అధికారంలోకి వచ్చి దాదాపు 20 రోజులవుతున్నప్పటికీ, ఇంకా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు..., మీరు ఇచ్చిన హామీలను 'ఏమీ నెరవేర్చలేదు' అని నిన్న గౌరవ ప్రతిపక్ష నాయకులు వారు అన్నారు. అధ్యక్షా, అగ్రదేశాలైన అమెరికా వంటి దేశాల్లోకూడా such economic problems prevails. Hence, time is required and time is the best healer. సమయాభావం, సమయం యొక్క విలువ గురించి చెబుతూనే, నిర్మాణాత్మకమైన నిర్ణయాలకు సహకరిస్తామని గౌరవ ప్రతిపక్ష నాయకులు నిన్నటి నుండి చెప్పడం జరుగుతోంది. ఈ రోజు ఒక వాస్తవాన్ని గమనించాలి. ఎన్నికల సమయంలో... ప్రజాక్షేత్రంలో... ఎవరు, ఎన్ని కార్యక్రమాలు చేసినా, ఎన్ని ప్రచారాలు చేసినా కూడా ప్రజలు ఆల్‌రెడీ నిర్మాణాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుని, మమ్మల్ని అధికారపక్షంలో కూర్చోబెట్టడమనేది 'ప్రతిపక్షం ప్రజాపక్షం కాదు, ప్రజలే ఈరోజు పాలకపక్షాలు' అని చెప్పినట్లయ్యింది.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీని స్థాపించినపుడు, 'ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం' అని శ్రీ నందమూరి తారకరామారావు చెప్పారు. ఆయన సిద్ధాంతాలతో నడుపబడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ. రాష్ట్ర విభజన జరిగిన తరువాత, రాజధాని కూడా లేక, నాలుగురోడ్ల కూడలిలో అనాథలా ఉన్న ఈ రాష్ట్రాన్ని శ్రీ నారా చంద్రబాబునాయుడుగారే సుస్థిరంగా పరిపాలించగరు, అని విశ్వసించిన ప్రజలు, శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని ముఖ్యమంత్రిగా, తెలుగుదేశం పార్టీని అధికారంలోనికి తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, వాళ్ళు హామీల గురించి మాట్లాడుతున్నారు. చెప్పిన మాట తప్పకుండా ఐదు హామీల మీద ప్రజా సమక్షంలో, ప్రజా వేదికగా తొలి సంతకాన్ని చేసిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే, వారే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు.

ఈరోజు ఒక మాట చెప్పదలచుకున్నాను. తెలుగు రాష్ట్రాన్ని రెండుగా విభజించేందుకు సంబంధించిన బిల్లును యుద్ధవిమానాల్లో రాష్ట్రానికి పంపిన విషయాన్ని మనం గమనించాం. When the previous Government divided age-long united Andhra Pradesh, an immense agony is caused to Telugu ethos. The Hon'ble Chief Minister has dawned on the political scenario by the will of Almighty as a sheer anchor for protection of confidence to Telugu speaking universe itself to provide necessary courage and strength and consequent boldness in action. ఉత్తరాఖండ్‌లోని తెలుగువారికి ఇబ్బంది కలిగినప్పుడు, వారికి కాపాడేందుకు ఎటువంటి సాధనాలు లేని తరుణంలో, మన రాష్ట్రంలోనే కాదు, విదేశాల్లో... ఎక్కడ ఉన్నాకూడా, మన తెలుగువారిని సంరక్షించే బాధ్యత తీసుకున్నది గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు మరియు తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, మరొక ముఖ్యమైన విషయం మేనిఫెస్టో.... our manifesto can be called as a sacred testament of social, political and economic programmes. మేము తయారుచేసిన మేనిఫెస్టోను చూసి, ఒక నమ్మకంతో, మామీద విశ్వాసంతో ప్రజలు మమ్మల్ని అధికార పక్షంలో కూర్చోబెట్టి, ఈ శాసనసభలో మాట్లాడే అవకాశం కలిగించారు.

అధ్యక్షా, నిన్న గౌరవ ప్రతిపక్ష సభ్యుల వారు మాట్లాడుతూ 'నాకు అడ్వైజ్ చేశారు... రైతుల ఋణమాఫీ అనేది జరగలేనటువంటిదీ, జరుగకూడనటువంటిది, ఎందుకంటే ఇది చాలా ఇబ్బందికరమైనటువంటిదీ, ఏ నాయకుడూ చేయలేనటువంటిదీ.....' అన్నారు. I would like to repeat in this august House that there is an infinite gap between advice and action. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే.. చెప్పిన మాటను కార్యాచరణలో

పెట్టగలిగిన నాయకులున్నప్పుడు... Culture and agriculture are the two things which make this earth a paradise for the people... అని నమ్మిన మా నాయకుడు, రైతు ఋణ మాఫీ గురించి మాట్లాడడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా తానే ఎకనామిస్ట్ కాబట్టి, ఋణమాఫీకి కావలసిన బడ్జెట్‌ను శాంక్షన్ చేయించుకొనడంలో ఆయన అనుభవాన్ని ఉపయోగించి, ఖచ్చితంగా కేంద్ర సహాయం తీసుకుని, కష్టాలు పడుతూ, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు ఋణమాఫీ చేసి, బాసటగా నిలిచేది మా నాయకుడే. ఒక్క రైతాంగమే కాదు, వ్యవసాయ రంగమే కాదు, ఆధునీకరణ గానీ, పరిశ్రమలు గానీ, గౌరవ గవర్నరు గారి ప్రసంగంలోని ప్రతిఒక్క మాట... దశ, దిశ నిర్దేశం చేసేవిధంగా, ఈ రాష్ట్రాన్ని బాగుపరిచే సూచికగా ఉన్నాయి.

అధ్యక్షా, ఒక ప్రక్క రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్తు గానీ, అలాగే మహిళల గురించి మాట్లాడుకునేప్పుడు.... మాజీ రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ గారు చెప్పినటువంటి మాటను ఇక్కడ చెప్పడానికి నేను సాహసిస్తున్నాను "man is civilized by the grace of woman when they are respected and protected." ''యత్ర నారేస్తు పూజ్యంతే, తత్ర రమంతే దేవతాః'' అని ఒక సూక్తిని, పెద్దలు చెప్పినటువంటి మాటని తూ.చ. తప్పకుండా ఈరోజు గవర్నరు గారి ప్రసంగంలో మా నాయకుడి యొక్క ఆలోచనను అభివ్యక్తపరచడం జరిగింది. ఆడశిశువులు జన్మించిన వెంటనే రూ.30,000/- ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు సహకరించడం, దశాబ్దాలుగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల నుండి వారికి పూర్తి రక్షణ, భద్రత కల్పించాలనుకోవడం మహిళల పట్ల మానాయకుడికి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుంది. ఈరోజు రాష్ట్రం తీవ్రమైన విపత్కర పరిస్థితుల్లో ఉన్న రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాల్ని మళ్ళీ మొదటి నుంచి మొదలు పెట్టాల్సిన తరుణంలో, గొప్ప వ్యక్తులు శ్రీ జార్జ్ వాషింగ్టన్, శ్రీ అబ్రహం లింకన్ వంటి వారు చెప్పిన మాటను గుర్తు చేయదలచుకున్నాను. "Labour gains dignity and majesty when the Chief of the Executive functions as an hon'ble labourer." ఇటువంటి గొప్ప మనోభావజాలాన్ని ప్రతిబింబించే విధంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్క్రాచ్ నుండి నిర్మించడంలో, తాను మొదటి కూలీగా పనిచేస్తానని చెప్పారు. ప్రజల నమ్మకం, విశ్వాసాలతో, అధికారంలోకి వచ్చిన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు.... ప్రస్తుత రాష్ట్ర క్లిష్ట పరిస్థితి అనే ముళ్ళకిరీటం ధరించిన మా రారాజు గారికి పాలకపక్షమేగాదు, ఖచ్చితంగా ప్రతిపక్షం కూడా సహకరించాల్సిన అవసరముంది.

మీరు చెబుతున్న constructive నిర్ణయాలు, firm decisions, ఎన్నో రకాలైన మీ అడ్వైజ్‌లు ఎన్నికల సమయంలో ప్రజాక్షేత్రంలో మీరు ఇంప్లిమెంట్ చేసినప్పుడు, ప్రజలు మిమ్మల్ని నమ్మలేక, తెలుగుదేశం పార్టీని అధికారంలో కూర్చోబెట్టడం జరిగింది. అధ్యక్షా, చివరిగా ఒకమాట గుర్తుచేయదలచుకున్నాను. బడుగు, బలహీన వర్గాల గురించి.... There is one great personality called Charles Andrews, a great friend to Mahatma Gandhi. ఆయన చెప్పినటువంటి మాట "I call him a great politician and a Statesman who recognizes the suffering of downtrodden and endeavours to redress the common suffering of mankind". ఈ అంశాన్ని గుర్తుపెట్టుకొని ఎస్‌సిలు, బిసిలు, మైనారిటీలు, ఎస్‌టిలు వంటి కుల, వర్గ బేధాలేమీ లేకుండా, ప్రతి ఒక్కరికీ.... ఈరోజు ఎస్‌టిలకు పంచాయితీలు చేయడం గానీ, రెండవది రెండెకరాల భూమి ఇవ్వడం గానీ, మూడవది మైనారిటీల, క్రైస్తవుల అస్తుల పరిరక్షణ కావచ్చు, అంతే కాకుండా ఎస్‌సి పారిశ్రామిక రంగంలో యువ పారిశ్రామిక వేత్తలకు సహకరించడం కావచ్చు... బడుగు, బలహీన వర్గాలపై శ్రీ చంద్రబాబునాయుడు గారికి ఉన్న అభిమానాన్ని, వారి ఆలోచనను గౌరవనీయులైన గవర్నర్ గారి ప్రసంగంలో అభివ్యక్తపరచడం జరిగింది.

ముఖ్యమంత్రి గారు ప్రమాణస్వీకారం రోజు పెట్టిన ఐదు సంతకాల్లో మొదటిగా 58 సంవత్సరాలు ఉండే ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును 2 సంవత్సరాలు పెంచి అంటే 60 సంవత్సరాలకు పెంచారు. నిన్ననే సభలో తీర్మానాన్ని పాస్ చేసారు. సమైక్యాంధ్ర ఉద్యమం జరుగుతున్న రోజుల్లో ఉద్యోగులు పడ్డ కష్టాలు, తీవ్రమైన ఇబ్బందులను ముఖ్యమంత్రి గారు గుర్తించి గవర్నర్ గారి ప్రసంగంలో పెట్టారు. ఈ రాష్ట్రం ఇబ్బందులలో ఉన్నప్పుడు ఉద్యోగుల వయోపరిమితి పెంచడం వలన ఉద్యోగుల అనుభవాన్ని రాష్ట్ర అభివృద్ధికి వాడుకోడానికి 'Child is the father of tomorrow' అన్నట్లు రాబోవు రోజుల్లో యువశక్తి ప్రాధాన్యతను గుర్తించి గ్రోత్ కారిడార్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనను గవర్నర్ గారి ప్రసంగంలో అభివ్యక్తపరిచారు.

ఆఖరుగా ఒక్క మాట చెప్పదలచుకున్నాను, రాష్ట్రం ఎదుర్కొంటున్న విపత్కర, తీవ్ర ఇబ్బందులలో మా ముఖ్యమంత్రిగారు గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని దశాబ్దకాలం తరువాత ప్రజలు మళ్ళీ అధికారం కట్టబెట్టారు. నేరారోపణలు, ఎదురుదాడులు చేసుకొనే సమయం కాదు. సమస్యల పరిష్కారానికి చేయి చేయి కలిపి, ఒకరికొకరు సహకరించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలి. ఈ శాసనసభలో అవినీతి, ఇతర సమస్యలను గురించి మాట్లాడుతున్నప్పుడు ప్రజలందరూ గమనిస్తున్నారు. ఎవరి మీద ఎన్ని ఎంక్వైరీలు వేశారు, ఎటువంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు, రాష్ట్రంలో అత్యున్నత బ్యూరోక్రసీ అయిన ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్‌లోని ఐఏఎస్ అధికారుల దగ్గర నుంచి

వ్యాపారవేత్తల వరకు కూడా జైలుకు వెళ్ళారు, ఏ సమయంలో జరిగిందనేది, విజ్ఞులైన శాసనసభ్యులు చెప్పుకుంటే తెలిసే నిజాలు కావు ఇవి. ఇవన్నీ ప్రజలకు తెలుసు. మా నాయకుడు చేసే యజ్ఞంలో ప్రతిపక్షసభ్యులు కూడా భాగస్వాములు కావాలి. మీరు సహకరిస్తారని ఆశిస్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి మీసాల గీతః అధ్యక్షా, మీకు, ముఖ్యమంత్రి గారికి, తోటి సభ్యులకు, మంత్రులకు, ఈ సభలో మాట్లాడడానికి అవకాశం కల్పించిన నా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశ, విదేశాలలో చాటిచెప్పిన మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు ఎలాగైతే ప్రజల మన్ననలను పొందారో, అదే ఒరవడిలో ఆశయాలనుగుణంగా మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని, అభిమానాన్ని పొంది అధికారంలోకి వచ్చారు. రాష్ట్ర విభజనలో నష్టపోయిన, కనీసం రాజధాని కూడా లేని సీమాంధ్ర ప్రాంతానికి తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రజలందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. మొన్న గవర్నర్ గారి ప్రసంగం ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు, పేద, బడుగు బలహీనవర్గాలకు వెన్నుదన్నుగా ఉంటుందన్న నమ్మకాన్ని, భరోసాని, మనోధైర్యాన్ని కలిగించింది.

నిన్న ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం బాగుందని తెలియజేశారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియచెప్పాలి. ప్రజల నుంచి మద్ధతు మరియు కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాజధాని నిర్మాణాన్ని ఏర్పాటుచేసుకోవల్సిన బాధ్యత మన మీద ఉంది. శాసనసభలో జరుగుతున్న కార్యక్రమాలు ప్రజలందరూ గమనిస్తున్నారు కనుక వాస్తవ పరిస్థితులను తెలియజేయాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది.

1956వ సంవత్సరం తరువాత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులు, ప్రయివేటు రంగం నుంచి నిధులు సుమారు రూ.13,20,000 కోట్లు పైగా హైదరాబాదు నగరంలో పెట్టి అభివృద్ధికి సహకరించినప్పటికీ, రాష్ట్ర విభజనలో జరిగిన కేటాయింపులు, సహజ వనరులు సమాన స్థాయిలో సీమాంధ్ర పొందే విధంగా చేయని విషయం పెద్దలందరికీ తెలుసు. మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు రూ.15,000 కోట్ల రెవెన్యూ లోటును భర్తీ చేసుకొనేందుకు, ఉద్యోగ వేతన సవరణ చేయడానికి కేంద్రం నుంచి పూర్తి సహకారాన్ని పొందుతారు. పెండింగ్

ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, ఇతర అవసరాలను తీర్చుకోగలగడానికి, మన రాష్ట్రానికి 15 సంవత్సరాలు ప్రత్యేక హోదా తీసుకురావడానికి, రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోడానికి మనమందరం సహకరించుకొని, బాధ్యతగా ప్రవర్తిస్తే ముఖ్యమంత్రి గారు రాష్ట్రాన్ని ముందుకు తీసుకొనిపోవడానికి అవకాశముంటుంది.

గతంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసినపుడు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. అందులో మహిళలకు, పేద, బడుగు బలహీనవర్గాలకు ఉపయోగపడే కార్యక్రమాలతోపాటు, 'ఆదరణ' పథకం క్రింద చేతి వృత్తులు, కులవృత్తులకు పరికరాలు పంపిణీ చేయడం, చదువుకునే ఆడపిల్లలను ప్రోత్సహిస్తూ సైకిళ్లు పంపిణీ చేశారు. 'జన్మభూమి' పథకంలో రోడ్లు, మురుగు కాలువలు, మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేశారు. 'ప్రజలవద్దకు పాలన' పెట్టి అధికారులను ప్రజల వద్ధకు పంపించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చేసి, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. ఆ తరువాత ఆయన తొమ్మిదేళ్ల పాటు ప్రతిపక్షనాయకుడుగా కూడా వున్నారు. ఆ సమయంలో ప్రజా సమస్యలపై స్పందించి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు ప్రజల పక్షాన నిర్వహించారు. కాబట్టి ఆయన పట్ల ప్రజలలో అదే నమ్మకం వుంది. కాబట్టి మళ్లీ ఈనాడు ఆయన నాయకత్వంలోని మా ప్రభుత్వాన్ని ఈ చట్టసభలో తిరిగి అధికారంలోకి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

2004వ సంవత్సరం కంటే ముందు వరకు మిగులు బడ్జెట్ వున్న మన రాష్ట్రంలో 2004వ సంవత్సరం వచ్చేటప్పటికి సేల్స్ ట్యాక్స్ కాని, జనరల్ సేల్స్ ట్యాక్స్ కాని అంతకుముందు నాలుగు శాతం వుంటే, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు మన రాష్ట్రంలో 12.5 శాతం మేరకు వ్యాట్ విధించడం వల్ల చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అంతకుముందు సంవత్సరాలలో వున్న ఆదాయం కంటే, ఆ సంవత్సరం నుండి మన రాష్ట్ర ఆదాయం మూడు రెట్లు పెరిగింది. చంద్రబాబు నాయుడుగారి సమయంలో కంటే ఎక్కువగా మిగులు బడ్జెట్ అయింది. 2004లో అధికారంలోకి వచ్చిన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిజలయజ్ఞం చేస్తామని చెప్పి, చెప్పిన దాని కంటే ఎక్కువగా సుమారు లక్షా 75 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఆ డబ్బంతా వాళ్ల పార్టీ కార్యకర్తలకు ధన యజ్ఞంగా మార్చి వేసి కనీసం కొన్ని ఎకరాలకు కూడా సాగు నీళ్లివ్వని సంగతి మనందరికీ తెలిసిందే. కొన్ని లక్షల కోట్ల ప్రజా ధనాన్ని జవాబుదారీతనం లేకుండా వాళ్ల పార్టీకార్యకర్తల కోసం ఖర్చు పెట్టిన విషయాన్ని, దానిని కేవలం ఒక పార్టీ కార్యక్రమంగా చేసిన విషయాన్ని విస్మరించి, గతంలో మిగులు బడ్జెట్

వుండేదని ప్రతిపక్ష సభ్యులు మాట్లాడడం అంత సమర్థనీయం కాదని నేను అనుకుంటున్నాను.

అదేవిధంగా ఈ రోజు మా పార్టీ మేనిఫెస్టోలో చేర్చబడిన అంశాలేవైతే వున్నాయో అవన్నీ చాలా చక్కటి కార్యక్రమాలు. రైతుల సంక్షేమం కోసం రైతుల రుణాల మాఫీ కాని, సామాజిక భద్రత పెన్షన్లు కాని, ఎన్టీఆర్ సుజల స్రవంతి పేరుతో రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ సరఫరా కార్యక్రమం కింద తాగునీటికి ఇబ్బంది వున్న గ్రామాలతో పాటు రాష్ట్రంలోని అన్ని మారుమూల గ్రామాలలో ప్రైవేటు, కార్పోరేట్ సంస్థల సహకారంతో అమలు చేసే ఒక మంచి కార్యక్రమం ఇది. అట్లాగే ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్‌మెంటు వయసును పెంచడం వలన రాష్ట్ర నిర్మాణంలో తమ వంతు పాత్రను ప్రభుత్వోద్యోగులు సమర్థవంతగా పోషించగలగడం ద్వారా మన సీమాంధ్ర రాష్ట్రం యొక్క పునాదులు బలంగా వుండే అవకాశముంటుంది. అదేవిధంగా ఇంటింటికీ ఒక ఉద్యోగం అనే హామీ ద్వారా ప్రతి ఒక కుటుంబానికి ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగాన్ని కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆసరా కల్పించడంతో పాటు ప్రతి ఇంటి నుండి ఒక ఉద్యోగస్తుడు ఉండేలా చేయడమనేది మా నాయకుడు నారా చంద్ర బాబు నాయుడు గారి ఉద్దేశం. తద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని ప్రతి ఉద్యోగాన్ని భర్తీ చేయడం కోసం మా నాయకుడు నారా చంద్ర బాబు నాయుడు గారు ముందుకు రావడాన్ని మేమందరం హర్షిస్తున్నాము.

అదేవిధంగా మహిళా సంక్షేమం విషయాని కొస్తే పౌష్టికాహార లోపంతో ఇవ్వాళ రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది గర్భిణీ స్త్రీలు సరియైన పౌష్టికాహారం లభించక ప్రసవ సమయంలో చనిపోతున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తల్లీబిడ్డా క్షేమంగా వుండాలన్న ఉద్దేశంతో పండంటి బిడ్డ అనే పథకం ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీకి పది వేల రూపాయలివ్వాలనుకోవడం చాలా మంచి కార్యక్రమం. అలాగే ఎవరైతే నవ జాత శిశువులుంటారో ఆ శిశువుల తల్లులకు భద్రత కోసమని వాళ్ల అర్హతను బట్టి మహాలక్ష్మి అనే పథకం కింద రు.30 వేలను డిపాజిట్ చేయడమనే కార్యక్రమాన్ని కూడా అమలు చేయడం చాలా సంతోషించదగ్గ విషయం. అట్లాగే కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడం ద్వారా మహిళలో వున్న నైపుణ్యాన్ని వెలికితీయడం కోసం మహిళలందరినీ ప్రోత్సహించాలనుకోవడం, మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం కుటీర లక్ష్మి పథకాన్ని తెలుగుదేశం పార్టీ అమలు చేయాలనుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం.

అలాగే గత పదేళ్ల యుపిఎ ప్రభుత్వ పాలనా కాలంలో మహిళలకు భద్రత లేని పరిస్థితులను మనం చూసి వున్నాము. మహిళలు ఇంటి నుండి బయటికి వెళ్లి, మళ్లీ ఇంటికి క్షేమంగా చేరుకునే వరకు మనం ఎనోభయభ్రాంతులకులోనయ్యే పరిస్థితి వుండేది. అలాంటి

పరిస్థితులను నివారించడానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మహిళలకు మొబైల్ ఫోన్ల సౌకర్యం కల్పించి రక్షణ చర్యలు తీసుకోవడం కోసం ముందుకు రావడం ఎంతో ఆనంద దాయకం.

అట్లాగే సామాజిక భద్రతా చర్యలలో భాగంగా 45 లక్షల మందికి పెన్షను రు. 200 నుంచి వెయ్యిరూపాయల వరకు, అటు వృద్ధులకు, వితంతువులకు పెంచడం జరగడం చాలా సంతోషకరంగా వుంది. అట్లాగే వికలాంగుల పెన్షన్ కూడా 80శాతం అంగవైకల్యం వున్న వికలాంగులకు ప్రస్తుతమిస్తున్న రు. 500 నుంచి రు. 1500 లకు పెంచడం సమంజసంగా వుంది. అసలే లోటులో వున్న మన రాష్ట్ర పరిస్థితి గురించి తెలిసి కూడా, పై పథకాలన్నీ అమలు చేయడం ద్వారా ఇంకా లోటు పెరుగుతుందని తెలిసినా కూడా, ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలను నెవేర్చడం కోసమైతే నేమి తెలుగు దేశం పార్టీ యొక్క ఎన్నికల మేనిఫెస్టోలో పై అంశాలన్నిటినీ అమలు చేస్తామని ప్రజలకిచ్చిన వాగ్దానాల మేరకు ప్రజలు ఆ హామీలను మా నాయకుడు నారా చంద్ర బాబు నాయుడు గారు తప్పకుండా అమలు చేస్తారని విశ్వసించడం వలన మన పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని నేను ఈ సందర్భంగా అందరికీ గుర్తు చేస్తున్నాను. ప్రజలకు మన పార్టీ ఇచ్చిన హామీలైన రైతుల రుణ మాఫీ కాని, సామాజిక భద్రత కాని, ప్రజల సంక్షేమం కాని, ప్రజా రక్షణ కాని, మహిళా భద్రత కాని, ఇలా మా నాయకుడు చంద్ర బాబు నాయుడు గారు ప్రజలకిచ్చిన అన్ని వాగ్దానాలను అమలు పరచడంలో అహర్నిశలూ శ్రమిస్తున్న ఈ తరుణంలో, ఆయన ఈ సభలో వున్న ప్రతి శాసనసభ్యుడిని కూడా భాగస్వామిని చేస్తూ ముందుకెళ్తున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, పార్టీలకతీతంగా ఈ మనందరం ఆయనకు సంపూర్ణంగా సహకరించాలని కోరుతున్నాను. సీమాంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో మనందరం పాలుపంచుకోవాలని మనవి చేస్తున్నాను. రైతుల రుణాల మాఫీ, డాక్వా రుణాల మాఫీకి సంబంధించి మన ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసిన రోజున వాటికి సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేసి45 రోజుల్లో నివేదికను తెప్పించుకునేలా కమిటీని వేయడం జరిగింది. ఏ పని చేయాలన్నా ఒక ప్రొసీజర్ అంటూ వుంటుంది. ఎవరూ కూడా ఇబ్బందులు పడకుండా చూసుకోవలసి వుంటుంది కాబట్టి ఆ విధంగా చేయడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం వుంది కాబట్టి ఆయన చేస్తారన్న నమ్మకం ప్రజల్లోవుంది కాబట్టి, చంద్ర బాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వస్తేనే ఒక మంచి రాజధానిని ఏర్పాటు చేసుకోవడానికి కాని, సీమాంధ్రను అభివృద్ధి చేసుకోవడానికి కాని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడానికి కాని, లేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించడానికి కాని, మహిళలు భద్రతతో కూడిన ఒక సంతోషకరమైన జీవితం గడపడానికి కాని.. ఇవన్నీ వుంటాయనే ఉద్దేశంతో, నమ్మకంతో భరోసాతోనే మళ్లీ అధికారమిచ్చారనే విషయాన్ని మనమెవరం మరచిపోకూడదు. ఇవాళ అధికారంలో మీరుండొచ్చు రేపు మేముండొచ్చు అనే మాట ప్రతిపక్షనాయకులు అన్నారు. ఇక్కడ నాకనిపిస్తున్నదేమిటంటే చంద్ర బాబు

నాయుడు గారు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నీ అమలు చేస్తే ఆయనకే ప్రజలు మళ్లీ మళ్లీ అధికారం ఇస్తారు కాబట్టి వాళ్లు అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు. తాము అధికారంలోకి రాలేమనే ఫ్రస్ట్రేషన్‌తో వాళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు.

తెలుగుదేశం పార్టీఅధికారంలోకి వచ్చిన ఈ పక్షం రోజుల్లో ప్రోగ్రెస్ రిపోర్ట్ అంటూ, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల మీద దాడులు చేస్తున్నారని ప్రతిపక్షనాయకులు చెప్పారు. అందులో విజయనగరం జిల్లాగురించి కూడా చెప్పారు. కాని మా విజయనగరం జిల్లాలో వాళ్ల కడప జిల్లాలో లాగా ఫ్యాక్షనిస్టులెవరూ లేరు. అలాగే అక్కడ తెలుగుదేశం వాళ్లలో ఫ్యాక్షనిస్టులెవరూ లేరు. నాకు తెలిసి అలాంటి సంఘటనలు జరిగినట్లు నా దృష్టికి రాలేదు. అయితే గతంలో వారి తండ్రి గారు చనిపోయిన తరువాత ఎవరు మరణించినా ఓదార్పు యాత్ర జరిపినట్లుగా వుందని నేను అనుకుంటున్నాను.

కాబట్టి కేవలం ప్రోగ్రెస్ రిపోర్టు కాదు. వాస్తవ పరిస్థితులను ప్రజలు గమనిస్తుంటారు కాబట్టి దానికి అనుగుణంగా తెలియజేస్తే బాగుంటుందని నేను భావిస్తూ, మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మన జాతి నిర్మాణం కోసం ప్రవేశపెడుతున్న పథకాలు కాని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరబోతున్న సహాయం కాని, ప్రజల నుంచి మద్దతుకోసం మనందరి సహకారాన్ని అందించి, ప్రజలు మనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం, నిరంతరం వారి సేవ కోసమే నిమగ్నమయ్యే విధంగా ఉండాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: శ్రీ జ్యోతుల నెహ్రూ గారూ.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే చర్చలో మీరు నాకు కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నా ప్రసంగాన్ని ప్రారంభించే ముందు నేనొక విన్నపాన్ని చేయదలిచాను. నాకు అవకాశం వచ్చేసరికే టైం సుమారు 11.30గంటలు అయింది. 12.00గంటలకే గౌరవ సభానాయకుడు గారు సమాధానం ఇస్తారని చెప్పారు. ఈ సభలోని ఉభయపక్ష సభ్యులు గవర్నర్ ప్రసంగం మీద మాట్లాడేందుకు మొదటి అవకాశంగా తీసుకోవాలని భావిస్తున్నారు. ఇప్పటివరకు అవకాశం రాని సభ్యులు ఇంకా చాలా మంది ఉన్నారు. ప్రతిపక్షానికి సంబంధించి మా నాయకుడికి మరియు నాకు మాత్రమే అవకాశమిచ్చారు కాబట్టి దయచేసి వర్కింగ్ లంచ్ ఏర్పాటుచేసి, సభాసమయాన్ని పెంచి, వీలైనంతవరకు ఎక్కువ మంది సభ్యులకు అవకాశమిస్తే బాగుంటుంది. గవర్నర్ గారి ప్రసంగం మీద కూలంకషంగా చర్చ జరిగితే మంచిది. ఎందుకంటే నూతనంగా

ఒక రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకుంటున్న సందర్భం ఇది. ఈనాడు భయాందోళనలో ఉన్న ఆంధ్ర ప్రజానీకానికి ఈ సభ ద్వారా ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించాల్సిన బాధ్యత మన మీదున్నది కాబట్టి, ఎక్కువ సమయం తీసుకోవాలని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరఫున నేను అభ్యర్థిస్తున్నాను. దీనిని ఉభయపక్షాలు ఆమోదిస్తాయని నేను అనుకుంటున్నాను.

గవర్నర్ గారి ప్రసంగం గురించి మనకందరికీ తెలిసిందే. ఎప్పుడైనా ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ప్రధానంగా పొందుపరచి గవర్నర్ ప్రసంగం ఉండడం ఆనవాయితీ. అయితే కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఒక నూతన సంప్రదాయాన్ని, నూతన ఒరవడిని ఏర్పాటు చేసుకోవలసిన ఆవశ్యకత ఉన్నది. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నూతనంగా పునర్నిర్మాణం చేసుకునే పరిస్థితులున్నాయి. గవర్నర్ గారి ప్రసంగం తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు విడుదల చేసిన మేనిఫెస్టోనే మరలా రాష్ట్ర ప్రజానీకానికి చదివి వినిపించినట్లుగా ఉన్నది. అందులోని మొట్టమొదటి పేరాను చూస్తేనే నా ఒళ్లు పులకరించింది. ఎందుకంటే ఒక నిబద్ధత, మాట ఇస్తే ఆ మాటను నిలబెట్టుకునే పరిస్థితి, ఈ సమాజానికి ఏదో ఒకటి చేయాలనే తపన ఉన్నటువంటి వ్యక్తులు ఇద్దరే ఇద్దరు కాగా, వారు ఒకరు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు, రెండు దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు. వీరిద్దరు కూడా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే వారి మొదటి సంతకాన్ని వారి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా మొదటి హామీ అమలుపై సంతకం పెట్టి ఆ క్షణం నుంచే అమలులోకి తెచ్చినటువంటి మహానుభావులు. అందువల్ల తొలి సంతకానికి ఆంధ్ర రాష్ట్రంలో చాలా ప్రాముఖ్యత ఉన్నది. మహానుభావులిద్దరూ చేసిన ఒరవడి కారణంగా తొలి హామీ అమలుచేస్తారని విశ్వసించి తెలుగుదేశం పార్టీకి అధికారాన్నిచ్చారు.

అదే విధంగా రాష్ట్రంలోని రైతుల కష్టనష్టాలు మనకందరికీ తెలుసు. ఒక రకంగా చెప్పాలంటే వ్యవసాయ రంగమే కుప్పకూలిపోయే పరిస్థితులున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రైతుల రుణ మాఫీ గురించి తన తొలి సంతకం చేసినప్పటికీ నిరాశే మిగిలింది. ఎందుకంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తొలి సంతకం మీద ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని దెబ్బ కొట్టిందని ఈ సందర్భంగా చెప్పక తప్పదు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవంతోబాటు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, పది సంవత్సరాలు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా అనుభవమున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వారు చేసిన మొదటి సంతకం అది. ప్రస్తుత ముఖ్యమంత్రిగారికి గతంలో సన్నిహితుడుగా ఉన్న వ్యక్తిగా చెబుతున్నాను. అన్ని విధివిధానాలను ఆలోచించిన తరువాతనే రైతు రుణమాఫీ ఫైలు మీద ముఖ్యమంత్రి మొదటి సంతకం చేసినట్లుగా నేను భావించాను. కానీ ఇప్పుడు జరుగుతున్న

ప్రక్రియ, విధానాలను చూసినట్లయితే రైతు రుణమాఫీ అమలుచేస్తారో, లేదో అనే భయం నాకున్నది. ఎందుకంటే నా వృత్తి వ్యవసాయం.

ఈ శాసనసభలోని సభ్యులు ఎక్కువ మంది వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. అది నూరు శాతం నిజం. ఇటువంటి సందర్భంలో ఆంధ్ర రాష్ట్రంలోని ప్రతి రైతు కష్ట నష్టాలను, మరీ ముఖ్యంగా మెట్ట ప్రాంతానికి చెందిన రైతుల కష్టనష్టాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలి. సీమాంధ్రలో వ్యవసాయం చేయాలనే ఒక తపన, నమ్మకంతో వ్యవసాయం సాగుచేసే రైతును నేను. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే రోజుకే తొలకరి వర్షాలు మొదలయ్యాయి. మెట్ట ప్రాంతాన్ని సాగుచేసుకునే రైతులు వర్షాల మీదనే పూర్తిగా ఆధారపడి వ్యవసాయం చేసుకుంటారు. మీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించి, తొలి సంతకం చేసినప్పటికీ అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రతి జిల్లాలో సగ భాగం మెట్ట ప్రాంతమే ఉన్నది. వారికి సరిపడినంత సాగునీటి వసతి కల్పించలేని పరిస్థితులున్నాయి.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన తరువాత కూడా ఇంకా రైతులకు నీటి సౌకర్యాన్ని అందించలేక పోతున్నాం. ఎక్కువ శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న పరిసరాలు మనవి. ఇటువంటి సందర్భంలో ఏ ప్రభుత్వమైనా వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మెట్టరైతు చిరుజల్లులతో వ్యవసాయం చేసుకునే పరిస్థితుల్లో, ఈనాడు రైతున్న దీనస్థితి మీకు తెలియనిది కాదు. ఇటువంటి పరిస్థితుల్లో కనీసం ఒక్క ఎకరా సాగు చేసుకోవాలనుకుంటే, ప్రభుత్వం సరఫరా చేసే విత్తనం బస్తా కొనుక్కోవాలనుకుంటే, సుమారు రూ.875 పెట్టి కొనుక్కోవలసిన పరిస్థితి ఉంది. ఒక్కపూట గడవని పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెట్ట ప్రాంత రైతాంగానికి మేలు చేయాలనే సదుద్దేశంతో మీరు తీసుకున్న నిర్ణయానికి వచ్చిన అడ్డంకులను విచక్షణతో ఆలోచన చేయండని సవినయంగా మనవి చేస్తున్నాను.

సహృదయంతో మీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్న రుణమాఫీ వలన రైతులు అనిశ్చితి పరిస్థితిలో పడిపోయారు. బ్యాంకులు సరియైన నిర్ణయం తీసుకోలేదు. మీరు బ్యాంకింగ్ వ్యవస్థకు నమ్మకం కల్పించే బాధ్యతను తీసుకునివుంటే తిరిగి రైతుకు అప్పు దొరికే పరిస్థితి వుండేది. గత నాలుగు సంవత్సరాల బట్టి రుణమాఫీ మీద ఎక్కువగా మాట్లాడిన సందర్భం ఉంది. ప్రజల్లో, రైతుల్లో నమ్మకం తీసుకువచ్చిన పరిస్థితి ఉంది. మీరు రుణమాఫీ చేస్తామనడమే కాదు, వెసులుబాటు ఉన్న రైతులను కూడా కట్టొద్దని చెప్పారు. విరివిగా అప్పులు తెచ్చుకోండి అన్నింటినీ మేము ఆంక్షలు లేని విధానంలో సంపూర్ణ మాఫీ చేస్తామని

చెప్పిన పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో నమ్మకాన్ని కలిగించినటు వంటి సుదీర్ఘ రాజకీయానుభవం ఉన్న, పరిపాలన దక్షత కలిగిన వ్యక్తులని చెప్పుకునే మీరు, ఎందుకు ఈనాడు ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి అనిశ్చిత పరిస్థితి కల్పిస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఇప్పటికైనా మించి పోయింది లేదు, ఈ శాసన సభద్వారా స్పష్టత ఇవ్వండి.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

ఈ రాష్ట్ర రైతాంగం యొక్క అవసరాన్ని నేను దృష్టిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాను. దానిని కూడా మీరు స్వీకరించే పరిస్థితి లేదంటే ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఆ భగవంతుడే రక్షించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ: సభా సమయాన్ని పెంచండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: బిఎసిలో నిర్ణయం ప్రకారం సభ జరుగుతుంది.

శ్రీ జ్యోతుల నెహ్రూ: నీతివంతమైన రాజకీయాలు చేసిన రాజకీయ నాయకుడిగా నీతి వాక్యాలే చెబుతాను. అందులో సందేహం లేదు. అధ్యక్షా, నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని ఒకటే కోరుతున్నాను. రైతులకున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈరోజు ఈ సభలోనే రుణమాఫీ మీద క్లారిటీ ఇవ్వాలి. సంపూర్ణ రుణమాఫీ చేస్తామని మీరు ఖచ్చితంగా చెబుతున్నారు. లక్ష కోట్ల రూపాయలైనా సరే మేము రుణమాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా చెప్పారు. ఆయన ఆ మాట అన్నారంటే ఆయన మీద నాకు పరిపూర్ణమైన నమ్మకం ఉంది. ఎందుకంటే చాలా ఆలోచనతో మాట్లాడే వ్యక్తి అని నాకు నమ్మకం ఉంది. మీరు చెయ్యగలరు. కాబట్టి మీరు ఈరోజే స్పష్టంగా ఒక ప్రకటన చేసి సందిగ్ధం నుంచి రైతాంగాన్ని కాపాడండి. రేపటి నుంచే బ్యాంకులు తిరిగి వాళ్లకు అప్పిచ్చే కార్యక్రమాన్ని తీసుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోండని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఆర్థిక సంస్కరణల మీద చెప్పారు, చాలా సంతోషం. ఆనాడు నేను కూడా ప్రభుత్వంలో భాగస్వామినయ్యాను. ఈ ఆర్థిక సంస్కరణలన్నీ జరిగినట్లైతే మన ప్రాంత స్వరూప స్వభావాలే మారిపోతాయని ఆనాడు మాకు ట్రైనింగ్ క్యాంపులు నిర్వహించారు. వాటన్నింటినీ బాగా బుర్రకెక్కించుకుని ప్రజల్లోకి వెళ్లి ప్రజలని మోటివేట్ చేసాం. ఇప్పుడున్న చాలా మంది సభ్యులు ఆరోజు నాతో ఉన్నారు. ఈ ఆర్థిక సంస్కరణల వలన జరిగిన పరిస్థితులను తిరిగి వెనక్కు తిరిగి

చూసుకుంటే గ్రామీణ ప్రాంతంలోని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని చెప్పక తప్పదు. ఎందుకంటే గ్రామీణ వ్యవస్థ కుప్పకూలిపోయిందని చెప్పడానికి కారణం రైతాంగం ఈ దుస్థితిలో ఉండటానికి ఆర్థిక సంస్కరణలే కారణమయ్యాయి. ఆర్థిక సంస్కరణలను నేను వ్యతిరేకించడం లేదు. ఆర్థిక సంస్కరణలు చేస్తూనే వెంటనే ఆ సంస్కరణలు చేయడం వలన ఇబ్బంది పడిన వ్యవస్థలు ఏవైతే ఉన్నాయో, ఆ వ్యవస్థల మీద ప్రత్యేక దృష్టి పెట్టి ఆనాటి ప్రభుత్వం ఆ వ్యవస్థలకు చేయుత ఇవ్వగలిగినట్లైతే ఆర్థిక సంస్కరణల ఫలితాన్ని మనం పొంది వుండేవాళ్లం. కానీ తీవ్రంగా నష్టపోయాం. ఎక్కువ జనాభా ఏ వ్యవస్థ మీద ఆధారపడి జీవిస్తున్నారో, ఆ వ్యవస్థ గ్రామీణ ప్రాంతాల్లో ఉంది. రైతులు, రైతు కూలీలు తీవ్రంగా నష్టపోయారు. ఆ పరిస్థితుల వలన ఈనాటికీ లోటులో ఉన్న పరిస్థితుల వలన ఎక్కడ నుంచి రూపాయి వస్తుందా అని ఈనాడు రైతాంగం ఎదురు చూసే దుస్థితి .. ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి పట్టిందని చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే ఒక రైతుగా ధైర్యంగా నేను రైతును అని చెప్పుకునే పరిస్థితులు నా చిన్నతనంలో నేను చూసాను. నువ్వేమి చేస్తున్నావంటే నేను వ్యవసాయం చేస్తున్నాను, నేను రైతుని, అని చెప్పి మితిమీరిన ఆత్మ విశ్వాసంతో ఆనాడు రైతులు ఉండేవారు. అటువంటి పరిస్థితి నుంచి ఈ ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రభుత్వం చేయుతనివ్వని పరిస్థితుల్లో తీవ్రంగా నష్టపోయారు. ఆ ఆర్థిక సంస్కరణలను ఎవరైతే ప్రవేశపెట్టారో ఆయనకే ఈ రాష్ట్ర ప్రజలు మరలా పట్టం కట్టారు. వారు తీసుకున్న ఈ ఆర్థిక సంస్కరణల వలన నష్టపోయిన గ్రామీణ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచే విధానంలో నిర్ణయాలు తీసుకునే బాధ్యత తీసుకోవాలని ఈనాడు మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఒక సంవత్సరం పెన్షన్ తీసుకోవడానికి  పెన్షన్ సెక్షన్‌కు వెళితే ఇంకా పెన్షన్ రావడానికి సమయం పడుతుందన్నారు. అంటే, మన ఆర్థిక వ్యవస్థ చెప్పకనే చెబుతున్న పరిస్థితులు. అటువంటి పరిస్థితుల్లో ఈనాడు simplicity తో ప్రభుత్వాన్ని నడుపుతామని గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పారు. Smart Governance అంటున్నారు. అధ్యక్షా, ప్రారంభంలోనే మీరు చేసిన ఆర్భాటం చూస్తే భయమేసింది. ఇవేళ ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవడం లేదు. ఈ రాష్ట్రంలో వున్న ప్రజల ఆర్థిక స్థితిగతులను గురించి ఆలోచన చేయలేదు. ఆర్భాటమైన ప్రమాణస్వీకారం చేశారు. ఇది అంత అవసరమా అని నేను అడుగుతున్నాను.

మన మాటలు ఎంత simplicity గా ఉన్నాయో, ప్రభుత్వ నిర్వహణలో గానీ మన వ్యవహార శైలిలో  అంతే simplicityని మనం ప్రదర్శించగలిచినప్పుడు, ఒక సభానాయకుడిగా ఈ రాష్ట్ర ప్రజానీకానికి మనమిచ్చే  సందేశం, ఒక నమ్మకాన్ని ఒక విశ్వాసాన్ని కలిగించే పరిస్థితి ఉంటుంది. ఆ రకమైన విధానంతో మన ఆలోచన విధానం ఉండాలి. మీరు అవసరం

అనుకుంటే మీ విజ్ఞతకే నేను ఒదిలేస్తాను. ఎందుకంటే మీ లెక్కలు మీరు చెబుతారు. నేను తొలిసారిగా రిలీజ్ చేసింది రూ.2.82 లక్షలు మాత్రమేనని మీ సిఎస్ గారు చెప్పారు. మీరనే రూ.30 కోట్లు కాదని అన్నారు. మేము రూ.30 కోట్లని ఎందుకు అన్నామంటే, అక్కడ మీరు చేసిన జన సమీకరణ విధానం, ఆ జనం మీద మీరు ఖర్చు పెట్టిన విధానం, ఇంకా ఆ ప్రమాణ స్వీకారానికి మీరు ఖర్చు చేసిన నిధులను చూసినట్లయితే ఖచ్చితంగా మీరు చేసిన ఆ ఆర్భాటాలకు రూ.30 కోట్లు ఖర్చయి ఉంటుందనే నమ్మకంతో మేమన్నాము. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను తీసుకురాకండి. మన రాష్ట్రం కష్టస్థితిలో ఉంది. ఈ దశలో ప్రతి నయాపైసా కూడా కూడగట్టాల్సిన అవసరం ఉంది. ఈ రోజు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం డొనేషన్లను అడుగుతున్నాము. ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలని మిత్రులందరి దగ్గర నుండి డొనేషన్లను అడుగుతున్న పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఇక్కడ మన ఖర్చులను తగ్గించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. అది మాటల్లో మనం చెప్పుకోవడమే కాకుండా సభా నాయకుడిగా ఆ నమ్మకాన్ని ప్రజల్లో కలిగించే పరిస్థితి కావాలి. ఆ రకంగా సరిదిద్దుకోవాలని సవినయంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రాజధాని నిర్మాణం గురించి సభా నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు కొన్ని సందర్భాల్లో కొన్ని మాటలు చెప్పిన పరిస్థితి ఉంది. స్పెసిఫిక్‌గా పలానా ప్రాంతంలో రాజధాని నిర్మాణం జరుగుతుందని చెప్పిన సందర్భం కూడా ఉంది. దీని మీద ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను చూసుకుంటే నాయకుడి మీద ఒక అపనమ్మకం కలుగుతుంది. ఎందుకంటే, విమానంలాంటి కార్లు ఆ ప్రాంతంలో పర్యటన చేస్తున్నాయి. ఇప్పటికే భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోయి, ఆశల పల్లకిలో అక్కడున్న ప్రజలు ఉర్రూతలుగుతున్న పరిస్థితులు ఉన్నాయి.

ఎందుకు ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నానంటే మనం గొప్పగా చెప్పుకునే ఐటీ సాంప్రదాయాన్ని హైదరాబాద్‌లో తీసుకొచ్చామని చెప్పుకునేటువంటి పరిస్థితి, ఐటీ నిమిత్తం హైటెక్ సిటీ నిర్మాణం చేసేటప్పుడు మన నాయకుడి మీద ఒక రూమర్ ఉంది, అది నిజం కూడా కావచ్చు. ఒక ప్రచారం జరిగింది. తన అనుయాయులకు ముందుగా చెప్పి హైటెక్ సిటీని పలానా ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పి, తన అనుయాయులందరితో అక్కడ భూములను కొనిపించిన పరిస్థితి ఉందని ఆనాడు ప్రచారం కూడా జరిగింది. ప్రచారం జరిగిన తర్వాత పరిస్థితి చూసుకుంటే, ఆ హైటెక్ సిటీ చూట్టు ఆస్తులను సంపాధించుకున్న వాళ్లు క్రొత్తగా కొన్నవారిని మనం పరిశీలన చేసినట్లయితే మన ముఖ్యమంత్రి గారికి సన్నిహితంగా ఉండే వర్గాల వారే అక్కడ కొన్న పరిస్థితి, లాభం పొందిన పరిస్థితి ఉంది. కాబట్టి రాజధానిని

ఎక్కడ ఏర్పాటు చేస్తామన్న దాని మీద సమిష్టి బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. అందరికీ అకౌంటబిలిటీ ఉండాలి.

ప్రజాప్రతినిధులుగా మనం ఇక్కడ ఉన్నాము. ఒక రాజధాని వ్యవస్థను సృష్టింకోవాల్సిన అవసరం ఉంది. నేనైతే అనుకొంటున్నాను హైదరాబాద్‌ను మించిన మహానగరాన్ని మనం నిర్మించుకోవడం మాత్రమే కాదు, ఈ నిర్మాణం చేసుకునే విధానంలో మూడు ప్రాంతాలను సమాన స్థాయిలో మనం అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా చేసుకోగలిగినప్పుడే భవిష్యత్తులో మనందరం కూడా మనసు కలుపుకొని నడవడానికి ఆస్కారం ఉంటుంది. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోవడానికి ప్రధాన కారణం ఒక్కటే, అన్ని ప్రాంతాల్లో సమాంతరమైన అభివృద్ధి జరగని కారణంగా, అభివృద్ధి అనేది ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమైపోయిన కారణంగా ఈనాడు ఈ రాష్ట్రానికి, ఆంధ్రులకు ఈ దుస్థితి ఏర్పడిందని చెప్పకతప్పదు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. అటువంటి పరిస్థితులు భవిష్యతులో తలెత్తకుండా మనం నిర్మించబోయే రాష్ట్ర రాజధానిని అన్ని ప్రాంతాల ఆలోచనలకు అనుగుణంగా, అన్ని ప్రాంతాలకు సమతూల్యతను పాటిస్తూ నిర్మించుకోవాలి. మనకు సహజసిద్ధమైన వనరులు ఉన్నాయి. ఈ వినరులన్నింటినీ ఉపయోగించి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసే విధంగా, రాష్ట్ర రాజధాని ప్రాంతాన్ని పాలనా పరమైన విధానాలకే పరిమితం చేయాలని మనవి చేసుకొంటున్నాను.

ఇక్కడ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి ఒక సభా సంఘాన్ని ఏర్పాటు చేయండి, ఈ రాష్ట్ర రాజధానిని నిర్మించే విషయంలో అన్ని పక్షాలను భాగస్వాములను చేయండి. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధానంలో అందరి సూచనలను సలహాలను తీసుకోండి. సభా సంఘాన్ని నియమించడంతోపాటు ఆ సభాసంఘం యొక్క నిర్ణయాధికారం, సూచించే అధికారం మనకు లేకపోయిన కేంద్రానికి సూచించే అధికారం మనకుంది. కేంద్రంలో మీరు కలిసి పని చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి కాబట్టి, ఆ రకంగా చేయండి, ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి మంచి జరుగుతుందని, అపోహలు లేని ఒక స్పష్టతను ప్రజలకు ఇచ్చే పరిస్థితి కలుగుతుందని మనవి చేసుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః గోవర్ధన్‌రెడ్డి గారు కూడా మాట్లాడాల్సి ఉంది. సమయమంతా మీరు తీసేసుకుంటున్నారు దయచేసి తొందరగా ముగించండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ ః అధ్యక్షా, ఒక బాధ్యతకలిగిన నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా మీకు సూచనలు చేయ్యాలని నా వంతు ప్రయత్నం నేను చేస్తున్నాను. కాబట్టి నాకు అవకాశం ఇవ్వండి.

మా పార్టీ తరఫున నేను రెండవ స్పీకర్‌ని, కనీసం మరో ఆరుగురు సభ్యులకైన మీరు అవకాశం ఇవ్వాలి. ప్రతిపక్షం యొక్క హక్కులను కాపాడండి, పరిరక్షించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః బీఏసీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం రెండు గంటలకు సభను ముగించాలి. కాబట్టి దొందరగా ముగించండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ ః అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రంలో ఉన్న నీటి వనరులకు సంబంధించిన సమస్య ప్రధాన సమస్య, ఈ నాడు ప్రాజెక్టులను నిర్మించడమే గొప్పతనం కాదు, నిర్వహణ బాధ్యతను కూడా తీసుకోవాలి. ఇక్కడ నిర్వాహణ బాధ్యత లేని కారణంగా పాత ప్రాజెక్టులన్నీ మూతపడుతున్నాయి. నిర్దేశించిన ఆయకట్టుకు నీరందించలేని పరిస్థితులు ఉన్నాయి. ప్రత్యేకంగా దాని మీద మనం దృష్టిసారించాలి. నిర్మాణంతోపాటు నిర్వహణ బాధ్యతను కూడా తీసుకునే పరిస్థితులు ఉండాలి. నిన్న సోదర సభ్యులు మాట్లాడుతూ జలయజ్ఞం గురించి ప్రస్తావించారు.

జలయజ్ఞంలో ఆనాటి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కనీసం ఒక ఎకరాకు కూడా సాగునీరు అందించలేదనే విషయాన్ని నిన్న సోదర సభ్యులు ప్రస్తావించారు. సభకు మనమిచ్చే సమాచార విధానంలో సాధ్యసాధ్యమైనంత మనమీద మనకే నమ్మకం, విశ్వాసం ఉండాలి. సత్యదూరమైనటువంటి మాటలు సభలో వల్లించడం సబబు కాదు. రాష్ట్రంలోని ఒక నా తూర్పు గోదావరి జిల్లాలోనే జలయజ్ఞం క్రింద ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పుష్కర్ ఎత్తిపోతల పథకం క్రింద, 1,86,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించడానికి మంజూరు మనం తెచ్చినా, నిధులిచ్చింది వారి హయాంలోనే. ఆనాడు నిధులిచ్చింది డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. పుష్కర్ ఎత్తిపోతల పథకాన్ని తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభించినా అందుకు తగిన నిధులు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేననే సంగతి మరచిపోకూడద నే విషయాన్ని అధికారపక్ష సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. వాస్తవాలకు దగ్గరగా మనం సభలో మాట్లాడుకోవాలి. ఆనాడు తూర్పుగోదావరి జిల్లా శాసనసభ్యులుగా మనం మొత్తం సాగు ప్రాంతాన్ని పరిరక్షించుకోవడానికి ప్రభుత్వం ప్రాధాన్యత లేకపోయినప్పటికీ మనం ఐక్యంగా పోరాటం చేసి పుష్కర్ ఎత్తిపోతల పథకాన్ని సాధించుకున్నాం. తద్వారా 1,86,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాం. శాంక్షన్స్ కూడా ఇచ్చాం. అయితే అందుకు నిధులు సమకూర్చింది మాత్రం వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం. ఆ నిధుల ద్వారా పుష్కర్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సుమారు 1,26,000

ఎకరాల వరకు ఈనాడు కూడా సాగునీరు అందించడం జరుగుతోంది. ఇది కొత్తగా వచ్చినటువంటి ఆయకట్టు కాదా? ఆ నిధులు జలయజ్ఞం క్రింద కేటాయించిన నిధులు కావా?

(అధికారపక్షం వైపు సభ్యుల నుంచి సభకు అంతరాయం)

అధ్యక్షా, అధికారపక్ష సభ్యులు ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నప్పుడు ఓపికగా వినాలి. అక్కడి వాస్తవాలు మనందరికి తెలుసు. అదే విధంగా ముసురుమిల్లి ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు ఆచరణ సాధ్యం కాదని ఆనాటి తెలుగు దేశం ప్రభుత్వం ప్రక్కనపెడితే మనసున్న వ్యక్తిగా, రైతులకు సాగునీరు అందించాలనే తపన కల్గిన వ్యక్తిగా, ఒక మెట్ట ప్రాంత రైతుగా ఆనాడు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఒక సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. ఒక ప్రాజెక్టుకు మరో ప్రాజెక్టుకు మధ్య దూరం ఐదు కిలోమీటర్ల లోపున ఒక నది మీద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకూడదనే విధంగా ఆనాడు ఇరిగేషన్ అధికారులు అభ్యంతరం చెప్పినా, చేస్తే నష్టమేమిటని మొండిగా డా.రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల నా నియోజకవర్గంలోని రెండు మండలాల్లో ఈనాడు రైతులు రెండు పంటలు పండించుకుంటున్న పరిస్థితులు కనబడుతున్నాయి. రెండు మండలాల్లోని రైతులు ఈనాడు సస్యశ్యామలంగా రెండు పంటలు పండించుకుంటున్నారు. 14 వేల ఎకరాలకు ఒకటేసారిగా నీరు అందటం వల్ల సంవత్సరానికి రెండు పంటలు పండించుకునే పరిస్థితిని ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించింది. గతంలో ఏడు సంవత్సరాలకు ఒక పంట పండేది. జలయజ్ఞం ద్వారానే ఈ పరిస్థితి ఆ ప్రాంతానికి కల్గిందనే వాస్తవాన్ని మనం గ్రహించాలి. నిజాలను నమ్మాలి. వాస్తవాలను అందరం ఒప్పుకోవాలి.

(అధికారపక్షం వైపు సభ్యుల నుంచి సభకు అంతరాయం)

పథకాన్ని ఎవరు తెచ్చారనేది ప్రామాణికం కాదు కానీ పథకాన్ని ఎవరు సఫలీకృతం చేశారనేదే ప్రధానం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నెహ్రూ గారు త్వరగా మీ ప్రసంగాన్ని ముగించండి. తదుపరి మాట్లాడటానికి శ్రీ గోవర్ధన్ రెడ్డి గారు తయారుగా ఉన్నారు.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, నిన్న సభలో ఒక బిల్లును మొట్టమొదట ప్రవేశపెట్టారు. ఆ బిల్లు మంచిదే. ఉద్యోగుల వయోపరిమితికి సంబంధించిన బిల్లును సభలో నిన్న అధికారపక్షం ప్రవేశపెట్టింది. ఆ బిల్లును సభలో ప్రవేశపెట్టేటప్పుడు నూతనంగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి నూతనంగా ఇంకా మంచి మెరుగైనటువంటి సాంప్రదాయాలను అలవర్చుకోవాల్సిన

అవసరముంది. కానీ అధికారపక్షం కనీసం బిల్లు ప్రతులను కూడా ప్రతిపక్షానికి గానీ, సభ ముందుకు గానీ సరఫరా చేయలేనటువంటి పరిస్థితిని మనం చూస్తున్నాం. బిల్లుకు సంబంధించి ఏం మాట్లాడాలో, ఏ రకంగా మాట్లాడాలో, అందులో ఏం జరుగుతుందనేది తెలియనటువంటి సందేహం ప్రతి సభ్యుడికి ఉంది. సభలో అయోమయ పరిస్థితి నెలకొంది. భవిష్యత్‌లో అటువంటి విధానం పునరావృతం కాకుండా, కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూడాల్సిన బాధ్యత గౌరవ సభాపతి గారి పైన ఉంది. ప్రత్యేకంగా ఆ విషయంలో మిమ్మల్ని మేం అభ్యర్థిస్తున్నాం.

అధ్యక్షా, ఆ బిల్లుకు సంబంధించి ఉద్యోగుల వయో పరిమితి పెంచడమనే నిర్ణయం సముచితమైనదే. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పకనే చెప్పారు. జీవన ప్రమాణం పెరిగింది, ఆయుష్ ప్రమాణం పెరిగింది, ఆ కారణంగా మనం మానవాళిని, మానవ శక్తిని ఉపయోగించుకోవాలనే విషయాన్ని వారు చెప్పడం జరిగింది. చాలా సంతోషం. మా నాయకులు కూడా బిల్లుకు సంబంధించి ఒక నిమిషం కూడా ఆలోచించకుండా, అంగీకరించి వెంటనే మద్దతు తెలియజేసినటువంటి పరిస్థితిని మనం చూశాం. అయితే నిరుద్యోగులకు సంబంధించిన సమస్యను కూడా బిల్లులో పొందుపర్చాల్సినటువంటి అవసరముంది. దయవుంచి బిల్లులో ఇప్పటికైనా సరే ఆ విషయమై సవరణ చేయాలని ఈ సభ ద్వారా అధికారపక్షాన్ని సవినయంగా విన్నవించుకుంటున్నాం.

అధ్యక్షా, ఉద్యోగులకు వయోపరిమితి పెంచినట్టుగానే ఉద్యోగాల నియామకంలో నిరుద్యోగులకు కూడా వయో పరిమితిని కచ్చితంగా రెండు సంవత్సరాలు పెంచే కార్యక్రమాన్ని బిల్లులో పొందుపర్చే విధంగా సవరణ చేయాలని అధికారపక్షాన్ని నేను సభాముఖంగా కోరుతున్నాను. ప్రజలిచ్చిన అవకాశాన్ని అధికారపక్షం సద్వినియోగపర్చుకోవాలనే విషయాన్ని జ్ఞాపకం చేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నిన్న మా నాయకుడు సభలో మాట్లాడింది ఒకటే. ఇక్కడ మన ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం మనం అవుననుకున్నా, కాదనుకున్నా సరే, చాలా భయానక పరిస్థితుల్లో ఉన్నారు. మన పరిస్థితేమిటనే సందేహం ప్రజానీకానికి ఉంది. కష్టాల్లో ఉన్నటువంటి ఏ వ్యక్తినైనా సరే, నాయకుడు గానీ, నాయకత్వ లక్షణాలు కల్గిన వ్యక్తులు గానీ, అటు ముఖ్యమంత్రి గారు గానీ, ఇటు ప్రతిపక్ష నాయకుడు గానీ, ఇక్కడ సభ నుంచి మాట్లాడిన ప్రతి మాట, ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి ఒక మనో ధైర్యాన్నిచ్చే పరిస్థితుల్లో ఉండాలి. ఆ ప్రయత్నాన్నే మా నాయకుడు

చేశాడు గానీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు రాకూడదనే దుర్బుద్ధితో మాట్లాడినటువంటి పరిస్థితి మాత్రం లేదనే విషయాన్ని ఈ సభకు తెలియపరుస్తున్నాను. మీకున్న అధికారాన్ని ఉపయోగించి అనుకున్న దానికంటే ఎక్కువ నిధులను కేంద్రం నుంచి సమకూర్చుకుని ఆంధ్ర రాష్ట్రాన్ని ఒక స్వర్ణాంధ్ర రాష్ట్రంగా, నవ్యాంధ్ర రాష్ట్రాంగా తయారు చేయచేయాల్సిందిపోయి, మీ డొల్లతనాన్ని, మీ అసమర్థతను ప్రదర్శించడం కోసం మా మీద నెపం నెట్టడానికి మాత్రం ప్రయత్నం చేయొద్దని చెప్పి సభాముఖంగా సవినయంగా మీకు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.గోవర్ధన్ రెడ్డి: అధ్యక్షా, మొట్టమొదటిగా మాట్లాడే అవకాశం కల్పించిన మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నూతన ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిగా ఏర్పడిన తొలి శాసనసభలో గవర్నర్ గారు ఉభయ సభలనుద్దేశించి చేసినటువంటి ప్రసంగం ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఒక దిశ, దశ నిర్దేశిస్తుందేమోనని అనుకున్నాం, ఆశించాం. కానీ ప్రభుత్వం చెప్పినటువంటి కొన్ని హామీలను పొందుపర్చి ఏదో మొక్కుబడిగా గవర్నర్ గారి ప్రసంగాన్ని చదివి వినిపించినట్టుగా మా అందరికీ అనిపించింది. ఇది చాలా బాధాకరమైనటువంటి విషయం. మొదట్లోనే రాష్ట్ర విభజన గురించి మాట్లాడటం జరిగింది. రాష్ట్ర విభజన నిర్ణయం బాధించింది, గాయపరిచింది, ఆ గాయాలు మానడానికి కాస్త సమయం పడుతుందని మొదట్లోనే గవర్నర్ గారు చదవడం జరిగింది. అసలు మాకర్థం కానటువంటిదేమిటంటే, గాయపర్చినటువంటి వ్యక్తులెవరు? గాయాలకు కారకులెవరు? ఎవరి వల్ల ఈరోజు ఈ రాష్ట్రం విభజింపబడిందనేటటువంటిది అందరూ ప్రధానంగా ఆలోచించాల్సింది.

(అధికారపక్షం వైపు సభ్యుల నుంచి సభకు అంతరాయం)

అధ్యక్షా, మీరు చెబుతున్నట్టుగానే కాంగ్రెస్ పార్టీనే రాష్ట్ర విభజనకు ప్రధాన సూత్రధారే. కానీ లోక్‌సభలో , రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ యు.పి.ఏ.ప్రభుత్వానికి 275 మంది సభ్యులు, 125 మంది సభ్యులు అవసరం. ఈ బిల్లు ఉభయ సభల ముందుకు వచ్చేటప్పటికి 200 మంది లోక్‌సభలో సభ్యులున్నారు, అందులో 21 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులే బిల్లుకు మేం మద్ధతునివ్వమని చెప్పారు. అంటే రమారమి 179 మంది లోక్‌సభలో బిల్లు వచ్చేరోజున సభ్యులుగా ఉన్నారు. రాజ్యసభలో ఆరోజున 67 మంది బిల్లుకు మద్ధతునిచ్చే సభ్యులున్నారు. కాబట్టి ఆరోజున ఎవరైతే మిగిలిన సభ్యుల సంఖ్యను పూర్తిచేసి రాష్ట్రాన్ని విభజన చేశారో, వాళ్లే ఈరోజు మీ ప్రక్కనే కూర్చోని ఇక్కడ రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వంలో భాగస్వామ్యులయ్యారు, మీరు వెళ్లి కేంద్రంలో ఉన్న ప్రభుత్వంలో భాగస్వామ్యులైనారు. మిమ్మల్ని గాయపర్చినటువంటి

వ్యక్తులెవరనేది ఆత్మపరిశీలన చేసుకోవల్సినటువంటి అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం గురించి, అదే విధంగా రాష్ట్రాభివృద్ధి, ఆరోగ్యం, విద్యాసంస్థలు, శిక్షణాసౌకర్యాలు, మౌలిక సదుపాయాలకల్పనతో క్రింది స్థాయి నుండి రాష్ట్రాన్ని నిర్మించుకురావల్సిన అవసరం ఏర్పడింది. కేంద్రీయ విశ్వ విద్యాలయాలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వంటి వాటికోసం కేంద్రప్రభుత్వ వద్దకు వెళ్లి ఉదారమైన సాయం అందించమని కోరతామని చెప్పడం జరిగింది. నిన్న మా నాయకులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు ఉపన్యాసంలోచెప్పినది ఏమనగా, ఈ రాష్ట్రంలో కొన్ని వనరులున్నాయిని చెప్పారు. వాటితోపాటు ప్రధానమంత్రి గారు చెప్పిన ఉపన్యాసంలో కానీ, లేదా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కానీ, పేర్కొనబడిన అనేక విషయాల్ని చెప్పడం జరిగింది.

గవర్నర్ గారి ప్రసంగంలో మనకున్న వనరులతోపాటు, కేంద్రప్రభుత్వం మనకు ఇస్తున్నామంటున్న ఒక ఐఐటి, ఒక ఎన్ఐటి, ఒక ఐబిఎం, ఒక ఐఏఎస్ఇఆర్, ఐఐఐటి, దానితోపాటు పెట్రోలియం మరియు వ్యవసాయ విశ్వవిధ్యాలయం, ట్రైబల్ విశ్వ విధ్యాలయం, ఎయిమ్స్ తరహా సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్, దుగ్గరాజుపట్నం వద్ద పోర్ట్, సైల్ తరఫున కడపలో ఒక కర్మాగారం నిర్మించే ప్రయత్నం, IOC గానీ HPCL ద్వారా ఒక పెట్రోలియం కాంప్లెక్స్, విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ఎయిర్ పోర్టులను అంతర్జాతీయ ప్రమాణాలకు పెంచడం, ఇండియన్ రైల్వేస్ నుండి ఒక రైల్వే జోన్ను ఏర్పాటు కాబోతున్నట్లు చెప్పడం జరిగింది.

దీనితోపాటు విజయవాడ, గుంటూరు, తెనాలి Metropolitan Urban Development Authority మెట్రోట్రైన్ సదుపాయం కల్పిస్తామన్నారు. వీటన్నింటికి సంబంధించి షెడ్యూల్ 13లో వాడిన పదజాలం కూడా " SHALL " అని వాడడం జరిగింది. మేము కోరేదేమనగా ఇప్పటికే మనకున్న వాటితోపాటు, మనకు కల్పిస్తామన్న సదుపాయాలతోపాటు, మనకుకావల్సిందేమిటో చేర్చి ఉంటే బాగుండేది అనేది ప్రధానమైన అంశం.

ఈ రోజు ప్రధానంగా రుణ మాఫీని గురించి ప్రస్తావించడం జరిగింది. రుణమాఫీ ప్రకటించే ముందు ఈనాడు దినపత్రిక లో, 2014 మార్చి 4వ తేది నాడు, మేము రుణమాఫీ ఇవ్వబోతున్నామని చెప్పడం జరిగింది. అందులో ప్రధానంగా ఈ నాటి ఆర్థిక మంత్రి శ్రీ

యనమల రామకృష్ణుడు గారు, కోటయ్య కమిటీ లో ఉన్న కుటుంబరావు గారు, సభ్యులుగా ఉన్నారు. ఇందులో చాలా మంది చెప్పిన మాటకు కట్టుబడ్డాం, చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తాం, అందుకు గాను ఐదు మొదటి సంతకాలు పెట్టాము అని చెప్పారు. సంతకాలు దేనిమీద పెట్టారు, అని అడుగుతున్నాను. రుణ మాఫీల ఫైలుపై చేశారా లేదా, మీరు రుణ మాఫీ అని చెప్పిన తరువాత షరతులు వర్తిస్తాయి అని రాసి ఉండి ఉంటే బహుశా, మేము ఈ రోజు మిమ్మల్ని ప్రశ్నించి ఉండేవాళ్లం కాదు. వ్యవసాయ రుణమాఫీ అన్నటు వంటి మీరు, ఒక జీవో విడుదల చేశారు. ఆ జీవో ఏవిధంగా ఉందో ఒక్కసారి ఈ సభముందు చదివి వినిపిస్తాను.

The State Government of Andhra Pradesh, desires to waive the agricultural crop loans given to the farmers, women self-help groups and handloom and power loom weavers.

అంటే దీని అర్థం డ్వాక్రా మహిళలకు, నేతకారులకు రుణాలు మాఫీ చేస్తామన్నారు. మీరు విడుదల చేసిన ఉత్తర్వుల్లో వ్యవసాయ పంట రుణాలు పొందిన రైతులకు, వ్యవసాయ పంట రుణాలు పొందిన డ్వాక్రా మహిళా గ్రూప్‌లకు, పంట రుణాలు పొందిన వ్యవసాయదార్లు మరియు నేతకార్లుకు, మరమగ్గాలపై ఆధారపడిన నేతకార్లకు రుణాలు మాఫీ చేస్తామనే అర్థం వచ్చే విధంగా ఈ జీవోను విడుదల చేయడం జరిగింది. మీరు డ్వాక్రా మహిళలు, రైతుల రుణమాఫీ తోపాటు, మరమగ్గాలు, చేనేత మగ్గాలు పై ఆధారపడిన వారికి రుణాలు మాఫీ చేస్తారా, లేకపోతే మీరు చెప్పిన జీవో ప్రకారం వ్యవసాయ రుణాలు ఏవైతే ఉన్నాయో ఆ రుణాల వరకు మాఫీ చేస్తారా అనేది మీరిచ్చిన జీవో అనుమానాన్ని కల్గిస్తుంది. కాబట్టి దీనిమీద స్పష్టమైన సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. మాకున్న అనుమానాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది.

ఈ ఉత్తర్వులోనే మూడు పాయింట్స్ కలవు.To formulate an appropriate proposal to implement the crop loan waiver and the waiver of loans to women self-help groups and also to examine the gold loans taken by women.

అంటే పంట రుణాలు పొందిన వ్యక్తులు లేదా బంగారంపై రుణం పొందిన మహిళలు అని చెప్పి పొందుపర్చడం జరిగింది కాబట్టి, మీరు చెప్పిన ఎన్నికల మెనిఫెస్టోలో వ్యవసాయ రుణాలు మాఫీ జరిగితే మాకు బాధ కలుగుతుందని అధికారపక్షానికి చెందిన కొందమంది సభ్యులు అంటున్నారు. వేము మీరనుకున్నట్లు బాధ పడటం లేదు. రుణమాఫీ జరిగితే

సంతోషించేటువంటి వ్యక్తుల్లో మేము మొదటి వారము. అయితే మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా రుణమాఫీలో ఎటువంటి అవాంతరాలు దొర్లకుండా మీరు చెప్పిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేయాల్సిన మొత్తాలు రూ.86వేలు కోట్లు ఉన్నా, 84వేల కోట్లు ఉన్నా, ఎంతైతే అంత రుణమాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(అధికార పక్షం వైపు నుండి అంతరాయం )

దీనితోపాటు మీరు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగ బృతి కల్పిస్తామన్నారు. బాధాకరమైన విషయమేమంటే ఇంటికొక ఉద్యోగం అని చెప్పిన తరువాత, అందరం కలిసి ఉంటే ఒక ఉద్యోగంతో సరిపెట్టుకోవల్సి వస్తుంది కాబట్టి, విడిపోతే తలాఒక ఉద్యోగం వస్తుందని, విడిపోయిన ఉమ్మడి కుటుంబాలున్నాయి ఈనాడు ఉన్నాయి.

గ్రామాల్లోకి వెళ్తే, పాపం, నిరుద్యోగ భృతికి సంబంధించిన వ్యక్తులు, అయ్యా, చంద్రబాబునాయుడుగారు వచ్చారు, మరలా హైటెక్ పాలన వచ్చింది. గతంలో చెప్పినట్లుగా ఆ నిరుద్యోగ భృతికి సంబంధించిన నగదు బదిలీ కార్డులు తొందరగా ఇస్తే, నిరుద్యోగ భృతిని ఎప్పటి నుంచి డ్రా చేసుకోవాలో చెబితే మేం డ్రా చేసుకొంటాం, ఆయన అకౌంట్‌లో వేస్తున్నట్టు ఉంది, కార్డులు మాత్రం ఇంకా రాలేదనే బాధ నిరుద్యోగుల్లో కనపడుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : గోవర్ధన్‌రెడ్డిగారు మీరు ముగించండి.

శ్రీ కె. గోవర్ధన్‌రెడ్డిః నేను ప్రధానంగా రెండు విషయాలు చెబుతున్నాను. మీరు గాంధీజయంతి రోజునుంచి వికలాంగుల పెన్షన్‌ను రూ.500 నుంచి రూ.1500 లు చేస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్, 40 శాతం నుంచి 80 శాతం వరకు ఉంటే రు.1,000 లు అన్నారు. 80 శాతం దాటిన వాళ్లకి రూ.1500 లు పెన్షన్ అన్నారు. అసలు ఎక్కడా కూడా గవర్నరు గారి ప్రసంగంలో ముస్లిం, మైనార్టీల గురించి ఒక్క వ్యాక్య చేసిన దాఖలాలు లేవు అనే విషయాన్ని మీరు గుర్తుంచుకోవలసిన అంశం అని నేను తెలియజేస్తున్నాను. ప్రధానంగా రుణ మాఫీ విషయంలో కమిటీలు వేశారు. రేపు ఆ కమిటీల కాలపరిమితి అయిన తర్వాత, కొద్ది రోజులు ఆగండి, మేము కుబేరునికి అప్లికేషన్లు పెట్టారంటారేమో. మళ్లీ రిజక్ట్ అయిన తర్వాత లక్ష్మీదేవికి అప్పీల్‌కి పోయాం అంటారేమో? అటువంటివి ఏం కాకుండా వీలైనంత త్వరగా రుణమాఫీ చేసే విధంగా చర్యలు తీసుకోమని, ఒకవేళ అలా జరగకపోతే, రైతులు అయినా సరే మనల్ని క్షమిస్తారేమో గాని, భగవంతుడు మాత్రం మనల్ని క్షమించడని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః డా. సత్యనారాయణ గారు.

డా. ఎ.సత్యనారాయణః అధ్యక్షా, ఈనాడు గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో నాకు అవకాశమిచ్చినందుకు మీకు, ఈ అవకాశం కల్పించిన నా నియోజకవర్గ ప్రజలకు, నా పార్టీ, భారతీయ జనతా పార్టీకి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, గవర్నరుగారి ప్రసంగంలో సంక్షేమంతో పాటు, కొత్తగా ఏర్పడిన ఈ రాష్ట్రానికి అభివృద్ధి కోసం చేసిన సూచనలు, ఇవన్నీ గౌరవ ముఖ్యమంత్రిగారు అమలు చేస్తారన్న నమ్మకంతో, ఈ పరిస్థితిలో జీవన రేఖ అయిన పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ఇవాళ తీర్మానం చేయడం ఎంతో సంతోషకరం. ఈ పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి రెండు విషయాలను తమ ముందుకు తేవాలని అనుకొంటున్నాను. Two Decades గా Engineer-in-Chief, భారీ నీటిపారుదల శాఖా మంత్రిగారు తెలంగాణ ప్రాంతానికి చెందిన వాళ్లు. నికర జలాల కేటాయింపు విషయంలో కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొద్దిగా అన్యాయం జరిగే అవకాశం ఉంది. అది దృష్టిలో పెట్టుకుని, అప్రమత్తంగా ఉండి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన 1486 టి.ఎం.సి.లలో తెలంగాణకు 968 టి.ఎం.సి.లు, ఆంధ్రప్రదేశ్‌కు 518 టి.ఎం.సి.లగా వాళ్లు ప్రతిపాదనలు పంపినట్లుగా ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. దీనికి కారణం వారు చూపించినట్టు Evaporation losses గాని, ఒకే ఆయుకట్టును రెండు ప్రాజెక్టుల కింద చూపించి, 190 టి.ఎం.సి.లు అదనంగా వాళ్లు రాబట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు, భారీనీటిపారుదల శాఖామంత్రిగారు అప్రమత్తమై, దానిని నివారించవలసిందిగా కోరుతున్నాను.

రెండవ విషయం పవర్ షేరింగ్ గురించి. ఒక జలాశయం రెండు రాష్ట్రాలకు హద్దుగా ఉన్నప్పుడు మామూలుగా అయితే ఫిఫ్టీ, ఫిఫ్టీగా ఆ జలాశయం మీద గాని, ఉత్పత్తి అయ్యే కరెంటు రావలసి ఉంది. ఉదాహరణకు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 1200 మెగావాట్లురావలసి ఉండగా, 780 మెగావాట్లు అలాట్ చేయడం జరిగింది. 500 మెగావాట్ల వాటా ఇంకా వచ్చే అవకాశం ఉంది. దానిని కూడా పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చర్చించి, 500 మెగావాట్లు కూడా వచ్చే విధంగా చేయాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

మూడవ విషయం ఏమంటే కొత్తగా ఏర్పడిన ఈ రాష్ట్రం పదమూడు జిల్లాల్లో అధికార అభివృద్ధి వికేంద్రీకరణ పూర్తిగా జరిగి, ప్రతి జిల్లాకి అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని, కొన్ని రాష్ట్రాల్లో మనం చూస్తున్నట్లుగా సెక్రటేరియేట్‌లో ప్రిన్సిపల్ సెక్రటరీస్ మాత్రమే కాపిటల్‌లో ఉంటారు. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఒక టౌన్‌లో ఉంటుంది, డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఒక టౌన్‌లో

ఉంటుంది, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఒక టౌన్‌లో ఉంటుంది. ఆ విధమైన వికేంద్రీకరణ జరిగితే ప్రతీ జిల్లా వాసులకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా, మన ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందనే భావన కలిగించే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటారని అనుకొంటు న్నాను. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే విద్యా సంస్థలు, రీసోర్సు స్టేషన్స్ గాని ఏ ప్రాంతానికి అను వుగా ఉంటుందో ఆ ప్రాంతానికి కేటాయించే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు చర్యలు తీసు కొంటారని అనుకొంటున్నాను.

నాల్గవ విషయం ఏమంటే, మిత్రులు, గౌరవ శాసనసభ్యులు భారతీయ జనతాపార్టీ గురించి మాట్లాడుతూ, ఈ రాష్ట్ర విభజనకు మేం ఏ రోజూ కూడా అటు తెలంగాణ ప్రాంత ప్రజల్ని గాని, ఇటు సీమాంధ్ర ప్రాంత ప్రజల్ని గాని ఏవిధమైన మభ్య పెట్టలేదు. ఒకటే మాట చెప్పాం, ఇక్కడ తెలంగాణ ఇస్తామని చెప్పాం, ఆంధ్రలో కూడా అదే చెప్పాం. అయినా సరే మేం ఇవాళ గెలిచాం. ఏరోజు కూడా మేం అక్కడో మాట, ఇక్కడో మాట చెప్పలేదు.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది సభ్యులు మీరు కాదు, మీ ఫ్రెండ్స్ చెప్పారని అన్నారు)

అధ్యక్షా, రాష్ట్ర విభజన విషయంలో మొదటి నుంచీ తెలంగాణ నాయకులు గాని, ఆంధ్రా నాయకులు గాని, ఒకే మాట మీద నిలబడ్డం జరిగింది. ఈ తరుణంలోనే మా నాయకు డైన శ్రీ వెంకయ్యనాయుడు గారు రాజ్యసభలో యు.పి.ఎ. ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన పరి ణామంలో, అస్తవ్యస్తంగా చేస్తున్న తరుణంలో ఆంధ్రా వైపు గాని, తెలంగాణ విషయంలో గాని ఆయనే గొంతెత్తడం జరిగింది. అందుకనే ప్రజలు ఒక స్థిరమైన, సమర్థవంతమైన ప్రభుత్వం కేంద్రంలో, రాష్ట్రంలో రావాలని కోరుకున్నారు. ఫలితాలు కూడా ఆ విధంగానే రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న ఇబ్బందులను అధిగమించడానికి మనకు కేంద్రప్రభుత్వం పూర్తి సహాయస హకారాలను అందిస్తుందని కోరుకుంటూ, నాకు ఈ అవకాశమిచ్చిన అధ్యక్షా, మీ అందరికీ ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

**(సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)**

MR SPEAKER: Reply by the Hon'ble Chief Minister.

(వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు శ్రీమతి ఆర్.కె. రోజాగారు మైకు ఇవ్వమని కోరారు)

మిస్టర్ స్పీకర్ః మీ వాళ్లు ఇచ్చిన లిస్ట్‌లోనే మీ పేరు లేదు.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ఈరోజు మొదటిసారిగా, కొత్త రాష్ట్రం, అందులోనూ ఈ భవనాన్ని చూస్తే ఒకటి గుర్తొస్తుంది, ఎలాంటి పరిస్థితిలో మనం ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాగస్వాములం అయ్యామనేది. ఇందులో చాలామంది రెండు సార్లు, మూడు సార్లు ఎంపికయిన వారు ఉన్నారు. చాలామంది కొత్తగా కూడా ఎంపికయ్యారు. మొట్టమొదటిసారిగా ఎం.ఎల్.ఏ.లుగా ఎంపికైన మీ అందరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రెండవది - ఈరోజున మన రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంది, ఆ ఇబ్బందులను అధిగమించే శక్తి, సామర్థ్యం ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందన్న ఉద్దేశంతో, ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా, ప్రజలందరూ అన్నీ ఆలోచించిన తరువాత, ఎన్నో ఆశలు పెట్టుకొని, తెలుగుదేశం పార్టీ అయితేనే మాకు న్యాయం జరుగుతుందని భావించి, ప్రజలందరూ కలసి ఓటు వేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలందరికీ కూడా మొట్టమొదటి సారిగా ధన్యవాదాలు, అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఒకప్రక్క మన రాష్ట్రం కొత్త రాష్ట్రం. ఇంకొక ప్రక్క 2014లో మొన్ననే ఈ దేశానికి కూడా ఎన్నికలు జరిగాయి. ఈ రెండు విషయాల్లో ఇటీవల జరిగిన పరిణామాలను ఒకసారి సమీక్ష చేసుకోవాల్సిన అవసరముంది. అంతే కాకుండా, ఈరోజు మనందరి మధ్య ఒక అజెండా ఉంది. దాన్ని కూడా మనం ఆలోచించుకోవాల్సిన అవసరముంది. మొన్న జరిగిన 2014 ఎన్నికల్లో ప్రజలందరూ కలసి ఒక సంకేతాన్ని ఇచ్చారు. 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో దేశం పూర్తిగా నష్టపోయింది. వ్యవస్థలన్నీ కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. అంతేగాకుండా అవినీతి, అసమర్థత వల్ల దేశంలో ఉన్న ప్రజలందరూ కూడా చాలా ఇబ్బందులు పడ్డారు. ఒక ప్రక్క రూపాయి విలువ పడిపోవడం, మరొక ప్రక్క ఎక్కడికక్కడ కరప్షన్ వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, పెరుగుదల బాగా ఆగిపోయి, ఉద్యోగాలు కూడా రాకుండాపోవడం వంటి అనేక పరిణామాలకు దారితీసింది.

అవి చూసిన తరువాత ఈ ప్రజలు ఒకటే ఆలోచించారు. మళ్ళీ ఈ దేశంలో ఒక స్థిరమైన పాలన వస్తే తప్ప, ఒక సమర్థవంతమైన నాయకత్వం వస్తే తప్ప, మనకు మంచి జరగదు అనే ఉద్దేశంతో కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు ప్రజలందరూ ఒకటే విధంగా ఆలోచించారు. ఆ ఆలోచనా విధానమే ఈరోజు ఒక మార్పుకు కారణమై ఎన్.డి.ఏ. ప్రభుత్వాన్ని

తీసుకువచ్చింది. ఎన్.డి.ఏ. ప్రభుత్వం రావడమే కాదు, కాంగ్రెస్ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోయింది. అధ్యక్షా, దానికి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదంటే, ప్రజలు ఏ విధంగా రెస్పాండ్ అయ్యారనేందుకు ఇదొక ఉదాహరణ. అయితే ఎన్నికల్లో రాజకీయపార్టీలు రకరకాల హామీలిచ్చారు. రకరకాల ప్రకటనలు చేశారు. ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నాలు జరిగాయి. ఎవరు ఎన్ని చెప్పినా ప్రజల ఆలోచనల్లో.... చాలా స్పష్టంగా అక్కడుండే నాయకత్వం మీద నమ్మకం ఉండడం, అక్కడుండే పరిస్థితులకు అనుగుణంగా వాళ్ళు స్పందించడం జరిగింది. అది మన రాష్ట్రంలో కావచ్చు, దేశం అంతా కావచ్చు. ప్రక్కనున్న తమిళనాడు గానీ, ఒరిస్సా గానీ, వెస్ట్‌బెంగాల్ గానీ... అక్కడి ప్రజలు స్పందించిన విధానం చూస్తే, వారికి ఏ నాయకత్వం మీద నమ్మకముందో వారికే ఓట్లు వేసిన పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఒకసారి మనమంతా కూడా దేశ ఆర్థిక పరిస్థితిపై ఒకసారి సమీక్ష చేసుకోవాలి. రెండోది మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా సమీక్ష చేసుకోవాలి. విభజన జరిగిన తరువాత ఉన్న ఇబ్బందులను అందరం ఒకసారి సమీక్ష చేసుకోవాల్సిన అవసరముంది. మనం రకరకాలుగా మాట్లాడుకుంటాం. ఎవరెవరికి కావల్సింది వాళ్ళు ఆర్గ్యుమెంట్ చేస్తారు. దానిలో తప్పులేదు. కానీ వాస్తవం ఒకటే ఉంటుంది. ఫిగర్స్ గానీ, ఫ్యాక్ట్స్ గానీ ఒక్కటే ఉంటాయి తప్ప వాస్తవానికి వ్యతిరేకంగా ఉండవు. ఆ విషయం కూడా మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అయితే ఈ సందర్భంలో మనం ఒకసారి చూస్తే భారతదేశానికి మనకు అన్ని వనరులు ఉన్నాయి. ప్రపంచంలో ఏదేశానికి లేనటువంటి సహజవనరులున్నాయి, ఆర్థిక వనరులున్నాయి, మానవ వనరులున్నాయి. వాటిని సమగ్రంగా ఉపయోగించుకో గలిగితే పేదరిక నిర్మూలన గానీ, అదేవిధంగా మెరుగైన జీవన ప్రమాణాలు గానీ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. గవర్నర్ గారి ప్రసంగాన్ని ఒకసారి చూస్తే, అందులో ఈరోజు ఇబ్బందులున్నాయి అని చెప్పాం. అదేమాదిరిగా విభజన జరిగిన విధానం అభ్యంతరకరంగా ఉంది. చాలా ఇబ్బందులు సృష్టించింది. అది కూడా చెప్పాం. కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా భరోసా ఇచ్చిందో అందులో మెన్షన్ చేశాం. ఇవన్నీ అయిన తరువాత భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ఒక ఆదర్శ రాష్ట్రంగా ఎలా తయారవుతుందో, స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారుచేయడానికి ఎలాంటి వనరులున్నాయో, ఆ విషయం కూడా నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అంటే, గతం గురించి ఒక్కసారి మనం ఆలోచించుకోకపోతే, భవిష్యత్తుకు ప్రణాళికలు తయారుచేసుకోలేము. ఈరోజున్న కష్టపరిస్థితి ఒకసారి నెమరవేసుకోకపోతే, భవిష్యత్తును గురించి మనం ఆలోచించుకునే అవకాశం ఉండదు. ఇవన్నీ కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది.

అయితే అధ్యక్షా, ఎకనామిక్ రిఫార్మ్స్ రాకమునుపు, వచ్చిన తరువాత భారతదేశ పరిస్థితి ఒకసారి చూస్తే, రెండు వ్యత్యాసాలున్నాయి. ఎకనామిక్ రిఫార్మ్స్ రాకమునుపు దేశంలో

ఒకే ఒక రాజకీయ పార్టీ, కాంగ్రెస్ పార్టీ మోనోపోలి ఉంది. ఏకపక్ష పార్టీ పాలన. సుస్థిరమైన ప్రభుత్వం ఉంది. ఒకే పార్టీ ఉంది. అయితే అభివృద్ధి మాత్రం రెండు అంకెలు ఎప్పుడూ దాటలేదు. 2 శాతం, 3 శాతం హిందు గ్రోత్‌రేట్ అంటూ ప్రపంచం మొత్తం మనల్ని ఎగతాళి చేసే పరిస్థితి ఉంది. ఆనాటి ప్రధాని శ్రీ పి.వి.నరసింహారావు గారు. ఆయన ఆలోచించారు. ఆయన ఆలోచించిన విధానం చూస్తే, ఎకనామిక్ రిఫార్మ్స్ చేయాలని ఆయన ముందుకు పోలేదు. అప్పుడున్న పరిస్థితిలో ఆర్థిక సంస్కరణలకు పోతే తప్ప మనం పెట్రోల్, డీజిల్ కూడా ఇంపోర్టు చేసుకోలేకపోతున్నాం. బంగారం కూడా తాకట్టు పెట్టాం. ఇంకా తాకట్టు పెట్టడానికి ఏమీ లేదు. కాబట్టి, అవన్నీ ఆలోచించిన తరువాత ఆయన ఆర్థిక సంస్కరణలకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆర్థిక సంస్కరణలను అమలు చేశారు. ఒక్కసారి మనం ఆలోచిస్తే, ఆ తరువాత సుమారు 22 సంవత్సరాలపాటు కేంద్రంలో వివిధ ప్రభుత్వాలు వచ్చాయి. 1991వ సంవత్సరంలో శ్రీ పి.వి.నరసింహారావు గారిదీ మైనార్టీ ప్రభుత్వమే. తరువాత యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ వచ్చింది. అది సంకీర్ణ ప్రభుత్వం. తరువాత వచ్చిన ఎన్‌డిఏ గవర్నమెంట్, ఆ తరువాత వచ్చిన యు.పి.ఏ. గవర్నమెంట్ కూడా సంకీర్ణ ప్రభుత్వాలే. కానీ, గ్రోత్‌రేట్ మాత్రం పెరిగింది.

2004వ సంవత్సరం నాటికి ప్రపంచం మొత్తం భారతదేశ శక్తి సామర్థ్యాలను గుర్తించారు. ప్రపంచ దేశాలతో, అగ్రదేశాలతో మనం పోటీ పడతామనే అభిప్రాయానికి వచ్చాం. కానీ పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలన వల్ల ఈ దేశానికి ఏమి మంచి జరిగిందని అడుగుతున్నాను. ఎక్కడ చూసినా కుంభకోణాలు. ఈ హౌస్‌లో ఉండే అందరికీ అర్థం కావాలి. అందుకు నేను ఫిగర్స్ కూడా చెప్తాను. ఇంకొక విషయం అధ్యక్షా, 2004వ సంవత్సరం కంటే ముందు, ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారు. ఈరోజు ఉన్న గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రోడ్స్, ఆనాటి ప్రధాని శ్రీ వాజ్‌పేయ్ గారి వల్ల వచ్చాయి. టెలికమ్యూనికేషన్ సెక్టార్ కూడా ఆరోజు వచ్చిందే. గ్రామీణ ప్రాంతాల్లో పి.ఎం.ఆర్.వై. రోడ్లు వచ్చాయి. దీనిక్రింద ఇంటిగ్రేటెడ్ తారురోడ్లు వచ్చాయి. అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఆ సమయంలోనే జరిగాయి. ఆ ఫలితాలను యు.పి.ఏ.-1 ప్రభుత్వం అనుభవించింది. ఈవిషయం మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది.

2004వ సంవత్సరంలో భారతదేశంలో ఒక ఎకనామిక్ బూమ్ రావడం, ప్రపంచం మొత్తం ఎకానమీ బాగా బూస్ట్‌అప్ కావడం వంటివేమైతే జరిగాయో, వాటి ఫలితాలను తరువాత 5 సంవత్సరాలపాటు యు.పి.ఏ.-1 ప్రభుత్వం అనుభవించింది. కానీ, యు.పి.ఏ.-1లో చేసిన పాపాలు, అవినీతి, అసమర్థత వంటివన్నీ యు.పి.ఏ.-2 పాలన సమయంలో మన దేశానికి ఒక శాపంలా మారాయి. దేశం మొత్తం భ్రష్టుపట్టే పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, ఈ దేశంలో ఒకటి

కాదు, రెండు కాదు, ఎన్ని కుంభకోణాలు జరిగాయి? '2-జి స్పెక్ట్రమ్', 'కామన్ వెల్త్ గేమ్స్', 'కోల్' గేట్'.... ఇలా ఏది చూసినా, దేశంలో ఎక్కడ, ఏది పట్టుకున్నా, అదొక కుంభకోణంలా తయారైంది. దీనికి అదనంగా అసమర్థత పెరిగిపోయింది. వీటన్నిటివల్ల విపరీతమైనటువంటి సమస్యలు వచ్చే పరిస్థితి ఉంది. ఈరోజు మనం వీటి గురించి ఆలోచించుకోవాల్సి ఉంది.

అధ్యక్షా, పది సంవత్సరాల పాటు ప్రతి ఒక్క సామాన్య మానవుడూ బాధపడ్డాడు. ఇబ్బందుల పాలైయ్యాడు. సమస్యల సుడిగుండంలోకి పోయాడు. ధరలు 500 శాతం నుండి 1000 శాతం వరకు పెరిగాయి. ఈ దేశంలో ఎవ్వరికీ ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. పెట్రోల్, డీజీల్ అయితే 30, 35 సార్లు పెరిగింది. వంటగ్యాస్ పెరిగింది. ఎరువుల ధరలు 15 సార్లు పెరిగాయి. రైతులకు ఏమైనా న్యాయం జరిగిందా? అంటే ఎక్కడ కూడా న్యాయం జరిగిన పరిస్థితి లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ఈదేశ రైతాంగం పూర్తిగా చితికిపోయింది. ఎందరో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అప్పులపాలైన పరిస్థితి వచ్చింది. అందుకే మొన్న ఎన్నికల్లో ప్రజలందరూ కూడా ఒకేవిధంగా ఆలోచించి, ఒకటిగా స్పందించి, మళ్ళీ ఈ దేశంలో ఒక సుస్థిరమైన ప్రభుత్వం రావాలని, మేము ఎన్.డి.ఏ.లో భాగస్వాములమైనా కూడా బి.జె.పి.కి స్వంతంగా చాలా క్లియర్ మెజారిటీ వచ్చిందంటే... ఇది దేశ ప్రజలు ఆలోచించిన విధానమేనని మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది.

ఇక మన రాష్ట్ర విషయానికి వస్తే, చాలా కొద్దిమంది ఎమ్మెల్యేలలో నేను కూడా ఏడవసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. 1978-83 వరకు సభ్యుడిగా ఈ భవనంలో కూర్చున్నాను. మళ్ళీ 2014వ సంవత్సరంలో ఈ భవనంలోకి రావాల్సి వచ్చింది. 1978వ సంవత్సరంలో ఉన్న వారిలో ఇక్కడ శ్రీ కృష్ణమూర్తి గారు ఒక్కరే ఉన్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత ఇక్కడకు వచ్చామంటే రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయింది. గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్దుష్టమైన ఆలోచన చేశాను. శ్రీ పీ.వి.నరసింహారావు గారు ఆర్థిక సంస్కరణలు ప్రారంభించారు. వాటిని అందిపుచ్చుకొని దేశంలోనే మొట్టమొదటిసారిగా విజన్ డాక్యుమెంట్ తయారుచేశాం. మేము విజన్ 2020 అంటే చాలా మంది 420 అంటూ విమర్శించారు. ఇప్పుడు వారే 420లుగా మారిపోయారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

అప్పట్లో ప్రపంచం మొత్తాన్ని అధ్యయనం చేసి, స్పష్టమైన వైఖరితో ఉన్నాం. నేను కూడా ఎకనామిక్స్ విద్యార్థిని. కొందరు అడ్వైజర్స్‌ను పెట్టుకుంటారు, నాకు ఆ అవసరం లేదు, ఎవరైనా నాకు అసిస్ట్ చేస్తారు. What is the economy...అని నాకు తెలుసు. మనకు ఏయే

వనరులున్నాయి, ప్రపంచమంతా ఏ విధంగా ముందుకు వెళుతుందో అధ్యయనం చేశాను. నేను మెకంజీ కంపెనీ పెట్టి, రాబోయే 20 సంవత్సరాలలో ఈ రాష్ట్రం ఏ విధంగా ఉండాలో.. దానికి ఒక విజన్ తయారుచేశాం. ఆ విజన్‌లో 9-10 శాతం గ్రోత్ రేట్ వస్తుందని, ఆ రోజులలో దేశంలో ఇంత శాతం అభివృద్ధి వస్తుందని ఊహించినవారిలో నేనే మొదటి వ్యక్తిని. ఆదాయం 9 రెట్లు పెరుగుతుందన్నాను. లక్ష కోట్ల బడ్జెట్ పెడతామంటే, ఎగతాళి చేసినవారు ముఖ్యమంత్రులై ఏమి చేశారో అందరికీ తెలుసు. రెండు కోట్ల ఉద్యోగాలు వస్తాయని ఆ రోజు విజన్‌లో చెప్పాను. అగ్రికల్చర్ 6 శాతం, పరిశ్రమలు 11 శాతం, సర్వీసెస్ 12 శాతం పెరుగుతుందని, మొత్తం సర్వీసెస్ కాంట్రిబ్యూషన్ జీఎస్‌డీపీలో 60 శాతం ఉంటుందని ఆ రోజే చెప్పాను. హెల్త్ ఇండికేటర్‌లో 1000 మంది చిన్నపిల్లల్లో  మరణాలను 10కి తగ్గించేలా కార్యక్రమాలు చేపట్టాం. ఇలా చేయడం వలన కొన్ని ఫలితాలు వచ్చాయి.

ప్రభుత్వ డేటా నా దగ్గర ఉంది. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారిగా డేటా చూస్తే 1960-71లో జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు 7 శాతం అయితే మనది 2.11 శాతం, 1970-81లో జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు 5.01 శాతం అయితే మనది 3.02 శాతం, 1980-91లో జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు 7.1 శాతం అయితే మన రాష్ట్రంలో 5.21 శాతం, 1990-2001లో జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు  5.2 శాతం అయితే మనది 5.42 శాతం. 40 సంవత్సరాల తరువాత జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు కంటే మొదటిసారిగా మన గ్రోత్ రేట్ తెలుగుదేశం పార్టీ హయాంలో పెరిగింది.  ఇవి నేను ఇచ్చిన లెక్కలు కాదు, లైబ్రరీకి పోతే సభ్యులు చదువుకోవచ్చు. మీ అడ్వైజర్స్‌కు చెబితే వారి తప్పులు సరి చేసుకుంటారు.

నేను 1995వ సంవత్సరంలో ముఖ్యమంత్రిని అయ్యాను. అప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రజలకు తెలియాలని పలు శ్వేతపత్రాలు విడుదల చేశాను. కొన్ని నిర్ణయాలతో ముందుకు వెళ్ళాం. 3 నెలల్లో జీతాలు ఇవ్వడానికి, వెల్ఫేర్, అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టి, ప్రపంచం మొత్తం అధ్యయనం చేసి, ఏమేమి చేయాలో ఆలోచించి హైదరాబాదుని ప్రపంచ పటంలో పెట్టాం. హైదరాబాదులో ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్, సైబరాబాదు, ఐటీ ప్రాధాన్యత, బయో టెక్నాలజీ పార్క్‌లను అభివృద్ధి చేశాం. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి వల్ల హైదరాబాదుకు ఆదాయం పెరిగి ఆర్థికస్థితి మెరుగుపడిందని చాలా స్పష్టంగా శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు.  అప్పట్లో మాములు రోడ్లు ఉంటే వాటిని 4, 6 లేన్ రోడ్లుగా విస్తరించి టెలీ కమ్యూనికేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చాం. ఆ రోజు అన్నీ చేశాము కనుక,  9 సంవత్సరాలు చేసిన అభివృద్ధి వల్ల, దేశంలో ఉండే పరిస్థితుల వల్ల, ఎకానమీ బాగా పెరిగింది.

ఒకసారి డేటాను గమనిస్తే 2000-01లో మొదటిసారిగా ఆల్ ఇండియా లెవెల్ గ్రోత్ రేట్ 4.1 శాతం అయితే మనది 8.16 శాతం. జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు కంటే ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ క్రాస్ అయ్యింది. అంతకు ముందు మూడు దశాబ్దాలు జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు తక్కువగా ఉంటే మొదటిసారిగా మనం ముందుకు వెళ్లాం. 2003-04 జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు 7.97 శాతం అయితే మనది 9.35 శాతం, 2004-05 జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు 7 శాతం అయితే మనది 8.15 శాతం. 2008-09వ సంవత్సరం నుంచి మరలా చతికిలపడింది. ఎకానమీలో మనం పెట్టుబడులు పెట్టడం, పాలసీలు తీసుకోవడం, మంచి పరిపాలన వల్ల చేసిన పని కొన్ని రోజులుంటుంది. రాత్రికి రాత్రే అభివృద్ధి చేయడానికి నా దగ్గర మంత్రదండం లేదు కానీ నమ్మకం ఉంది. రాబోయే 5 సంవత్సరాలలో పరిపాలనను గాడిలో పెడతాం, సమస్యల పరిష్కారం చేస్తాం, ఆ దక్షత, అనుభవం, చేసిన చరిత్ర మాకు ఉంది. అంతకే ప్రజలు మాకు ఓటు వేశారు. వీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) చెప్పిన మాటలకు ఇంకో విధంగా ఉండేది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

2009-10 జాతీయ స్థాయిలో అభివృద్ధి రేటు 8.59 శాతం అయితే మన రాష్ట్రంలో 4.53 శాతం. 2011-12వ సంవత్సరంలో తగ్గుముఖం పట్టింది. ఎప్పుడైతే జీఎస్‌డీపీ తగ్గిపోయిందో, తలసరి ఆదాయం చూస్తే ఎందుకు పెరిగిందో అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇక్కడ రెండు మార్గాలున్నాయి. ఒకటి ఆదాయం పెరగడం, తలసరి ఆదాయం పెరగడానికి జనాభా నియంత్రణ. ఆ రోజు నేను జనాభా నియంత్రణను ఒక ప్రమాణాలను నిర్దేశించాం. దీనిపై ఎకనమిస్టులు నాకొక మాట చెప్పారు. మీరు జనాభాను నియంత్రణ చేయాలనుకుంటున్నా సాధ్యం కాదని, మొదటగా ఆడవారిలో అక్షరాస్యత పెరగాలి, మొత్తం అక్షరాస్యత పెరగాలి, పేదరిక నిర్మూలన జరిగినపుడు ప్రజల్లో చైతన్యం వస్తేనే జనాభా నియంత్రణ అవుతుందన్నారు. అన్ని విషయాలు ఒకేసారి తీసుకుంటాం, మోటివేషన్ ద్వారా తగ్గిస్తామని ముందుకు వెళ్లాం. దాని పర్యావసానాన్ని గమనిస్తే 1961 birth rate during the decade, growth rate over the previous census చూసుకుంటే 15.65, 1971 లో 20.90, 1981లో 23.10, 1991లో 24.20, మొట్టమొదటగా 2001వ సంవత్సరంలో 14.59కి తీసుకొచ్చాం.

అదే 2011వ సంవత్సరానికి 9.1కి వచ్చింది. అంటే ఇక్కడ గుర్తుపెట్టుకోవాల్సిందేమిటంటే ఒకవైపు బర్త్ రేట్ మరో వైపు డెత్ రేట్. డెత్ రేట్ తక్కువుండి

బర్త్ రేట్ ఎక్కువుంటే జనాభా పెరిగి ఇబ్బందులొస్తాయి. అదే విధంగా బర్త్‌రేట్ మరీ తగ్గించినా డెత్ రేట్ కూడా ఎక్కువుంటే జనాభా ఇబ్బందొస్తుంది. కాబట్టి బ్యాలెన్స్ చేయాల్సిన అవసరముంది. ఈరోజు ఆల్‌మోస్ట్ ఆల్ ఒక శాతం గ్రోత్ రేట్ ఉంది. అంటే మనం గుర్తుపెట్టుకోవాల్సింది ఏమిటంటే 2001వ సంవత్సరంలో 22.90 శాతం బర్త్ రేటుంటే 8.50 శాతం డెత్ రేటుంది. ఈ రెండింటి మధ్య వ్యత్యాసం 1.60 శాతం గ్రోత్ రేటుంటే ఇప్పుడది ఒక శాతానికి తగ్గే పరిస్థితికి వచ్చింది. అంటే భవిష్యత్తులో ఆల్ మోస్ట్ ఆల్ రీప్లేస్‌మెంట్ లెవెల్‌కు మనం వెళ్తున్నాం. ఈ వ్యత్యాసం ప్రకారం 1960-1970 ఒకటి. మీరు ఈరోజున గమనిస్తే ఆల్ ఇండియా 1.23 శాతం. Average annual growth per capita income చూస్తే, ఆంధ్రప్రదేశ్ పాయింట్ 26 శాతం. 1970-1981వ సంవత్సరాల్లో 1.20 శాతం All India అయితే మనది పాయింట్ 94 శాతం. 1980-1991 మధ్య సంవత్సరాల్లో All India 3.24 ఉండగా మనది 3.04 శాతం. 1990-2001 All India level 3.98 శాతం ఉంటే మనది 4.01 శాతం ఉంది. మళ్లీ ఎప్పుడు క్రాస్ అయిందంటే తెలుగు దేశం పార్టీ హయాంలో ఒకవైపు రాష్ట్రాభివృద్ధి జరగ్గా మరో వైపు పాపులేషన్ స్టెబిలైజ్ చేశాం. అప్పటి నుంచే మళ్లీ per capita income పెరిగింది. అదేవిధంగా 2000-2001వ సంవత్సరం కాకుండా ఇంకా కొంచెం ముందుకు వెళ్లినట్లైతే 1.84 all India అయితే మనది 7.19 శాతంగా నమోదైంది. తరువాత వరుస సంవత్సరాల్లో మీరు చూసినట్లైతే 2003-2004వ సంవత్సరంలో 12.**85 శాతం మనదుండగా 10.52 శాతం all Indiaలో నమోదైంది. 2004-2005వ సంవత్సరంలో అదే విధంగా 2005-2006వ సంవత్సరంలో మనది 12.71 శాతం ఉండగా all India level 12.38%.** ఇటీవలి కాలంలో మళ్లీ కొద్దిగా తగ్గే పరిస్థితి వస్తోంది because of the Growth Rate. Otherwise, stable గా per capita income లో మన రాష్ట్రం ముందుంది. అదేవిధంగా per capita income లో చూసినట్లైతే 10th Five Year Plan లో i.e. 1987-1990 మధ్య సంవత్సరాల్లో All India level రూ. 3,621.00 కోట్లు per capita income ఉండగా మనది రూ.3,455.00 కోట్లు తక్కువ. అదేవిధంగా 10th Finance Commission నందు 1999-2002వ సంవత్సరం మధ్యకాలంలో మొదటిసారి రూ.16,978.00 కోట్లు All India level ఐతే మనది రూ.18,869.00 కోట్లు. ఇప్పుడు జరిగేది 13th Finance Commission, 2004-2007వ సంవత్సరం మధ్య కాలంలో చూసినట్లైతే రూ.30,902.00 కోట్లు All India level ఉండగా మనది రూ.30,561.00 కోట్లు. అంటే ఇక్కడ ఒక చిన్న విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి. ఏమిటంటే తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి వల్ల all India above average level కి రాష్ట్రాన్ని తీసుకెళ్లాం. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మళ్లీ తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. దేశం మొత్తం per capita income దెబ్బతినింది. తద్వారా మనం కూడా విపరీతంగా దెబ్బతినేపరిస్థితికొచ్చాం. 1999-2002వ సంవత్సర మధ్య కాలంలో మన per capita income

previous all India average కంటే 11% ఎక్కువుంటే 2004-2007వ సంవత్సరాల్లో వాళ్లకంటే తక్కువ వచ్చే పరిస్థితి వచ్చింది. ఈ అంకెలే కాదు ఈరోజున అప్పు గురించి మాట్లాడారు. 1995-96వ సంవత్సరంలో నేను ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించాను. ఆనాటికి రూ.19,000.00 కోట్లు అప్పు ఉంది. 2003-2004వ సంవత్సరం నాటికి రూ.58,770.00 కోట్లు అప్పైంది. అంటే రూ. 39,000.00 కోట్లు పెరిగింది. 2013-2014వ సంవత్సరానికి రూ.1,73,849.00 కోట్లు అంటే దగ్గరదగ్గర రూ. 1,07,456.00 కోట్లు అప్పుగా తీసుకొచ్చారు. అంటే ఎక్కడికి మనం పోతున్నాం? అదే విధంగా per capita అప్పు 2003-2004లో రూ. 8,517.00 కోట్లుంటే 2011-12లో రూ.20,549.00 కోట్లు. More than double. రెండున్నర రెట్లు per capita అప్పును పెంచేశారు. అంటే మీరు ఈ డబ్బును ఏం చేశారు? ఏమైనా ఉపయోగించారా? ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా? ఎక్కడైనా నిరుద్యోగులకు ఉపాధి కల్పించారా? ప్రజల కష్టాలు తీరాయా? సంక్షేమ పథకాలకు వినియోగించారా? ఎటువంటి అభివృద్ధి జరగలేదు. ఎక్కడికక్కడ దుర్వినియోగం జరిగింది. వీళ్ల అసమర్ధులు కావడం వల్ల మనకు ఇబ్బందులొచ్చాయి. అందుకు మరో రెండు, మూడు ఉదాహరణలు చెబుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర తలసరి ఆదాయం పెరిగిందని చెప్పారు. పెరిగింది వాస్తవమే. పెంచారు. కానీ ఇష్ట ప్రకారం పెంచారు. ట్యాక్సేషన్ విషయానికొస్తే G.S.D.P. ratioలో 2004-2005లో 7.72%. అదే 2007-08కి G.S.D.P. ratio is 9.21%. అంటే 1.49% taxation పెంచేశారు. ప్రతి ఒకరి మీద పన్నులేశారు. అంటే లిక్కర్ దగ్గర్నుంచి, వ్యాట్ దగ్గర్నుంచి, మోటారు వెహికల్ ట్యాక్సేషన్ దగ్గర్నుంచి, రిజిస్ట్రేషన్ దగ్గర్నుంచి విపరీతంగా మీరు పెంచేశారు. ఒకవైపు అప్పు తీసుకువచ్చారు. ఒకవైపు పన్నులు పెంచారు మరోవైపు అభివృద్ధి ఆగిపోగా ఇంకో వైపు వీళ్లు పెట్టిన డబ్బులు కూడా జి.యస్.డి.పి.కి ఏమాత్రం ఉపయోగపడలేదు. చాలా ప్రభుత్వాలు మారాయి. మీరు ఒక ఓనర్‌షిప్‌తీసుకున్నారు. పది సంవత్సరాలు మా ప్రభుత్వమే, మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అనే విధంగా మీరు ఓనర్‌షిప్ తీసుకున్నారు కాబట్టి అవన్నీ మీకు చెప్పాల్సిన అవసరమొస్తోంది.

( వైఎస్ఆర్‌సీపీ సభ్యుల వైపు నుంచి అంతరాయం)

నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. క్లారిఫికేషన్‌లో మళ్లీ అందరికీ గౌరవ సభాపతి గారు అవకాశం ఇస్తారు. అందరితో మాట్లాడించండి. నేను సభలో ఎవరి గురించి మాట్లాడటం లేదు. I am talking only on issues. I am not interested in other things. బడ్జెట్ విషయానికొస్తే.........

(ప్రతిపక్ష సభ్యుల వైపు నుంచి అంతరాయం)

ఇది కరెక్టు పద్ధతి కాదు. I am not yielding. ఇంకానేను ఎవరినీ విమర్శించలేదు.

మిస్టర్ స్పీకర్: దయచేసి అంతరాయం కల్గించకండి. Please co-operate. Please allow the Leader of the House to speak.

(ఇరువైపుల సభ్యులు వారి స్థానాల్లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. సభ సజావుగా జరగడానికి సహకరించండి. మీరు అవసరమైతే క్లారిఫికేషన్ సమయంలో ఏదైనా అడగొచ్చు. దయచేసి కూర్చోండి. Let him complete the speech.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. ఎవరూ ఛైర్‌ను డిక్టేట్ చేయరు. మీరు చేయలేరు, నేను చేయలేను. సభాపతి గారికున్న అధికారాలను వారు ఉపయోగించుకుంటారు. లీడర్ ఆఫ్ ది హౌస్‌గా నేను డిక్టేట్ చేయలేను. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోండి. స్పీకర్ స్పీకరే. స్పీకర్ గారికి అందరం గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉంది. దయచేసి కూర్చోండి.

MR.SPEAKER: Let the Leader of the House to continue his speech. Please co-operate. Please sit down. Please be seated.

We have allowed your Leader to complete his speech. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

You will have an opportunity for clarification. Please be seated. At the end of his speech, I will give you an opportunity for clarification. గౌరవ ప్రతిపక్షనాయకుడు కోరినప్పుడల్లా నేను మాట్లాడే అవకాశం ఇచ్చారు. దయచేసి ఒకసారి గమనించండి. When the Leader of the House is speaking, don't interrupt. Please be seated. Please co-operate. I request the Leader of the Opposition to call back your Members. Please co-operate. క్లారిఫికేషన్‌లో ఏమైనా అడగడానికి అవకాశం ఉంది. Please take your seats and be seated. Now, what is the problem? You don't want the Leader of the House to speak?

MR.SPEAKER: What is the problem? You don't want the Chief Minister to continue his speech? దయచేసి మీరు కూర్చోండి.

(అభియోగానికి సమాధానం ఇవ్వాలి కదా అని శ్రీ పి.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు)

ప్రభుత్వం చెప్పిన తరవాత మీకు అవకాశం వస్తుంది. No interruptions please. You have to co-operate with the Chair.

శ్రీ కె.శ్రీధర్ రెడ్డి (మైక్ లేకుండా) సాక్షాత్తూ, ప్రతిపక్ష నాయకుడు నిన్న మాట్లాడుతున్నప్పుడు అటుపక్క నుంచి చేయి ఎత్తితే అవకాశమిచ్చారు.

MR.SPEAKER: When the Minister for Finance and Legislative Affairs wanted to speak, I permitted him. దయచేసి కూర్చోండి.

శ్రీ కె.శ్రీధర్ రెడ్డి (మైక్ లేకుండా): సభా నాయకుడైనా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన అడిగినపుడు అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత మన మీద ఉంది.

(అంతరాయం)

MR.SPEAKER: Please listen to me. The Leader of the Opposition will get an opportunity only after the Leader of the House. Let the Chief Minister continue. దయచేసి కూర్చోండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ (మైక్ లేకుండా) : ప్రత్యక్షంగా సభానాయకుడు మా మీద అభియోగం చేశారు. రాసుకొని తరవాత చెప్పడం కాదు. కచ్చితంగా మేం అడగాలి, ఆయన క్లారిఫై చేయాలి.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ, మీ సభ్యులను కూర్చోమనండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ (మైక్ లేకుండా) : ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేయాలి.

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఎవరినీ విమర్శించలేదు, ఎవరి గురించీ మాట్లాడలేదు. ముఖ్యమంత్రి గారు తల్లి కాంగ్రెస్ గురించి

మాట్లాడారు. తల్లి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన కార్యక్రమాల గురించి చెబితే పిల్ల కాంగ్రెస్‌కు అంత బాధ ఎందుకు? వారికి అవకాశం ఇస్తే ఇవ్వండి, క్లారిఫికేషన్ అడుగుతారు. తల్లి కాంగ్రెస్‌ను అంటే పిల్ల కాంగ్రెస్‌కు ఇంత బాధ ఎందుకు?

MR.SPEAKER (Addressing YSRCP Members): You have to discipline yourself. Please be seated. After the Chief Minister completes his speech, you will get an opportunity to seek clarifications. దయచేసి కూర్చోండి. ముందు మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. This is not the way.

(INTERRUPTIONS)

మీ నాయకుడు మాట్లాడాలనుకుంటున్నారు. మీరు కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, క్లారిఫికేషన్ అడిగే సమయంలో తప్పకుండా చెబుతాం. కానీ అబద్ధాలు చెప్పేటపుడు మాత్రం .. తప్పనిసరిగా మాకు అవకాశమివ్వాలి.

(అధికారపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

**MR.SPEAKER: The word is unparliamentary and it will not go on record. Such comments will not form part of the proceedings.**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః సత్యదూరమైన మాటలు మాత్రం మాట్లాడవద్దని సవినయంగా వేడుకుంటున్నాను. లేదంటే ప్రతిసారీ క్లారిఫికేషన్స్ అడుగుతాం.

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రి గారూ.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను చెప్పిన పారామీటర్లు మాత్రమే కాదు. ఇంకా కొన్నింటిని ముఖ్యంగా జిఎస్‌డిపి చూస్తే మామూలుగా ఖర్చు పెట్టేటప్పుడు బడ్జెట్‌లో ఎంత కేటాయించామో చూసి ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. ఆ లెక్కలు చూస్తే 1999-2000లో 23శాతం ఉంటే, 2005-06లో 21శాతానికి, 2010-11లో 19.4 శాతానికి పడిపోయింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 1999-2004 కాలంలో 23.03శాతం ఉంటే వారి పది సంవత్సరాలలో సగటున 11.3శాతానికి పడిపోయింది. అంటే ఏ విధంగా మిస్‌మేనేజ్‌మెంట్ చేశారో, ఖర్చు చేశారో తెలుస్తుంది.

రెండోది అక్షరాస్యత. తెలుగుదేశం పార్టీ హయాంలో 1991జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత 44.1 శాతం ఉంటే దానిని పెంచి 60.47 శాతానికి చేర్చాం. భారతదేశంలో ఎక్కడా లేనంత అత్యధిక అక్షరాస్యత ఆంధ్రప్రదేశ్‌లోనే సాధించాం. ఆ రోజు మరలా చదువుకుందా, బడికి పోదాం అనుకున్న వారందరికీ విద్య నేర్పించాం. పొలాలలో, షాపులలో పనిచేసుకొనే బాల కార్మికులందరినీ తీసుకొచ్చి పాఠశాలల్లో చేర్పించాం. బ్రిడ్జి స్కూల్స్, నైట్ స్కూల్స్ నిర్వహించడం, డ్వాక్రా సంఘాలకు అక్షరాస్యత పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహించి వారిని అక్షరాస్యులుగా చేశాం. అందులో భాగంగానే అక్షరాస్యత పెరిగింది. అక్షరాస్యత పెంచడం కోసం చదువుల పండుగ పెట్టడం, అక్షరాస్యత పెంచడానికి విద్యా కమిటీలు పెట్టడం, పాఠశాలలు ప్రారంభప అవుతున్నాయంటేనే పండుగ వాతావరణం తీసుకొచ్చాం. ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జి స్టేట్‌గా చేయాలని కార్యక్రమాలు చేపట్టాం. ఆ పర్యవసానంగానే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యా రంగంలో చూస్తే ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు మా కాలంలోనే ఎక్కువగా వచ్చాయి తప్ప తరవాత రాలేదు. మన పిల్లలు ఆలిండియా స్థాయిలో మంచి ఫలితాలు సాధించారు. ఇటీవల వచ్చిన ఐఐటి ప్రవేశ ఫలితాలలో మొదటి వంద ర్యాంకులలో 44 ర్యాంకులు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు వచ్చాయి. వారిలో 25 మంది తెలంగాణకు, 19 మంది సీమాంధ్రకు చెందిన విద్యార్థులున్నారు. ఐఐటిలలో మొత్తం 9000 సీట్లు ఉంటే అందులో 2500 సీట్లు మన రాష్ట్రానికి విద్యార్థులకు వచ్చాయి. భారతదేశంలోని అన్ని ముఖ్యమైన ఐఐటిలలో మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు సీట్లు దొరకుతున్నాయి.

2004లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరవాత పది సంవత్సరాలలో 60 నుంచి 67 శాతానికి అక్షరాస్యత పెరిగింది. కేవలం 6.5శాతం మాత్రమే అక్షరాస్యత పెరిగింది. జాతీయ స్థాయిలో అక్షరాస్యత పెంపులో మన రాష్ట్రం బాగా వెనుకబడింది. అదే విధంగా జాబు కావాలంటే బాబు రావాలి అని గ్రామాలు, పట్టణాలలోని ప్రజలు అనుకుంటున్నారు. గతంలో మేం చెప్పింది చేసి చూపించాం కాబట్టే మరలా చూపించబోతున్నాం.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీకు అసూయ ఎందుకు కలుగుతుందో నాకు అర్థం కావడంలేదు. మీకు అంత బాధ ఎందుకు? మా పార్టీకి, మా పార్టీ ప్రభుత్వానికి చరిత్ర ఉంది, చరిత్రను తిరగరాసి మా రికార్డును మేమే తిరగరాస్తాం. మీరు ఇక్కడ చేసింది ఏమిటి? 1998-2005 మధ్య కాలంలో 46.4లక్షల ఉద్యోగాలు ఉంటే అది 69లక్షలకు చేరింది. అంటే 22.6లక్షల ఉద్యోగాలు తెలుగుదేశం పార్టీ హయాంలో కల్పించాం. అందుకు మేం గర్వపడుతున్నాం. అదే మాదిరిగా 2005-13 మధ్య కాలంలో 72.7లక్షలకు పెరిగింది.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అన్నీ చెప్పవచ్చు. ఫిగర్స్ ఉన్నాయి. మీ పార్టీకి చెందిన ఆర్థికవేత్తలు మీకు చెప్పలేదా? మీరు మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మీరు నేర్చుకోవల్సింది చాలా ఉంది. బాగా అధ్యయనం చేయండి. అపుడు ఆలోచించుకోవచ్చు. ఊరికే కథలు చెప్పడం కాదు.

కాగితాలు ఎవరో ఇస్తే చూపించడం కాదు. హోమ్‌వర్క్ చేసుకుని రండి. వివరంగా మాట్లాడదాం. ఇంకా చాలా రోజులున్నాయి. ముందుంది ముసళ్ల పండగ. ఏమి బాధ పడనక్కరలేదు. ప్రపంచానికే నేను పాఠాలు చెప్పాను. మీదగ్గర నేను పాఠాలు నేర్చుకుంటానా? మీరు మొదటిసారి ఎంఎల్ఏ అయ్యారు. కాసేపు ఆలోచించండి. తొందరపడవద్దు. మేము కూడా తొందరపడటం లేదు. మీ సహకారం కూడా కావాలని కోరుకుంటున్నాను కానీ మాటిమాటికీ లేవడం ఏదో కాగితం పట్టుకుని ఏదో అయిపోయిందని చెబుతున్నారు. ఏమీ కాలేదు. చాలా సమయం ఉంది. ఓపిక పట్టండి.

2005 – 2013 సంవత్సరాల మధ్య అక్షరాస్యత 69 లక్షల నుంచి 75.7 లక్షలకు పెరిగింది. అంటే 9.70 లక్షలు పెంచగలిగారు. అయితే All India level లో Rural unemployment ratio 2004-05 లో 1000 మందికి 17 ఉంటే మన రాష్ట్రంలో 7 ఉంది. 2009–10 సంవత్సరానికొస్తే ఆల్ ఇండియా రేషియో 16 ఉంటే మన రాష్ట్రంలో మాత్రం 12కి పెరిగింది. మీకు పుస్తకాలిస్తారు, చదువుకోండి. 2004వ సంవత్సరంలో 14,43,979 ఉద్యోగాలుంటే 2012 సంవత్సరం నాటికి 12,76,054 కి తగ్గిపోయాయి. అంటే మొత్తం 8 సంవత్సరాలలో మీరు 1,67,935 ఉద్యోగాలు తీసేశారు. మీరు వస్తే ఉద్యోగాలొస్తాయని అంటారు. ఇవి గవర్నమెంటు లెక్కలు నా లెక్కలు కాదు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్, రోశయ్య కాంగ్రెస్, కిరణ్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్, మరలా తల్లి కాంగ్రెస్, ఇప్పుడు పిల్ల కాంగ్రెస్ అన్నీ ఉన్నాయి. నేనేమంటున్నానంటే చదువుకొని వచ్చి పాజిటివ్ విషయాలు ఉంటే అవి చెప్పుకుంటే సంతోషిస్తాం గానీ మీరు బయట ప్రైవేట్ ట్యూషన్ పెట్టుకున్నాం, ఏదో చెప్పారు మేము అవన్నీ ఇక్కడ చెబుతామంటే, కరెక్ట్ కాదు.

అధ్యక్షా, నేను ఇప్పుడు ఎకానమీ గురించి చెప్పాను, అప్పులు చెప్పాను, జీఎస్‌డిపి చెప్పాను, పర్‌క్యాపిటా చెప్పాను, ఎంప్లాయ్‌మెంటు గురించి చెప్పాను, లిటరసీ గురించి

చెప్పాను, హెల్తు ఇండికేటర్స్ చెప్పాను, ఫ్యామిలీ ప్లానింగ్ చెప్పాను. ఆ రోజు మేము అధికారంలో వున్నప్పుడు వ్యవస్థలన్నీ ఒక పద్ధతి ప్రకారం ఇన్‌స్టిట్యూషన్స్‌ని బిల్డప్ చేసాం. Good Governance కోసం ముందుకు పోయాం. అదే మాదిరిగా ఆరోజు పెద్ద యెత్తున అన్ని డిపార్ట్‌మెంట్స్‌ను స్ట్రీమ్‌లైను చేసాం. సర్వీసులను రెవ్యూ చేశాం. నేను ఒక ఉదాహరణ చెబుతాను. పవర్ డిపార్ట్‌మెంటును తీసుకుంటే నేను 9 సంవత్సరాలు ప్రతీ రోజూ నిద్ర లేస్తూనే ఒక గంట పవర్ అంశం మీద రెవ్యూ చేసేవాణ్ణి. 1993-94 సంవత్సరాని కంటే ముందు హైదరాబాద్‌లో ఎండా కాలం వస్తే ఆంధ్రప్రదేశ్ నుంచి రైతాంగం రాలేదు గానీ నల్గొండ, మహబూబ్ నగర్ నుంచి కొన్ని వందల మంది రైతులు వచ్చి ఇక్కడ ధర్నాలు చేసేవారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఒక వారమైనా దిక్కుండేది కాదు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. ఇవి చూసిన తరువాత ఇది కరెక్ట్ కాదనే ఉద్దేశంతో నేను మానిటర్ చేసిన తరువాత 2003-04 సంవత్సరానికి సర్‌ప్లస్ బడ్జెట్ సాధించాం. మిగులు కరెంటు సాధించాం.

శ్రీ భూమా నాగిరెడ్డి(మైకు లేకుండా)ః రైతుల మీద కేసులు పెట్టారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః దొంగల మీద కేసులు పెట్టాము గానీ మంచి వాళ్లెవరి మీదా కేసులు పెట్టలేదు. మేము మంచోళ్ల మీద కేసులు పెట్టం. దొంగలపైన కేసులుంటాయి. భవిష్యత్తులో కూడా ఉంటాయి. దొంగలపైన కేసులుంటాయి. మంచోళ్లకు మాత్రం మంచి చేస్తాను. నా పరిపాలనలో దొంగల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి, మంచోళ్లు గుండెల మీద చేయి వేసుకుని పడుకోవచ్చు. అదీ నా పరిపాలన.

(వైసీపీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు కాదు, ఎవరైతే దొంగలున్నారో వాళ్ల మీద కేసులు పెడతాం. రైతుల పైన మేము ఎప్పుడూ కేసులు పెట్టం. దొంగల మీద కేసులు పెడతాం.

(వైసీపీ సభ్యుల తమ స్థానాల ముందు నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీకు అవకాశం ఇస్తారు అప్పుడు మాట్లాడండి. నాకేమీ బాధ లేదు. గుమ్మడి కాయల దొంగంటే మీరెందుకు భుజాలు తడుముకుంటారు? అధ్యక్షా, ఎవరికైనా బాధ కలిగితే నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. కానీ నా ఉద్దేశం అది కాదు. ఖచ్చితంగా నేను ఒక మాట చెప్పాను. తప్పు చేసిన వాళ్ల పైన ప్రభుత్వం తప్పనిసరిగా యాక్షన్

తీసుకుంటుందని చెప్పాను తప్ప మిమ్మల్ని ఎవర్నీ బాధపెట్టడానికి కాదు. నేను వ్యక్తిగతంగా ఎవరి మీదా పోదలచుకోలేదు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వాలు 10 సంవత్సరాలు నిర్వహించిన విధానం వలన, ఈరోజు 18 శాతం పవర్‌కట్ ఉంది. అది కూడా మొన్నటి వరకూ ఎప్పుడు వస్తుందో, ఎవరికీ తెలియని పరిస్థితి. ఇప్పుడిప్పుడే దానిని ఏమి చేయాలో వర్కవుట్ చేస్తూ కొంత రెగ్యులేట్ చేసాము. ఇంకొంత సమయం పడుతుంది. మొత్తం ఒక పద్ధతి ప్రకారం కరెంటు ఇవ్వాలంటే సమయం పడుతుంది. నేను హామీ ఇచ్చాను. మరలా హామీ ఇస్తున్నాను. తప్పకుండా వ్యవసాయానికి 9 గంటల కరెంటు ఇస్తాము. 24 గంటలూ ఇండస్ట్రీలకు కరెంటు ఇస్తాము. తొందరలోనే ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము.

శ్రీ భూమా నాగిరెడ్డి(మైకు లేకుండా) : ఎప్పటి నుంచి ఇస్తారు?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: నేను ఎప్పటి నుంచి ఇస్తానో మీ కంటే ప్రజలకు బాగా తెలుసు. నా మీద ప్రజలకు నమ్మకం ఉంది. అంతా స్ట్రీమ్‌లైన్ అవుతోంది. మీరు ఊరికి వెళ్లే లోపలే చూస్తారు. ముందు కంటే కరెంటు ఇంప్రూవ్ అయిందో లేదో మీరందరూ వచ్చి నాకు చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: నాగిరెడ్డి గారూ, దయచేసి కూర్చోండి. No frequent interruptions please.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను రాష్ట్ర ప్రజానీకానికి ఉన్న పరిస్థితులను వివరించి అక్కడ నుంచి ఏ విధంగా ముందుకు పోవాలో చెప్పడం కోసమే ఈ ప్రయత్నం చేస్తున్నాను. ఈరోజు ఆల్ ఇండియా లెవల్లో పవర్ షార్టేజీ 4 శాతం ఉంటే దౌర్భాగ్యం మన దగ్గర 18 శాతం ఉంది. ఒకప్పుడు ఆల్ ఇండియా లెవల్లో పవర్ షార్టేజీ ఉంటే మన దగ్గర సర్‌ప్లస్ ఉండేది. డిస్కమ్స్ రేటింగు 2003-04 సంవత్సరంలో మొదటి స్థానంలో ఉంటే, ఇప్పుడు బీ గ్రేడ్‌కు వచ్చింది. కోల్డ్ స్టాక్ ఆరోజు 21 రోజులకు పెట్టుకుంటే ఈరోజు ఒక రోజు, రెండు రోజులకు వచ్చే పరిస్థితి వచ్చింది. విజయవాడ థర్మల్ స్టేషన్ గానీ, రాయలసీమ థర్మల్ స్టేషన్ గానీ, పిఎల్ఎఫ్ 86 శాతం ఉంది. కొత్తగూడెంలో కూడా80 శాతం పైనే ఉంది. ఆల్ ఇండియా లెవల్లో పిఎల్ఎఫ్ ఎన్‌టీపీసీ కంటే మెరుగ్గా ఆరోజు చేస్తే ఈరోజు 78 నుంచి 76 శాతానికి పడిపోయే పరిస్థితికి వచ్చింది.

మొత్తం మనం చూస్తే ఈ వ్యవస్థ మొత్తం కుప్పకూలిపోయే పరిస్థితి వచ్చింది. కరెంటు చార్జీలను విపరీతంగా పెంచారు. సర్వీసు మాత్రం ఇచ్చే పరిస్థితి లేకుండా అన్నీ ఇబ్బందులు వచ్చాయి. అయితే, ఈ రోజు వ్యవస్థలో ఉన్న పరిస్థితులను మీరు చూశారు. ఒక ప్రక్క ఆల్ ఇండియా లెవల్లో ఇబ్బందులు ఉన్నాయి. అందుకనే ఈరోజు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారు కొన్ని కఠినమైన నిర్ణయాలను తీసుకొని ముందుకుపోతున్నారు. నేను ఆయన్ను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. ఈ దేశంలో ప్రక్షాళన కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఆ ప్రక్షాళన కార్యక్రమం జరిగితే, నాకు ఏ మాత్రం అనుమానం లేదు, భారత దేశానికి అన్నీ రకాల వనరులున్నాయి. మానవ వనరులున్నాయి, సహజ వనరులున్నాయి. వీటిని సక్రమంగా మనం ఉపయోగించుకోగలిగితే భారతదేశం ప్రపంచంలోనే అగ్రదేశంగా తయారవుతుందనేది నా ప్రగాఢ ఆకాంక్ష, అది జరుగుతుంది, జరిగి తీరుతుంది. మన రాష్ట్రం విషయానికి వచ్చినప్పుడు, దేశమంతా ఒక ఇబ్బంది ఉంటే, మనకు రెండు ఇబ్బందులు ఉన్నాయి. ఆరోజు 10 సంవత్సరాల పరిపాలనలో దేశంలో ఏదైతే జరిగిందో దానికి రెట్టింపుగా మన రాష్ట్రంలో అవినీతి జరిగింది. విపరీతంగా దోపిడీ జరిగింది. వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. అసమర్థత అవినీతి దేశాన్ని రాష్ట్రాన్ని పట్టిపీడించాయి.

మీరందరు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఎన్.టి.రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన ఏకైక నాయకుడు. ఆ విషయంలో ఎవరికీ డిస్ప్యూట్ లేదు. ఆ తర్వాత నేనొచ్చిన తర్వాత నేను ఒక్కటే ఆలోచించాను. ఆత్మగౌరవమే కాదు ఆత్మ విశ్వాసంతో ముందుకు పోతే, ప్రపంచంలో ఏదైనా సాధిస్తామని ఆత్మ విశ్వాసాన్ని నేను పెంచి పోషించాను. దాని వల్ల మన వాళ్లు ప్రపంచమంతా వెళ్లారు. అయితే ఈరోజు మనం ఒక్కసారి ఆలోచించుకుంటే ఒక ప్రక్క ఇబ్బందులున్నాయి, ఇబ్బందులనే సుడిగుండంలో ఉన్నాము. ఈ సమయంలోనే కాంగ్రెస్ పార్టీకి దుర్బుద్ధి. వాళ్ల డివిజన్ చేయాలంటే ఎప్పుడైనా చేసుండొచ్చు. ఎన్నికల ముందు కరెక్టుగా నోటిఫికేషన్ వెలువడేదానికి ముందు చేశారు. వాళ్ల ఉద్దేశం ఏమిటంటే ముందు డివిజన్ చేస్తే ప్రజలు మర్చిపోతారు. మళ్లీ 'anti-incumbancy' వస్తుంది. ఎన్నికల ముందు దెబ్బతీస్తే వాళ్లకు రాజకీయ లబ్ధి చేకూరుతుందని, ఓట్ల కోసం, సీట్ల కోసం విభజన చేశారు. నేను ఎన్నోసార్లు చెప్పాను. దీంట్లో రకరకాల డ్రామాలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాటకాలన్నీ సోనియాగాంధీ ఆడిస్తే నాటకంలో పాత్రలను చాలా మంది పోషించారు. దాంట్లో ఎటువంటి సందేహం లేదు.

(అంతరాయం)

ఓవర్ యాక్షన్ లేకుండా ఉంటే బెటర్‌గా ఉంటుంది. ఓవర్ యాక్షన్ లేకుండా ఉంటే చాలా బాగుంటుంది. నేను చెప్పే వాస్తవాలను చెప్పిన తర్వాత, మీకు కావాలంటే టైమ్ ఇస్తాం. మీరు అడగండి సమాధానం చెబుతాం. బజార్లో మాట్లాడుకున్నట్లు మాట్లాడితే దానికి నేను సమాధానం చెప్పలేదు. ఆ విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. రన్నింగ్ కామెంట్రీ మీకు మంచిది కాదు ఈ సభకు మంచిది కాదు హుందాతనానికి కూడా మంచిది కాదు.

ఈరోజు ఇదొక సీరియస్ సబ్జెక్ట్. విభజన జరిగిన విధానం పై మేము తప్పులు పట్టాము. రకరకాల రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రవర్తించారు. తెలుగుదేశం పార్టీ, 2008 వరకు సమైక్యంగా ఉండాలనుకున్నాం. 2004లో సమైక్యంగా ఉండటం కోసం మేము ఎజెండాలో ఎలక్షన్ మ్యానిఫెస్టోలో కూడా పెట్టాము. సమైక్యంగా ఆంధ్రప్రదేశ్ ఉండాలని ఎన్నికల మ్యానిఫెస్టోతో వెళ్లి, ఆ ఎలక్షన్లలో ఓడిపోవడం జరిగింది. అయినా కూడా ఆరోజు నుండి అదే పరిస్థితుల మధ్య మనం కంటిన్యూ అయ్యాం. అది అయిన తర్వాత తెలంగాణాలో ప్రజల మనోభావాలను చూసిన తర్వాత, ఆ రోజు ఒక లెటర్ ఇచ్చాము. ప్రజల మనోభావాలను గౌరవించి ఈ సమస్యను మీరు పరిష్కరించండి, సమరస్యంగా పరిష్కరించండి, సమాన న్యాయం చేయండి, ఇద్దరికీ ఈక్వల్ జస్టీస్ చేయమని ఆ రోజు తీర్మానంలో పెట్టాము.

ఆ తర్వాత రకరకాల విషయాలను మనం చూశాము. నేను చెప్పడం కాదు కాంగ్రెస్ నాయకులే చెప్పారు. రాజశేఖరరెడ్డి గారు ఆరోజు ప్రారంభించారు మేము పూర్తి చేస్తున్నామని సీడబ్ల్యూసీ సమావేశం ముగిసిన వెంటనే దిగ్విజయ్ సింగ్‌గారు బయటకు వచ్చి ఆయనే అనౌన్స్ చేశారు. రాజశేఖరరెడ్డి గారి ఆత్మకు శాంతి కలుగుతుందని ఆయనే చెప్పారు. వాస్తవంగా ఈ విభజన ఆ సమయంలో ఎందుకు జరిగిందంటే, తెలుగుదేశం పార్టీ పంచాయితీ ఎన్నికల్లో బాగా బలపడటం, బలపడిన తర్వాత ఈరోజు కాదు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కాంగ్రెస్‌ని వ్యతిరేకిస్తుంది. గత 30 సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పైన రాజీలేని పోరాటం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీతో కలవలేదు.

ఆరోజు గానీ ఈరోజు గానీ ఒక నిర్ధిష్టమైన ప్రొసీజర్ ప్రకారం మేము ముందుకు పోయాం. జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలను ఎన్.టి.రామారావు గారు కలిపారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందంటే ఆ రోజు ఎన్.టి.రామారావు గారు వేసిన ఫౌండేషన్, ఆయన చూపించిన చొరవ అందువల్లనే ఇవన్నీ జరిగాయి. అదే మాదిరిగా మరో ప్రక్క చూస్తే ఈ డివిజన్ జరిగినప్పుడు నేను అనేక విధాలుగా చెప్పాను. ఏ పార్టీ వారు ఏమి చేశారో, అవినీతి అసమర్థ రాజకీయలపై కుట్ర రాజకీయాలపై 14 ప్రజా గర్జనలు నేను

నిర్వహించాను. నేను అన్ని విషయాలు చెప్పాను. విభజన జరగకముందే చెప్పాను. విభజన జరిగిన తర్వాత కూడా చెప్పాను. నన్ను మా పార్టీని తెలంగాణా ప్రాంతంలో రానియ్యమంటే నేను ఎప్పుడు కూడా ఒదిలిపెట్టలేదు, దబాయించుకొని ముందుకు వెళ్లాను. ఎవ్వరికీ భయపడలేదు. ఆ రోజు చెప్పాను నేను ఏ తప్పు చేయలేదు, ఎవరూ అడ్డుకోలేరు, అడ్డుకుంటే సహించేది లేదని, ఆరోజు ముందుకు పోయాను. విభజన జరిగిన తర్వాత నేను ఆంధ్రప్రదేశ్‌కి వెళతానంటే కొన్ని రాజకీయ పార్టీలు నన్ను అడ్డుకోవాలని ప్రయత్నిస్తే ఆ రోజు ఈ మాటే చెప్పాను. నన్ను ఎవ్వరూ అడ్డుకోలేరు, ఇది నా రైటు, నేనెక్కడా తప్పు చేయలేదు, మీరు డ్రామాలాడుతున్నారు, మీ డ్రామాలకు మాత్రం నేను భయపడనని ధైర్యంగా ముందుకుపోయిన పరిస్థితి. అప్పుడు కూడా నేను భయపడలేదు.

అయితే ఈ 10 సంవత్సరాలను మీరు చూస్తే, ముఖ్యంగా ఈ విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అవలంభించిన తప్పుడు విధానాల వల్ల నేను మానసికంగా చాలా బాధపడ్డాను, ఆందోళన చెందాను, నిద్రపోని రాత్రులు చాలా ఉన్నాయి. గంటల తరబడి కూర్చొని చర్చలు చేసిన సందర్భాలు ఉన్నాయి. దీనికి ఏది వే అవుట్ ఉందో ఆలోచన చేయాలని ప్రయత్నం చేశాము. ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీ చాలా దుర్మార్గంగా పని చేశారు. ప్రజల దయవల్ల సమైక్య ఆంధ్రప్రదేశకి నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశాను. 10 సంవత్సరాలు అపోజిషన్ లీడర్‌గా పని చేశాను. కనీసం నా లాంటి నాయకుడికి కూడా ఏమి చేస్తారనేది చెప్పకుండా, నీకు కావాలంటే వచ్చి చెప్పుకో, నీకు ఏమి డిమాండ్స్ ఉన్నాయో చెప్పు, అనే విధంగా, నీచాతినీచంగా మాట్లాడారంటే, దాని పర్యావసానమే అడ్రస్ కూడా లేకుండా ఒక్క సీటు రాకుండా, సీట్లోలలో కూడా డిపాజిట్లు రాకుండా కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే పరిస్థితి వచ్చింది.

ప్రాసెస్ ఎప్పుడు అధ్యక్ష, నేను ఎన్నోసార్లు చెప్పాను. మొన్న కూడా చెప్పాను. మీరు ఈ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలనుకొంటున్నారు, తెలంగాణ ప్రజలను ఒప్పించండి, తెలంగాణను ఇవ్వాలనుకొంటున్నారు, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజానీకాన్ని ఒప్పించండి, ఇద్దరికీ న్యాయం చేయండి. ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు ఉన్న ఒక కుటుంబం విడిపోవాలంటే, అందరినీ కూర్చోబెట్టి పెద్ద మనుషులు ఒక పద్ధతి ప్రకారం విభజన చేస్తారు. అంతేగానీ వారి ఇష్ట ప్రకారం చేయరు. మీరు చేసే విభజనకి హేతుబద్ధత ఉండాలి, ఒక సైన్టిఫిక్ అప్రోచ్ ఉండాలి, మీ ఇష్ట ప్రకారం చేయకూడదని చాలా స్పష్టంగా చెప్పాము. ఇక్కడ నన్ను చాలా మంది అడిగారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రెస్ వాళ్లు అడిగారు. ఇవన్నీ ఎందుకు నీవు సమైక్యంగా ఉంటావా లేక తెలంగాణకు సపోర్ట్ చేస్తావా అని అడిగేవారు. నేను ఒకటే చెప్పాను, ఈక్వల్ జస్టిస్ కావాలన్నాను. నాకు రెండు ప్రాంతాలు రెండు కళ్లలాంటివి అని చెప్పాను. అవును నన్ను ముఖ్యమంత్రిగా 9

సంవత్సరాల పాటు రెండు ప్రాంతాలకు ఎన్నుకున్నారు. 10 సంవత్సరాలపాటు నేను అపోజిషన్ లీడర్‌గా నన్ను రెండు ప్రాంతాలకు ఎన్నుకున్నారు. తెలుగుదేశం పార్టీని మా నాయకుడు ఎన్.టి.రామారావు గారు స్థాపించింది, తెలుగు వారి అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం, తెలుగువారి ఆత్మగౌరవం కోసం స్థాపించారు. ఏ ఒక్క ప్రాంతం కోసమో స్థాపించలేదు. ప్రపంచంలో తెలుగు వారికి ఎక్కడ అన్యాయం జరిగినా, అది ఆదిలాబాద్ కావొచ్చు ఆస్ట్రేలియా కావొచ్చు, మహారాష్ట్రా కావొచ్చు, లేక శ్రీకాకుళం కావొచ్చు, ఎవరికి ఇబ్బంది జరిగినా అక్కడ తెలుగుదేశం పార్టీ ఉండాలనే ఉద్దేశంతో ఎన్.టి.రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఆ స్ఫూర్తితోనే మేము కంటిన్యూ అయ్యాము.

ఒక ప్రాంతీయ పార్టీ, జాతీయ భావాలుండే పార్టీ తెలుగు దేశం పార్టీ. 1984వ సంవత్సరంలో ప్రధాన ప్రతిపక్షపార్టీగా తెలుగు దేశం పార్టీ కేంద్రంలో ఉంది. 35 మంది లోక్‌సభ సభ్యులను రాష్ట్రం తరఫున తెలుగుదేశం పార్టీ సభ్యులను గెలిపిస్తే, పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష పాత్రను మా పార్టీ పోషించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో ఇప్పటి వరకు ఐదు నాన్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. ఒక గవర్నమెంట్ తప్ప మిగిలిన ప్రభుత్వాలకు తెలుగుదేశం పార్టీనే జాతీయ స్థాయిలో భాగస్వామ్యులుగా ఉంది. అదే తెలుగుదేశం పార్టీ యొక్క విశిష్టత.

అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగిన సందర్భంలో నేను అందరి దగ్గరకు వెళ్లాను. అదే విధంగా జిల్లాలు తిరిగాను. రాష్ట్ర విభజన అంశం పైనే ఢిల్లీలో ఆరేడు రోజులు నిరవధిక నిరాహారదీక్ష చేశాను. సమన్యాయం చేయండి, అందరినీ కూర్చోబెట్టండి, ఏకపక్ష నిర్ణయం కరెక్టు కాదు, ఇది మీ సొంత నిర్ణయం కాదు, ఇద్దరినీ కూర్చోబెట్టి ఆమోదయోగ్యంగా సమస్యను పరిష్కారం చేయమంటే పెడచెవిన పెట్టి, రెండు వందల రోజులు ఆందోళన చేస్తే కనీసం ఒక్కరిని కూడా పిలిపించి మాట్లాడకుండా రాష్ట్ర విభజన ప్రక్రియను ఇష్టానుసారంగా చేశారు. ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఒక ఎడనజెండా పెట్టుకున్నారు. ఆ ఎడనజెండాలో, కుట్రలో కొంత మందిని భాగస్వామ్యులను పెట్టుకున్నారు. రెండు ప్రాంతాల్లో అధికారంలోకి వస్తామనే పగటికలలు కన్నారు. అది వికటించింది. అందుకే ఈరోజున కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడిపోవడమే కాదు దేశంలో కూడా కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది. అయితే ఇక్కడ చేసిన ప్రాసెస్‌ను మేం వ్యతిరేకించాం. ఇప్పుడు కూడా వ్యతిరేకిస్తున్నాను. ఇది మంచి పరిణామం కాదనే విషయాన్ని ఆరోజు చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈరోజు జరిగిన విభజన మాదిరిగా గతంలో ఎక్కడ కూడా జరగలేదు. అప్పు జనాభా ప్రాతిపదిక. అంటే సీమాంధ్రలో 58 శాతం జనాభా ఉంది. తెలంగాణలో 42 పాయింట్ అంటే .32 శాతం తక్కువగా జనాభా ఉంది. అదే విధంగా రెండవ అంశం ఆదాయం లొకేషన్ బేసిస్. ఇక్కడ ఉండే ఆదాయం ఇక్కడే, అక్కడి ఆదాయం

అక్కడివాళ్లకే వస్తుందని అన్నారు. మూడవ అంశం ఉద్యోగస్తులు, ఐ.ఏ.యస్. ఆఫీసర్లు పదమూడు జిల్లాలు సీమాంధ్రలో, పది జిల్లాలు తెలంగాణలో అంటే 13:10 నిష్పత్తి ప్రకారం ఆల్ ఇండియా క్యాడర్ ఆఫీసర్స్‌ను డివైడ్ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉండే ఎన్.జి.వో.లు గానీ, స్టేట్ ఆఫీసర్స్ గానీ, సెక్రటేరియట్ గానీ, హెడ్ ఆఫీసెస్ గానీ జనాభా ప్రాతిపదికన పెట్టారు. అదే విధంగా పవర్ విషయానికొస్తే కంజమ్షన్ బేసిస్‌గా పంపిణీ చేయాలని నిర్ణయించారు. అంటే ఎక్కడ హేతుబద్ధంగా జరగలేదు. హైదరాబాద్ విషయంలో విభజనకు రెండు,మూడు రోజుల ముందు నేను చెప్పాను. మూడవరోజని నేను అనుకుంటున్నాను. ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి హైదరాబాద్ లాంటి నగరాన్ని కట్టాలంటే నాలుగు నుంచి ఐదు లక్షల కోట్ల రూపాయలు అవసరమౌతుందని, రాత్రికి రాత్రే నగరాన్ని కొత్తగా నిర్మించలేం, ఆరోజున హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉన్నాయి, ఈరోజు నగరం విస్తరించి కొత్తగా సైబరాబాద్ ఏర్పడింది. సైబరాబాద్ ఏర్పడడానికే తొమ్మిది సంవత్సరాల కాలం పట్టింది. ఇలాంటి నగరం మరొకటి రిప్లికేట్ చేయాలంటే చాలా కష్టపడాలి. యాభై ఐదు సంవత్సరాల్లో ఈ నగరం అభివృద్ధి జరిగింది. కేంద్రానికి మొన్న కూడా నేను డిటైల్స్ ఇచ్చాను. 14 నుంచి 15 లక్షల కోట్ల రూపాయలు గత యాభై ఐదు - యాభై ఆరు సంవత్సరాల్లో హైదరాబాద్ నగరాభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేట్ వ్యక్తులు అందరూ కలిసి ఖర్చు చేసి యాభై ఐదు, యాభై ఆరు సంవత్సరాలైతే ఇప్పుడు హైదరాబాద్ ఒక మహానగరమైంది. ఈ మహానగరం వల్ల తెలంగాణ రాష్ట్రానికి మిగులు బడ్జెట్ వచ్చిందంటే, అది కేవలం అభివృద్ధి వల్ల వచ్చింది తప్ప ఇంకొకటి కాదు. ఆనాడు కేంద్రం మనకు ఇచ్చిందేమిటి?

అధ్యక్షా, ఈరోజున మనం అసెంబ్లీలో తీర్మానం చేశాం. పోలవరం నేషనల్ ప్రాజెక్ట్ అని అన్నారు. మీరు స్పష్టంగా ఆర్డినెన్స్ ఇచ్చారా? చట్టం ఏదైనా తీసుకువచ్చారా? చివరి రోజున సభ ముందుకు బిల్లును తీసుకువచ్చి, అది కూడా ఒకప్పుడు ఆంధ్ర ప్రాంతంలో ఉండే భద్రాచలం ఏరియాలోని కొంత ప్రాంతాన్ని మాత్రం ముంపుకు ఇచ్చి మిగిలిన ప్రాంతం మాత్రం ఇటు ప్రక్కన పెట్టారు. అది కూడా మళ్లీ ఇరు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే పరిస్థితికొచ్చారు. నేనందుకనే నిన్న కూడా చెప్పాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే పోలవరం ఆర్డినెన్స్ విషయంలో వాదనచేస్తుందో, టి.ఆర్.యస్. నాయకులు ఏదైతే వాదిస్తున్నారో, వారి వాదనలో ఏ మాత్రం వాస్తవం లేదు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరగాలి. తద్వారా ఆ ప్రాంతం బాగుపడుతుంది. ఆప్రాంతంలో కొంత మంది గిరిజనులున్నారు. అక్కడుండే గిరిజనులందరికి భారత ప్రభుత్వం లిబరల్‌గా రిహాబిలిటేట్ చేస్తుంది. లిబరల్‌గా పునరావాసం చేసి గిరిజనులను ఆదుకుంటారని చాలా స్పష్టంగా నేను చెప్పడం జరిగింది. అదే విధంగా ఈ సభ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర విభజన జరిగింది, మనకిబ్బందులొచ్చాయి, కష్టాలొచ్చాయి, సమస్యల సుడిగుండంలో మనమున్నాం. అక్కడ

వనరులున్నాయని కొంత మంది ఊహించుకోవచ్చు. వనరులున్నాయి కానీ ఆ ఉన్న వనరులు ఎప్పటి నుంచో ఉన్నాయి. కానీ హైదరాబాద్ కూడా ఎప్పటి నుంచో ఉంది, మంచి వాతావరణం హైదరాబాద్ నగరంలో ఉంది. హైదరాబాద్ అభివృద్ధి తెలుగు దేశం పార్టీ హయాంలో జరిగింది. ఒక విజన్ ఉంది కాబట్టి నగరాన్ని మేం ఆనాడు అభివృద్ధి చేయగలిగాం.

అధ్యక్షా, ఆ విధంగా ఈరోజు మరో నగరం నిర్మించుకోవాలంటే ఎక్కువ నిధులు అవసరం. అది జరగాలంటే భారత ప్రభుత్వ సహకారం కావల్సి ఉంటుంది. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కావాలి, పాలసీ డెసిషన్‌లో కేంద్ర ప్రభుత్వ సపోర్ట్ అవసరముంది. ఈ రెండు ఉండకపోతే మనకు సమస్యలు వస్తాయి. కొంత మంది మాట్లాడుతూ ఎందుకు బి.జె.పి.తో పొత్తు కుదుర్చుకున్నారనే విషయాన్ని సభలో సభ్యులు ప్రస్తావించారు. ఒకరిద్దరు సభ్యులు ప్రస్తావించారు. నిజమే బి.జె.పి.తో పొత్తు పెట్టుకున్నాం. ఎందుకుంటే దూరదృష్టితో ఆలోచించాం. ఈ రాష్ట్రాన్ని మళ్లీ కాపాడుకోవాలి, తెలుగు జాతికి జరిగిన అన్యాయాన్ని రికవర్ చేయాలి మళ్లీ సీమాంధ్రను అభివృద్ధి చేయాలంటే దేశంలో నరేంద్రమోడి గారి నాయకత్వం రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాం. అందుకే బి.జె.పి.తో పొత్తు పెట్టుకున్నాం. తద్వారా ఈరోజున మంచి ఫలితాలొచ్చాయి.

అధ్యక్షా, ఈరోజు అందరం ఆలోచించుకోవాల్సింది చాలా ఉంది. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా నేను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఆమధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది.

ఈరోజున తెలుగుజాతి కలిసి ఉండాలి. తెలుగు జాతి కలిసి ఉండాలంటే అందుకు మంచి అనుబంధం కావాలి. మనకందరికి అనుబంధమేమిటి? ఒక భాష, ఒక మతం, ఒక కులం లేకపోతే ఒక కుటుంబం. ఇవన్ని కూడా ఒక సంబంధాన్ని, ఒక బాంధవ్యాన్ని క్రియేట్ చేస్తాయి. అది శృతి మించితే సమస్యలు కూడా ఉత్పన్నమౌతాయి. ఈరోజున తెలుగు భాష మాట్లాడుతున్నాం. మొట్టమొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రం చెన్నైలో మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉంటే, ఆరోజున శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఒక పెద్ద ఉద్యమం చేసి,ప్రాణ త్యాగం చేసి తెలుగు వారకంటూ ఒక ఉనికి కావాలి, ఒక ఐడెంటిటి కావాలి, మాకంటూ ఒక గౌరవం కావాలి అని చెప్పి, అక్కడి నుండి విడిపోయి కర్నూలుకు రావడం జరిగింది. ఆ తరువాత పెద్దలందరూ కూర్చొని ఆలోచించి భాషాప్రయుక్త రాష్ట్రాలు రావాలి, భాషాప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలకాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోనే నాంది పలకాలి, తెలుగు వారికందరికి ఒక రాష్ట్రం ఉండాలని, అందరు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు నాంది పలకడం జరిగింది. ఈరోజున కొన్ని కారణాల వల్ల, కొన్ని మనోభావాల వల్ల, కొంత స్వార్థశక్తుల ప్రమేయం వల్ల, కొంత మంది గైడ్

చేయడం వల్ల, కొంత హుమిలియేట్ చేసుకొవడం కూడా అందుకు తోడయింది. తద్వారా రాష్ట్ర విభజన జరిగింది. అయితే రాష్ట్ర విభజన జరిగిన తరువాత మళ్లీ తెలుగువారు అన్నదమ్ములుగా కలిసి ఉండాలా, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుంటూ ముందుకు పోవాలా? అందుకు భిన్నంగా కావాలని ఇరు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మనం మాట్లాడుకోవాలా, అనే విషయాన్ని మనం ఆలోచన చేసుకోవాల్సిన అవసరముంది. నేను ఇటీవల ఢిల్లీకి వెళ్లిన సందర్భంగా మన రాష్ట్రానికి కరెంటు కావాలని, పవర్ ప్రాజెక్ట్స్ కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కేంద్రానికి చాలా స్పష్టంగా నేను ఆరోజున చెప్పడం జరిగింది. కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి గారికి చాలా స్పష్టంగా మాకు కరెంటు ఇబ్బందులున్నాయని, నాణ్యమైన కరెంటును సరఫరా చేయాలని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి కూడా కరెంటు ఇబ్బందులున్నాయని, ఆ రాష్ట్రానికి కూడా కరెంటు సరఫరా కావాలని కోరడం జరిగింది. ఈరోజున మనకు కక్షలు, పట్టింపులు కాదు కావల్సింది. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర విభజనకు కంకణం కట్టుకుని రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ఉండే ప్రజానీకం ఆంధ్రప్రదేశ్‌లో ఉండే తెలుగు వారికి అన్యాయం చేయాలని వారు ఎప్పుడూ కోరుకోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉండే ప్రజానీకం తెలంగాణలో ఉండే తెలుగువారికి అన్యాయం జరగాలని ఎప్పుడూ కోరుకోలేదు. కానీ జరిగిందంతా కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసం, కుట్ర రాజకీయాలు చేసి, విడిపోనీయకుండా చేస్తే రాజకీయ లబ్ధి వస్తుందనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా ప్రవర్తించారు. దాని పర్యవసానం వాళ్లే అనుభవించే పరిస్థితికొచ్చారు.

ఆ తరువాత ఇదే విధంగా ఉద్యోగస్తుల విషయం ప్రస్తావనకొచ్చింది. నాకు ఒకసారి అధికారులు ప్రజెంటేషన్ చేశారు. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు, లీడర్ ఆఫ్ ది హౌస్‌గా ఎంపికకాక ముందే నేను ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నానని, మొట్టమొదటిసారిగా గవర్నర్ గారు అటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి - ఇరు ప్రభుత్వాలకు ఉద్యోగస్తుల విషయమై ప్రజెంటేషన్ ఇవ్వమని ఆనాటి చీఫ్ సెక్రటరీ కొంత మంది అధికారులను నా దగ్గరకు పంపించారు. ఆ సందర్భంగా నేను మొదటి ప్రశ్న అడిగాను. ఏమిటంటే మొత్తం రాష్ట్ర విభజన జరిగింది, ఏయే సమస్యలున్నాయో మొత్తం వివరించమని అడగడం జరిగింది. ఆరోజు ప్రజెంటేషన్ ఇస్తూ మొత్తం వివరంగా అధికారులు చెప్పారు. ప్రజెంటేషన్ ఇచ్చే సందర్భంలో ఉద్యోగాలన్నీ జిల్లాల్లో ఉన్నాయి. జిల్లాల్లో, జోనల్‌లో పనిచేస్తున్న ఉద్యోస్తులందరికి ఫార్ములాస్ ఉన్నాయి. జిల్లాల్లో ఉద్యోగస్తులు జిల్లాలో పనిచేస్తారు అదే విధంగా జోనల్‌లో పనిచేసే ఉద్యోగస్తుల విషయంలో ఫార్ములాస్ ఉన్నాయి. ఆ ప్రకారంగా బదిలీలుంటాయి. సెక్రటేరియట్, డైరెక్టరేట్‌లో పనిచేసే ఉద్యోగుల విషయంలో మాత్రం విభజన జరగాలి. ఈ రెండింటిలో విభజన

జరగాలంటే,రెండింటిలో 80 వేలకు పైగా ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు. కానీ నికరంగా ఉండే ఉద్యోగస్తులు మాత్రం 54, 55 వేల మంది మాత్రమే ఉన్నారు. అదే పై లెవల్ ఆఫీసర్స్‌లో ఆంధ్ర ప్రాంత ఉద్యోగస్తులు కొంత మంది ఎక్కువగా ఉన్నారు. క్రింది స్థాయిలో, నాలుగవ తరగతి ఉద్యోస్తులేమో తెలంగాణ ప్రాంతంలోని వారు ఎక్కువగా ఉన్నారనే సమాచారాన్ని ప్రజెంటేషన్ రూపంలో వివరంగా ఇచ్చారు. నేను ఆరోజున ఒక మాట చెప్పాను. ఇప్పటికే చాలా అపోహలు క్రియేట్ చేశారు. ఇది కరెక్టు కాదు. ఈ విషయాలను తెలంగాణ ప్రభుత్వానికి కూడా చెప్పండి. ప్రజెంటేషన్ ఇవ్వడమే గాకుండా ఇంటర్‌నెట్‌లో పెట్టండి, తద్వారా ఎవరికి కావాలంటే వాళ్లకు స్పష్టత వచ్చే విధంగా చేయండని, అప్పుడు ఎటువంటి అపోహలుండవనే విషయాన్ని ఆనాడు నేను చాలా స్పష్టంగా అధికారులకు చెప్పాను. ఆ మరునాడే బాధ్యతతో ఉండే ప్రభుత్వం ఒక వార్ రూమ్‌ను ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. దేనికి వార్ రూమ్ అని నేను అడిగాను. వార్ రూమ్ కాదు కావల్సింది పీస్ రూమ్ కావాలని కోరడం జరిగింది. నెగోషియేషన్ రూమ్ కావాలి, మళ్లీ బాగా గాయపడిన హృదయాలతో ఉండే తెలుగు జాతిని కలిపే ఆలోచన రావాలి. దానికి ప్రభుత్వాలు నాంది పలకాలి.

అందుకు ప్రభుత్వాలు నాంది పలకాలి. అంతేకానీ మేము వార్ రూం పెడుతున్నాం ప్రతి ఒక్కరూ రావాలి అంటే నేనే వస్తాను మీ వార్ రూంకి అని అన్నాను. మీ వార్ రూం ఉద్దేశ్యమేమిటంటే మూడవ రోజుకు అది కాదు మా ఉద్దేశ్యం మేము ఇలా అనుకున్నాం అలా అనుకున్నాం అంటూ మాట మార్చే పరిస్థితి వచ్చింది. పవర్ విషయం వచ్చింది పవర్ విషయంలో నేను చాలా స్పష్టంగా చెప్పాను. రాష్ట్ర పునర్విభజన బిల్లు తయారు చేసినప్పుడు నేను అభ్యంతరం చెప్పాను. బిల్లు తెచ్చిన విధానాన్ని కూడా అభ్యంతరం చెప్పాను. నేను చాలా బాధపడుతూ చెప్పాను. బిల్లుకు గంటముందు ఫ్లైట్ ఉంది, బిల్లు వచ్చిన గంట తరువాత మరో ఫ్లైట్ ఉంది. ఏఫ్లైట్‌లో తెచ్చారు మీరు బిల్లు అని అడుగుతున్నాను. నేను వారిని మీరు ఎవరిమీద యుద్ధం చేస్తారు ? తెలుగు జాతిపై యుద్ధం చేస్తారా అని అడిగాను. విద్వేషాలు రెచ్చగొడతారా అని ఆరోజే అడిగాను. కావాలని పంపించారు అని అడిగాను. ఢిల్లీలో వార్ రూం పెట్టారు. ఎవరికోసం ఆ వార్ రూం, ఒకరోజు తెలంగాణ వారిని పిలిచారు. ఒక రోజు ఆంధ్రవారిని పిలిచారు. ఎవరిపైన యుద్ధం చేశారు ఒక జాతిపైన యుద్ధం చేశారా, ప్రజలంతా అభద్రతా భావానికి లోనైనారు. ఎమోషన్‌కు లోనయ్యారు. చాలా ఔమానానికి లోనయ్యారు. ప్రజలకు ధైర్యం చెపేందుకు మళ్లీ వెళ్లాను.

పంజాబ్‌లో స్వర్ణ దేవాలయానికి ఆర్మీని పంపించిన తరువాత అక్కడ వాళ్లందరూ మనస్తాపం చెంది, ఆ కారణంగా టెర్రరిస్ట్‌లుగా మారి కొన్ని సంవత్సరాలపాటు వారి కార్యకలాపాలు కొనసాగించారు. వారు కక్ష తీర్చుకునేందుకు ఆనాటి ప్రధాని శ్రీమతి

ఇందిరాగాంధీ గారిని బలితీసుకున్నారు. ఆ కారణంగా ఆనాటి మన ప్రధానిని పోగొట్టుకోవల్సి వచ్చింది. ఎల్‌టిటీ ఉంది ఆనాడు ఏమి జరిగింది మన తమిళియన్స్‌పైకి సైన్యాన్ని పంపించాము కాబట్టి వాళ్లు revolt అయిపోయి వారుకూడా వారిస్టానుసారంగా కొన్ని సంవత్సరాలు రావణకాష్ట కావించారు. జమ్ము అండ్ కాశ్మీర్‌ను నార్త్ ఈస్టరన్ స్టేట్స్‌లోనూ ఇటువంటివి కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటివి జరగడానికి వీలు లేదని, నేను సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రధాన మంత్రిగారిని పిలిపించి తెలుగు ప్రజలకు మీరొక ధైర్యం ఇవ్వండి, వీరంతా అభద్రతా భావంతో ఉన్నారు కాబట్టి వారికి బరోసా ఇవ్వమని కోరాను. అందుకు అంగీకరించి తెలుగు ప్రజలకు బరోసా ఇచ్చారు. వారితో ఇంకొక మాట కూడా చెప్పాను. నేనెప్పుడూ అధైర్య పడను. నా జీవితంలో అధైర్య పడిన సందర్భాలు లేవు. కానీ జరిగిన విధానం చాలా ధారుణం అనికూడా చెప్పాను.

జరిగిన తరువాత వారిలో నమ్మకం కలిగించాలి అనే ఉద్దేశ్యంతో ముందుకు పోయాం. ఎవరైతే బాగా ఇబ్బంది పడ్డారో, కసిగా ఉన్నారో, ఔమానం పాలయ్యారో, కోపంగా ఉన్నారో ఆ కోపాన్ని కాంగ్రెస్ పార్టీపైన చూపించారు. తదుపరి అది పాజిటివ్ ఎనర్జిగా మలచి మళ్లీ ఆసీమాంధ్ర ప్రాంతంలో మంచి రాజధాని నిర్మించడం, అందులో ప్రజల్ని పూర్తిగా భాగస్వాములను చేయాలని ముందుకు పోయాను. చాలా సంతోషం. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు ఎక్కడున్నా వారికి తోచిన విధంగా రాజధాని నిర్మాణానికి విరాళాలు పంపిస్తున్నారు. నేనొక మాట చెప్పాను ప్రతి ఒక్కరు ఒక బ్రిక్ కానీ దానితొ సమానమైన లేదా ఎక్కువ నగదు అయినా గానీ రాజధాని నిర్మాణానికి ఇవ్వండి. మన రాజధానిని మనం కసి, కసిగా నిర్మించుకుందాం, ముందుకు పోదాం అనంతరం మనకు చేసిన అన్యాయానికి వారు సిగ్గు పడేలా చేద్దామని పిలుపు ఇచ్చాను. ఆ క్రమంలో ముందుకు సాగుతున్నాం.

తెలంగాణా ప్రభుత్వాన్ని నేను కోరేదేమనగా పోలవరం ప్రాజెక్టు విషయంలో మీరు అభ్యంతరం చేయాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఉండే కొన్ని ప్రాంతాలు ఈ తెలంగాణ ప్రాంతానికి వచ్చాయి. నేనెప్పుడూ ఆ ప్రాంతాలు మాకు కావాలని అడుగలేదు. హైదరాడబాద్‌లో పెట్టుబడులు పెట్టారు, హైదరాబాద్‌ను నేను అభివృద్ధి చేశాను. చాలామంది హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని అడిగారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలని అడిగారు. కానీ నేనెప్పుడు అలా అడగలేదు. నేను ఒకటే చెబుతున్నాను. జరిగింది జరిగి పోయింది. ఈ రోజున్న ఈ ప్రాంతంతో సమానంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడానికి level playing field కావాలి. కళాశాలలు కావాలి, విశ్వ విద్యాలయాలు కావాలి. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కావాలి. అందుకు పెట్టుబడులు కావాలి, తగినన్ని మౌలిక

సదుపాయాలు కావాలి. నీటిపారుదలలో రంగంలో న్యాయం చేయాలని అడిగాను. ఇవన్నీ చేయమని కోరాను.

నేను నరేంద్రమోడి గారిని కలిసి సందర్భంలో వారిని నేను కోరినదేమనగా నేను అత్యంత ఆశాగా లేను. మీరు అన్నీచేయాలని కూడా అడగడం లేదు. కానీ తెలంగాణ ప్రాంతంతో సమానంగానూ, ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సమానంగా ఆంధ్రాప్రాంతం అభివృద్ధి చెందే వరకు సహకరించండనీ, అందుకు అవసరమైన నిధులివ్వమని అడిగాను. మీరు పాలసీ మోటర్‌లో సహాయం చేయండని అడిగాను అందుకు మూడు విషయాలున్నాయి. అందులో మొదటిది Special Incentive for Industrialization ఇది తెలంగాణకు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారు. రెండవది Special Package Status to the State అన్నీప్రాంతాల్లో Special Package Status to the State ఇచ్చారు. దీనివల్ల Government of India ఇచ్చే నిధులు కానీ, బయట EAP ప్రాజక్టులు కానీ మరేదైనా వస్తే 90శాతం గ్రాంటు వస్తుంది, మిగిలిన 10శాతం లోన్ ఉంటుంది. మూడవదేమనగా, రాయలసీమలో ఉండే మూడు జిల్లాలు, ఉత్తరాధ్రలో ఉండే నాలుగు జిల్లాలను ఒక స్పెషల్‌ప్యాకేజ్ కింద ఇచ్చారు. కానీ ఆ ప్యాకేజ్ చాలదని అడిగాను. Finance Commission వస్తుంది, President of India కు రెఫర్ చేసి వారిని డైరెక్షన్ ఇవ్వమన్నారు. కానీ ఆ Finance Commission లో 5సంవత్సరాలకు కావల్సిన నిధుల్లో కొంత వరకు మాత్రమే ఇవ్వగలుగుతారు. ఆ తరువాత ప్లానింగ్ కమిషన్ ఉంది అందులోకూడా నిధులు ఉంచి వాటినుంచి మనకివ్వాలి. అన్నీ డిపార్ట్‌మెంట్స్‌కు ఆదేశాలిచ్చి ఇక్కడ వివిధ రకాల సంస్థల్ని ఏర్పాటు చేసేందుకు కావల్సిన నిధులివ్వమని నేను కోరాను.

మీరు చూసినట్లైతే నేను ఎప్పుడు కూడా తెలంగాణకు ఇచ్చిన నిధులు కానీ, వసతులు కానీ వెనక్కు తీసుకోమని నేనెప్పుడూ కోరలేదు, కోరను కూడా. ఎందుకంటే కేంద్రప్రభుత్వం చేసినపని మనం, మనం గొడవలు పడేవిధంగా ఉంది. మనల్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారు. అలాంటి పనులు మంచివి కాదు. విద్వేషాలు పోవాలి. కలిసి ఉండాలి. కలిసిఉండాలంటే కేంద్రప్రభుత్వం మనకు అవసరమైన పరిహారం ఇవ్వాలి. మనకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్లాను. నేను మళ్లీ రేపు ఢిల్లీకి వెళ్లి తప్పకుండా ఇవన్నీ సమకూరే విధంగా ప్రయత్నిస్తాను. మీలో ఎవరికైనా మనం బ్రహ్మాండంగా ఉన్నామనే ఆలోచన ఉండి ఉంటే ఆ ఆలోచనను తీసివేయండి. మనకు చాలా అన్యాయం జరిగింది. మళ్లీ ఒక సిటీ నిర్మించాలంటే నిర్మించుకుందాం. కసిగా పనిచేస్తే నిర్మించుకోగలం కానీ సమయం పడుతుంది.

మళ్లీ ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలంటే సమయం పడుతుంది. మీ అందరికంటే ఆశావాదిగా ఉండే వ్యక్తిని నేను. సీమాంధ్రకు 1000కిమి.ల మేరకు తీరప్రాంతం ఉంది. ఇప్పటికే

కొన్ని పోర్టులు ఉన్నాయి. మరికొన్ని పోర్టులు వస్తాయి. భవిష్యత్తులో కూడా మీరు చూస్తారు. రాబోయో రోజుల్లో మీరు చూస్తారు. ఒకప్పుడు ఐటీకి ఎంతైతే ప్రాముఖ్యత ఉండి ఉండిందో అంత ప్రాముఖ్యత ఉండబోతుంది.

ఈ రోజు మీరు చూస్తే భారత దేశంలో రెండే రెండు రాష్ట్రాలు పోర్టుల్లో ముందుకు పోతున్నాయి. అవేమంటే ఒకటి గుజరాత్ రెండవది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని మనం గుర్తు పెట్టుకోవల్సి ఉంటుంది. అందుకు కావల్సిన వనరులున్నాయి.

(సభలో చప్పట్లు )

అందుకు ఉదాహరణలు ఏమనగా సింగపూర్ ఉంది ఒకపోర్ట్, ఒక ఎయిర్‌పోర్టుతో నేడదొక Best Dynamic Country గా తయారైంది. దుబాయ్ ఉంది, ఒక పోర్టు, ఒక ఎయిర్‌పోర్టు (Emirates and Jabal Ali UAE) ఆ రెండు పోర్టులవల్ల బ్రహ్మాండంగా తయారైంది. హాంకాంగ్ ఉంది, అక్కడ కూడా ఒక పోర్టు, ఒక ఎయిర్ పోర్టు ఈ రెండింటితో చాలా డెవలప్‌మెంట్ అయ్యింది. మనకు కూడా చాలా పోర్టులున్నాయి. ఈ పోర్టులుతోపాటు అభివృద్ధికి కావల్సినన్ని వసతులున్నాయి. మంచి భూమి ఉంది. ఆదర్శవంతంగా పనిచేసే రైతాంగం ఉన్నారు. ఆగ్రో ప్రాసెస్‌కు చాలా అవకాశాలున్నాయి. అందుకే మెగా ఫుడ్ పార్క్‌లు పెడతామన్నాం. మండల కేంద్రాల్లో ఆగ్రో ప్రాసెసింగ్‌కు అవకాశాలున్నాయి కాబట్టి ఏర్పాటు చేస్తామన్నాం. వ్వవసాయానికి చాలా ప్రాముఖ్యత ఇవ్వాలని ఉన్నాం. అదికార్లు ఇప్పటికీ పూర్తిగా కంట్రోల్‌కు రాలేదు. అధికార్ల విభజన ఇంకా పూర్తి స్థాయిలో పూర్తి కాలేదు. అయినప్పటికీ కమిటీ వేశాం. ఆర్‌బిఐతో మాట్లాడుతున్నాం, కొంతమంది మాట్లాడుతూ సంతకం పెట్టండి అయిపోతుందని అంటున్నారు. 9సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని. FRBM ఉంది, మరొక పక్క resources మనకు రావాల్సి ఉంది. రుణమాఫి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో Government of India ను Reserve Bank of India వారిద్దరి సహకారం తీసుకోకపోతే మనం ఏమి చేయలేము. మిగులు బడ్జట్ ఉండే తెలంగాణ రాష్టమే ఇంకా చేయలేకపోతున్నారంటే, మన పరిస్థితిని మనం అర్థం చేసుకోవల్సిన అవసరం ఉంది. చాలా కమిటెడ్‌గా చెబుతున్నాను ఎట్టిపరిస్థితుల్లోనైనా ఏమి చేస్తామో మీరే చూస్తారు. నూరుశాతం రైతులకు న్యాయం జరగాలి. రైతులకు న్యాయం చేకూరుస్తాము. మళ్లీ వ్యవసాయం లాభసాటిగా మారాలి. న్యాయబద్ధంగా వ్యవసాయదార్లుకు ఏమి జరగాలో అవన్నీ చేస్తాం. అందుకే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జట్ ఉంచుతాం. 9గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తాం. వ్యవసాయానికి ఉపాధి హామీని అనుసంధానం చేస్తాం. వీటన్నింటి ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉండేవరకు కార్యక్రమాల్ని చేపడతామని తెలియజేసుకుంటున్నాను.

ఇంకా మేం కొన్ని కమీట్ అయ్యాం, మేం ఎలక్షన్ మానిఫెస్టోలో కూడా చెప్పాం. అక్టో బరు రెండు నుంచి దాదాపు రూ.3,400 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుంది. పేదవాళ్ల అందరికి పెన్షన్ రూ.200 నుంచి రూ.1,000 లు ఇస్తామని చాలా స్పష్టంగా తెలుగు దేశం పార్టీ హామీ ఇచ్చింది. వికలాంగులకు కూడా రూ.1500 లు పెన్షన్ ఇస్తామని చెప్పాం. ఈరెండు కూడా అక్టోబరు రెండవ తేదీ నుంచి అమలుచేయడానికి కార్యక్రమాన్ని కూడా ప్రారంభించాం. డ్వాక్రా రుణాలు మాఫీ చేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఎల క్షన్ మానిఫెస్టోలో పెట్టిన వాటిని కూడా పరిశీలిస్తున్నాం. మేం ఇచ్చిన హామీలన్నిటినీ నిలబెట్టు కుంటాం.

(వై.ఎస్సార్.కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఊరకనే ఎందుకు లేస్తారు? కూర్చోండి. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అంతేకాదు అధ్యక్షా, మేం ఇచ్చిన హామీలు ఏవైతో ఉన్నాయో, వాటి గురించి చాలా స్పష్టంగా చెప్పాను. ఈరోజు ఇబ్బందులు కూడా చెబుతు న్నాను. కేంద్రప్రభుత్వ సహకారం కూడా తీసుకొంటాం. కేంద్రప్రభుత్వ సహకారం కోసమే ఆరోజు పొత్తు పెట్టుకొని ముందుకు పోయాం. వాళ్ల సహకారం తీసుకుని, మళ్లీ రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసుకుని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలకవ లసిన అవసరం ఉంది. నేను ఒక్కటే కాదు, డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన హామీలు, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనార్టీ వెల్ఫేర్‌లకు కూడా నిర్దిష్టమైన హామీలు ఇచ్చాను. బి.సి.లకు సబ్‌ప్లాన్‌ను పెడతా మని చెప్పాను. వాళ్లకోసం ఒక ప్రత్యేకమైన సబ్‌ప్లాన్‌ను పెట్టి, వాళ్లను ఆదుకుంటామని చాలా స్పష్టంగా చెప్పాం. గవర్నరు అడ్రెస్‌లో ఎస్సీ, ఎస్టీల గురించి కూడా చెప్పాం. ఇంకోవైపు మైనా ర్టీలను కూడా అన్ని విధాలుగా ఆదుకొనేందుకు ఏమేం చేయాలనేది ఎక్సర్‌సైజ్ కూడా చేస్తున్నాం. యూత్‌కు ఎంప్లాయిమెంట్ క్రియేషన్, ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం, వీటన్నిటికోసం ఒక యాక్షన్‌ప్లాన్‌ను తయారుచేసుకొంటూ ముందుకు వస్తున్నాం. నేను ముందే చెప్పాను. మాకుండే ఇబ్బందులు చాలా ఉన్నాయి. అదేవిధంగా ఈ సమస్యలను ఏవిధంగా అధిగమించాలనే విషయంలో ఒక అవగాహనను కూడా పెంచుకున్నాం. ఇవన్నీ అధిగమించ కుంటూ ముందుకు పోతాం.

రెండవది అధ్యక్షా, ఈరోజు నేను ఇక్కడికి వచ్చానంటే ప్రజా సమస్యలు తెలియకుండా రాలేదు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని. 2009వ సంవత్సరం కంటే

ముందు 116 రోజులు "మీకోసం" యాత్ర చేశాను. "వస్తున్నా మీకోసం" ఏడు నెలలు పాద యాత్ర చేసి, ప్రజల కష్టాలను దగ్గరుండి చూశాను. ఎన్నో ఆందోళనలు చేశాను.

(వై.ఎస్సార్.కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

MR. SPEAKER: Please do not disturb. Please sit down. Please be seated.. దయచేసి కూర్చోండి...

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ప్రజలకు ఏమేం చేయాలో, అవన్నీ ఆలోచించే ముందుకు వచ్చాం. ఒకవైపు నా అనుభవం, రెండోవైపు ప్రజా సమస్యలు, ఈరోజు ఉండే క్లిష్ట పరిస్థితులు, వీటన్నిటిని కూడా అధ్యయనం చేసుకోవడం జరిగింది. ఈరోజు ఈ హౌస్‌లో ఒకటే హామీ ఇస్తున్నాను. ఇప్పటికే గవర్నరు అడ్రెస్‌లో మీరు చూస్తే, తెలుగుదేశం పార్టీ ఉద్దేశ పూర్వకంగా ఏవిధంగా వెళ్తున్నామో, మీకు, ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఒక అవగాహన ఉంటుంది. నేను ఒకటే హామీ ఇస్తున్నాను. మళ్లీ ఇప్పుడు ఉండే సమస్యలను, రాష్ట్ర విభజల వల్ల వచ్చే సమ స్యలను అధిగమిస్తాం, ఆంధ్రప్రదేశ్‌లో ఉండే మానవ వనరులను, సహజ వనరులను అన్నిటినీ పూర్తిగా ఉపయోగించుకుంటాం. ఇప్పటికే మామీద ఉండే విశ్వసనీయతతో మమ్మల్ని గెలిపించారంటే అధ్యక్ష, దానికి ప్రధాన కారణం నా విశ్వసనీయత, నేను చెప్పిన మాటను నిలబెట్టుకుంటాననే ఉద్దేశంతో ప్రజలు ఓట్లు వేశారు.

(అధికారపక్షం సభ్యులు బల్లలు చరిచారు)

కొంతమంది విశ్వసనీయత గురించి మాట్లాడుతున్నారు. అదేంటో నాకు అర్థం కాదు. విశ్వసనీ యత లేని వ్యక్తులు విశ్వసనీయత గురించి మాట్లాడుతున్నారంటే ఇంకో కొత్త డెఫినిషన్ చెప్పాల్సి వస్తాది. నా క్రమశిక్షణ, నా పద్ధతి, నేను చేసిన పనులు, ముప్ఫై సంవత్సరాలుగా ఎవ్వరు కూడా వేలెత్తి చూపని విధంగా నడుచుకున్నాను కాబట్టి, ఎన్ని రాజకీయ పార్టీలు మారినా, ఎంతమంది నామీద కక్ష కట్టినా, ఎవ్వరూ ఏమీ చేయలేకపోతున్నారంటే అది నా విశ్వ సనీయతే కారణమన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి.

(వై.ఎస్సార్.కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కుర్చోండి. పదేపదే డిస్ట్రబ్ చేయొద్దండి. Please be seated...

శ్రీ నారా చంద్రబాబునాయుడుః పదేపదే లేస్తే మీరు ఏదో గొప్పవాళ్లు అయిపోతారు అనుకోవద్దు. మీరు కూర్చోండి. ఇంకా చాలా వివరాలు ఉన్నాయి, మాట్లాడదాం.

(వై.ఎస్సార్.కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కుర్చోండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, విశ్వసనీయత అనేది రాత్రికి రాత్రే రాదు. ఒక మనిషి యొక్క ప్రవర్తన Over a period of time ప్రజలు చూస్తారు. ఈరోజు నరేంద్ర మోడి గారికి భారతదేశం బ్రహ్మాండంగా బ్రహ్మరథం పట్టారంటే, ఆంధ్రప్రదేశ్‌లో నన్ను చూసి ఓటు వేశారంటే, అది నా విశ్వసనీయతే కారణం అధ్యక్షా. దాన్ని నిలబెట్టుకోవలసిన అవసరం నాకుంది, తప్పకుండా నిలబెట్టుకుంటాను. ఈ దేశంలో ఒక పార్టీగా వచ్చినా, మా పార్టీ నాయకులు బ్రహ్మాండంగా పని చేసినా, నామీద ఉండే నమ్మకంతో కూడా ప్రజలు ఓటు వేశారు, దానిని కూడా కాపాడుకుంటాను. గతంలో మానవ వనరుల అభివృద్ధి కోసం కృషి చేశాను. అదే విధంగా ఎకనామిక్ ఇండికేటర్స్‌తో ముందుకు పోయాను, ఈరోజు నా ఆలోచన ఒకటే. మళ్లీ ఎకనామిక్ ఇండికేటర్స్‌ను, సోషల్ ఇండికేటర్స్‌ను, ఇంకా పొలిటికల్ ఇండికేటర్స్‌ను కూడా ఏవిధంగా అభివృద్ధి చేయాలనేది చూస్తున్నాం. అధ్యక్షా, కొంతమంది ఆర్థికంగా ఉన్నా ఆనందంగా ఉండరు. కొంతమందిని చూస్తే ఈ విషయం మనకు అర్థమవుతుంది.

అధ్యక్షా, ఈరోజు కొన్ని వర్గాలున్నాయి. ఉదాహరణకు కాపులు ఉన్నారు. కాపులు ఈరోజు వెనకబడి ఉన్నారు. ఎన్నో రోజులుగా కాపుల్ని బి.సి.ల్లో చేర్చమని కోరుతున్నారు. అందుకనే మొన్న ఎన్నికల్లో చాలా క్లియర్‌గా చెప్పాను. రాబోయే ఆరు నెలల్లో ఒక కమిషన్ వేసి, వెనకబడిన వర్గాలకు ఇబ్బంది లేకుండా, కాపుల్ని బి.సి.ల్లో చేర్చే బాధ్యతను నేను తీసుకుంటానని చాలా స్పష్టంగా చెప్పాను. నా మాటను నిలబెట్టుకుంటాను.

(అధికారపక్షం సభ్యులు బల్లలు చరిచారు)

(వై.ఎస్సార్.కాంగ్రెస్ పార్టీ సభ్యులు టైం చెప్పండి అని అన్నారు)

(వై.ఎస్సార్.కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కుర్చోండి...

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ఎకనామిక్స్ ఇండికేటర్స్, సోషల్ ఇండికేటర్స్, పొలిటికల్ ఇండికేటర్సే కాకుండా సమాజంలో ప్రతీ ఒక్కరూ ఆనందంగా ఉండే విధంగా, ఈరోజు హాపీనెస్ ఇండికేటర్స్ వచ్చాయి. ఈరోజు భూటాన్ దేశంలో ఉంది. ఇటీవల పేపర్లో కూడా వస్తోంది. ఒక వ్యక్తికి డబ్బులు ఉండగానే ఆనందంగా ఉండడు, ఒక వ్యక్తికి అధికారం ఉండగానే ఆనందంగా ఉండడు, కానీ మనమందరం ఆలోచించవలసింది ఏమంటే, సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించి, ప్రతీ ఒక్కరి మొహంలో ఆనందం చూడాలన్నది నా ఏకైక కోరిక. అందుకే ఆంధ్రప్రదేశ్‌ని "స్వర్ణాంధ్రప్రదేశ్‌గా" తయారు చేయడమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌ని "హ్యాపీ ప్రదేశ్‌గా " తయారుచేయడం కోసం ఏం చేయాలనే దానిగురించి ఆలోచిస్తునాం అధ్యక్షా. ప్రతీ ఒక్కరూ ఆనందంగా ఉండాలి. కొంతమంది ఏమున్నా ఆనందంగా ఉండరు, లక్షల కోట్లు ఉన్నా ఆనందంగా ఉండరు, అధికారం ఉన్నా ఆనందంగా ఉండరు. అది ఒక మానసిక జబ్బు. అలాంటి వాళ్లు కొంతమంది ఉంటారు. కాని, ప్రజలందరి సమస్యలు పరిష్కారం చేసి, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండేవిధంగా చేస్తాం. కొంత మంది బి.సి.లు ఉన్నారు. వాళ్లల్లో చాలా ఇబ్బందులున్నాయి. ఈరోజు బి.సి. 'సి' నుంచి 'ఎ' కు రావాలని, 'బి' కు రావాలని, వారికి ఆర్థిక వనరులు రావాలని, ఇలాంటి చాలా సమస్యలున్నాయి. నేను యాత్ర చేసినప్పుడు, నా అనుభవంతో నేను సమాజంలో గమనించిన విషయాలు నా మనసులో ప్రగాఢంగా ఉన్నాయి. నా ఆలోచనలతో నేను మనస్సాక్షిగా పని చేస్తాను. ఈ రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని చూడాలని నా జీవిత ఆశయం. "సమాజమే దేవాలయం, పేదవాళ్లే దేవుళ్లు " అని స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ఎప్పుడో చెప్పారు. ఆయన సూక్తిని నిజం చేయడంకోసం పనిచేస్తాను. ఇంతేకాకుండా ఒకమెట్టు ముందుకెళ్లి ఆంధ్రప్రదేశ్‌ని "ఆనందంగా ఉండే ప్రదేశ్‌గా " తయారుచేయడానికి నాంది పలుకుతానని తెలియజేసుకుంటూ, మీ అందరి సహకారం ఇవ్వండి. అందరం కలిసి ఆంధ్రప్రదేశ్‌ను నిర్మాణం చేయాలి. చాలామంది పునఃనిర్మాణం అంటున్నారు, పునఃనిర్మాణం కాదు స్క్రాచ్ నుంచి అభివృద్ధి చేయాలి, పునాది నుంచి అభివృద్ధి చేయాలి, చాలా శ్రమ ఉంది. కానీ ఈరోజు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపు చాలా ఆసక్తిగా చూసి, రావడానికి ఇష్టపడుతున్నారు. పాలసీలు అన్ని క్రియేట్ చేస్తాం. ఇవన్నీ అమలుచేయటానికి ప్రభుత్వ పరంగా సిద్ధంగా ఉన్నాం. ఇవన్నీ సర్దుబాటుకావడానికి ఇంకో పదిహేను లేదా నెల రోజులు పడుతుంది. ఆఫీసర్లు రావాలి, ఉద్యోగస్తులు కావాలి. ఈరోజు నేను కూర్చోవడానికి మామూలుగా ఉన్న లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌ను కన్వర్ట్ చేశారు అధ్యక్షా. ఇక్కడ మీకు ఏవిధంగా ఇబ్బందలున్నాయే, నాకు కూడా ఎవరన్నా వస్తే, కనీసం భోజనం పెట్టడానికి కూడా లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌లో డైనింగ్ హాల్ లేని పరిస్థితి. ఇలాంటి ఇబ్బందులు చాలా ఉన్నాయి. ఇవన్నీ అధిగమిస్తాం. వీటిగురించి మేం భయపడటం లేదు.

అవసరమైతే చెట్టు కింద అయినా కూర్చొని పనిచేస్తాం అని ఆరోజే చెప్పాను. ఇంకోవైపు వికేంద్రీ కరణ జరగాలనే ఉద్దేశంతో, మొట్టమొదటిగా తిరుపతిలో శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయంలో తెలుగుదేశం పార్టీ లెజిస్లేచర్ మీటింగ్ పెట్టాం. నాగార్జున యూనివర్సిటీకి ఎదురుగా ప్రమా ణస్వీకారం చేశాను. మొదటి కాబినెట్ మీటింగ్ విశాఖపట్టణంలో పెట్టాం. ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కర్నూలు లో చేస్తామని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అన్ని జిల్లాలకూ గౌరవం ఇస్తాం. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తాం. మూడు మెగా సిటీలు, స్మార్ట్ సిటీలూ, ఇంకా మిగిలినవి అభివృద్ధి చేయడం కోసం చాలా ప్రణాళికలున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏవిధంగా ఉండాలనే విషయంలో ఒక ఊహాచిత్రాన్ని నా మైండ్‌లో పెట్టుకున్నాను. ఇవన్నీ జరిగిన తరువాత, కసిగా పనిచేస్తా, పట్టుదలతో పనిచేస్తా. అధ్యక్షా, మళ్ళీ ఒక హామీ ఇస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తూనే, తెలుగు జాతిని మొత్తం కలిపి, ఎవరైతే విద్వేషాలను రెచ్చగొడుతున్నారో, వాళ్ళు కూడా ఆశ్చర్యపోయేవిధంగా, అందరినీ కలిపే బాధ్యత కూడా తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని తెలియజేసుకుంటూ, ఈరోజు ఈ అవకాశాన్నిచ్చిన మీకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అందరికీ నా అభినందనలు. థ్యాంక్యూ.

MR.SPEAKER: Leader of the opposition will speak now.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు కొందరు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

గౌరవ సభాపతిః మీరు దయచేసి కూర్చోండి. మీ లీడర్ మాట్లాడుతున్నారు. మీరు కూర్చోండి.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి స్పీచ్ ఏవిధంగా ఉందంటే "If you cannot convince, confuse others." అన్నట్లుగా ఉంది. ముఖ్యమంత్రిగారి స్పీచ్ గురించి ఇంకొక ఉదాహరణ చెప్పాలంటే " ఏమయ్యా కింద పడ్డావ్? అని అడిగితే ... అదొక కలలే-నేను కింద పడలేదులే " అన్నట్లుగా ఉంది. ఈ రెండూ ఖచ్చితంగా చెప్పొచ్చు.

(అధికారపక్ష సభ్యులు తమ అభ్యంతరం తెలియజేస్తుండడంతో అంతరాయం కలుగసాగింది.)

ఋణమాఫీ గురించి... రైతన్నలకూ, అక్క చెల్లెళ్ళకూ బేషరతుగా ఋణాలు మాఫీ చేస్తామని ఎన్నికల్లో వారు హామీ ఇచ్చారు. మొట్టమొదటి సంతకం అదే అన్నారు. ఇవాళ నిజంగా రైతుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందంటే....

(అధికారపక్ష సభ్యులు తమ అభ్యంతరాన్ని కొనసాగిస్తుండడంతో అంతరాయం కలుగసాగింది.)

క్లారిఫికేషన్ అడిగినా.... రైతులకు సంబంధించిన క్లారిఫికేషన్ అడిగినా మీరు వినకపోతే నేనేమి చెప్పాలి?

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపుతో అంతరాయం)

అధ్యక్షా, రైతులకు సంబంధించిన క్లారిఫికేషన్ అడిగినా కూడా, క్లారిఫికేషన్ ఇవ్వడానికి మీరు సిద్ధంగాలేకపోతే నేనేమి చెప్పాలి?

MR.SPEAKER: Please be brief.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఇవాళ ఖరీఫ్ మొదలైంది. రైతుల పరిస్థితి ఎలా ఉందంటే బ్యాంకుల వద్దకు రైతన్నలు ఋణాలకోసం వెళుతున్నారు. రైతన్నలకు ఇవాళ లోన్‌లు అందడంలేదు. పాత ఋణాలను కడితేగానీ, కొత్త ఋణాలు ఇవ్వబోమని బ్యాంకు మేనేజర్లు అంటున్నారు. రైతన్నలకు నోటీసులు ఇస్తున్నారు. ఖరీఫ్ మొదలైపోయింది. తమ ఋణాలు ఎప్పటినుండి మాఫీ అవుతాయో అని ఎదురుచూస్తున్న రైతన్నలకు, క్రాప్ ఇన్స్యూరెన్స్ కూడా అందని పరిస్థితిలో, వ్యయసాయం కోసం ప్రైవేటుగా మనీలాండర్స్ వద్దకెళ్ళి, మూడు రూపాయలు వడ్డీకి, నాలుగు రూపాయల వడ్డీకి డబ్బులు తెచ్చుకుంటున్న పరిస్థితిలో నేటి రైతన్న ఉన్నాడు. వారిని ఉద్దేశించి, ఎప్పటి నుంచి రైతన్నలకు ఋణాలు మాఫీ అవుతాయని నేను అడగదలచుకుంటే, ఆ ప్రశ్నకు... 'కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలి, ఆర్‌బిఐ సహాయం చేయాలి, లేదంటే ఇది కష్టమ'ని గౌరవ ముఖ్యమంత్రి గారి నోట ఇవాళ కొత్తగా సమాధానం వినిపిస్తోంది. ఈమాదిరిగా ఆరోజు ఎన్నికల్లో ఓట్లు అడిగేటప్పుడు ఎందుకు చెప్పలేదు అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇంకొక క్లారిఫికేషన్ కూడా అడగదలచుకున్నాను. 'బాబు వస్తాడు-జాబు వస్తుంది' అని టి.వీ.లలో అడ్వర్టైజ్‌మెంట్‌లు ఇచ్చారు. ప్రతీ మీటింగ్‌లోనూ చెప్పారు. బాబుగారు సంతకం పెట్టిన పామ్‌ప్లేట్‌ను ప్రతీ ఇంటికీ ఇచ్చారు. ఒకవేళ జాబు రాకపోతే రూ.2000/-

నిరుద్యోగ భృతిని ప్రతి ఇంటికీ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పడమే కాకుండా, పామ్‌ఫ్లేట్‌లో సంతకాలు పెట్టి మరీ ఇచ్చారు. ఇవాళ దానిమీద క్లారిటీ లేదు. ఇవాళ, నిన్న బాబుగారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు చూస్తూంటే... మొన్నటి దాకా జాబు అంటే, గవర్నమెంట్ ఉద్యోగమన్న భావన ప్రజల్లో ఉండేది. ఇవాళ చూస్తే... అది కేవలం గవర్నమెంట్ ఉద్యోగాలు మాత్రమే కాదు... ప్రైవేటు, గవర్నమెంట్ అన్నీ కలిపితే.... అని చెప్తున్నారు. గవర్నమెంట్ ఉద్యోగాలు అన్నది పూర్తిగా వెనక్కి వెళ్ళిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. అదొక్కటే కాకుండా, రూ.2000/-ల నిరుద్యోగభృతి ప్రతి ఇంటికి.. అన్నది ఎప్పటి నుండి ఇస్తారు అన్న క్లారిటీ గౌరవ ముఖ్యమంత్రిగారి నుండి రావడంలేదు.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

గౌరవ సభాపతిః క్లారిఫికేషన్స్ అంటే క్లారిఫికేషన్స్ మాత్రమే ఉండాలి. స్పీచ్ కాదు. Kindly be brief about your clarifications.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ, తాము అధికారంలో ఉన్నప్పుడు, పరిశ్రమలేవీ మూయలేదు, ఉద్యోగాలు ఏమీ పోలేదు అన్న భావన కలిగించారు. వారిని నేను ఒక్కటే క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Be brief please.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, చంద్రబాబానాయుడి గారి హయాంలో ఆర్.ఎఫ్.సి., ఆల్విన్ ఫ్యాక్టరీ, సెవరల్ కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్, సెవరల్ షుగర్ మిల్స్ మూతపడిన మాట వాస్తవమా? కాదా? అని అడగదలచుకున్నాను. దాదాపుగా 26,000 మంది ఉద్యోగాలు పోయి నడిరోడ్డు మీద ఉండాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇది వాస్తవమా, కాదా అని అడగదలచుకున్నాను. అధ్యక్షా, (చేతిలోని పేపర్‌ను చూపిస్తూ) ఈ పేపర్ సోర్స్.. "Website of Department of Disinvestments, Government of India-Achievements since 1999 to March 2004." దీనిలో...

గౌరవ సభాపతిః మీరు ఈ సమాచారాన్ని మీ స్పీచ్‌లో చెప్పి ఉంటే బాగుండేది but not in clarifications. Please don't continue your speech. Please ask some clarifications.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డిః ఇవి క్లారిఫికేషన్స్ అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యోగాలేవి పోలేదన్నారు.

గౌరవ సభాపతిః ఎన్ని? You should have mentioned all these things in your speech.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డిః ఉద్యోగాలు ఏమీ పోలేదన్నారు. కంపెనీలేవీ మూతపడలేదన్నారు. ఉద్యోగాలు పోయాయని పేపర్లు చూపిస్తుంటే, దానిని కూడా క్లారిఫికేషన్ కాదు అనంటే ఎలా?

MR.SPEAKER: Be brief please. No speeches.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి : సత్యదూరమైన విషయాలు మాట్లాడినప్పుడు....

MR.SPEAKER: Put an end to your speech please.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి : అధ్యక్షా, విద్యుత్ గురించి... ఇంత దారుణంగా పవర్ కట్స్ ఉంటే, వాటిని ఎప్పటినుండి రెస్టోర్ చేస్తారు, అనే సమాధానం మాత్రం వినబడట్లేదు. గతంలో శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డి గారు 1500 కోట్ల యూనిట్లు కొనుగోలు చేసి.....

MR.SPEAKER: Again, you are giving speeches. What are the clarifications do you want to seek? Tell me.

శ్రీ వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిః అధ్యక్షా, అవన్నీ ఎప్పటి నుంచి చేస్తారు అని క్లారిఫికేషన్ అడుగుతున్నా. శ్రీ వై.యస్.రాజశేఖర రెడ్డి గారు 1500 కోట్ల యూనిట్లు కొనుగోలు చేసి రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చారు. కరెంటు కోతలు లేకుండా చేశారు. శ్రీ చంద్రబాబునాయుడు గారు ఎప్పుడు ఈ కొనుగోలు చేస్తారు అని అడగదలచుకున్నాను.

MR.SPEAKER: Alright. Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అప్పుల గురించి చెప్పారు. ఆస్తులకు, అప్పులకు ఉన్న నిష్పత్తి గురించి మేము చెప్పాం. వారు దాన్ని తప్పుదోవ పట్టించి అప్పుల గురించి మాత్రమే మేము మాట్లాడామన్న భావన ఇచ్చారు. వారు దాన్ని సరి చేసుకోవల్సిన అవసరముంది.

MR.SPEAKER: In the name of clarification, you are giving speeches. Please conclude. సంక్షిప్తంగా చెప్పండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః క్లారిఫికేషన్లు కూడా వద్దంటే నేను చెప్పగలిగింది ఏమీలేదు. ఇంతకన్నా క్లుప్తంగా ఎవరూ అడగలేరు.

మిస్టర్ స్పీకర్ః క్లారిఫికేషన్లు అడగడానికి ఎవరూ వద్దనడంలేదు. క్లారిఫికేషన్ల పేరుతో ప్రసంగం వద్దంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఔట్‌ఫిట్ క్రింద ప్రొజెక్షన్ ఇచ్చే కార్యక్రమాలు చేశారు. వారిని ఒక క్లారిఫికేషన్ సూటిగా అడగదలచుకున్నాను. కాంగ్రెస్ పార్టీని కాపాడేందుకు విప్‌ను జారీ చేసి శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడింది ఇదే చంద్రబాబు నాయుడు గారు కాదా?

(ప్రతిపక్షసభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మీరు (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) సత్యదూరమైన మాటలు చెబుతున్నప్పుడు వాటికి క్లారిఫికేషన్లు, ప్రశ్నలు అడగడం తప్పంటారు.

(అధికారపక్ష, ప్రతిపక్ష సభ్యులు వాగ్బాణాలు విసురుకున్నారు)

(చాలా మంది అధికారపక్ష సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి, Please be seated.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, 2003-04లో తాను అధికారంలో నుంచి తప్పుకుంటున్నప్పుడు రాష్ట్ర రెవెన్యూ మిగులు ఉందన్న సత్యదూరమైన మాట శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు. అది అవాస్తవము, అప్పుడు రాష్ట్రంలో రెవెన్యూ లోటు ఉందని వారికి చెప్పదలచుకున్నాను.

MR.SPEAKER: Please conclude. మీరు క్లారిఫికేషన్లు అడగడంలో టైం లిమిట్ ఉంది. How much time do you want?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః మీరు ఇచ్చిన ప్రసంగంలో క్లారిఫికేన్లు వినే ఓపిక ఉండాలి. వాటిని వింటేనే మీరు మంచి చేయగలుగుతారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Jagan Mohan Reddy garu, please wait for a minute. Please be seated. Yes, Narendra garu.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు అవిశ్వాస తీర్మానం గురించి మాట్లాడటం ఇది రెండవసారి. మేము విప్ ఇచ్చామన్నారు. ఖచ్చితంగా జారీ చేశాం. మీ బెయిల్, కేసుల కోసం కాంగ్రెస్ హైకమాండ్‌తో కుమ్ముక్కు అయితే, మీరు ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి మేము మద్దతు పలకాలా?

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

MR.SPEAKER: Please let him complete, please be seated.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః మేము విప్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులకు ఇవ్వలేదు. మా పార్టీ శాసనసభ్యులకు ఇస్తే వీరికి ఎందుకు సార్ కడుపు నొప్పి?

(సభకు తీవ్ర అంతరాయం)

మీ పార్టీ వారు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులను ప్రలోభపెట్టి మీ పార్టీ వైపుకు తిప్పుకొన్నారు. దీన్ని బహిరంగంగా ప్రజలకు చెప్పాం, మా విధానాన్ని స్పష్టం చేశాం. మీరు కాంగ్రెస్ హైకమాండ్‌తో కుమ్ముక్కై, బైట ఒక రకంగా, ఇక్కడ ఒక రకంగా ప్రవర్తించారు. మీ కేసులు, బెయిల్ కోసం అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలకమని చెప్పాం. అందులో తప్పేముంది?

MR.SPEAKER: Yes, Jagan Mohan Reddy garu, please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఆ రోజు అవిశ్వాస తీర్మానం మేము ఒక్కరమే కాదు, అన్ని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి పెట్టాయి. వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడడానికి విప్ జారీ చేశారు. ఆనాడు రూ.32,000 కోట్ల కరెంట్ భారాన్ని శ్రీ కిరణ్‌కుమార్

రెడ్డి సర్కారు వేస్తే ప్రతిపక్షాలు, కమ్యూనిస్టులు, మేము అందరం కలిసి అవిశ్వాస తీర్మానం పెడితే. . . . .

మిస్టర్ స్పీకర్: మీరు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారికి సమాధానం చెపుతున్నారా, క్లారిఫికేషన్ అడుగుతున్నారా? క్లారిఫికేషన్ అడగండి. ఇది సరి కాదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అవిశ్వాస తీర్మానం పెడితే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కాంగ్రెస్ సర్కారును కాపాడడానికి విప్ జారీ చేశారు.

(మంత్రివర్యులు శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి గారు తనకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Hon'ble Minister Sri.K.E.Krishna Moorthy garu.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, అన్నీ సక్రమంగా జరుగుతున్నాయని వారు చెపుతున్నారు. నేను స్పీకర్‌గా కంటెస్ట్ చేసినపుడు ఎందుకు నాకు ఓటు వెయ్యలేదు. అప్పుడు కాంగ్రెస్‌తో కుమ్మక్కయ్యారు.

MR.SPEAKER: Yes, Jagan Mohan Reddy garu, please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: ఆ రోజు శ్రీ చంద్రబాబు నాయుడు గారు విప్ జారీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడకపోతే అవిశ్వాస తీర్మానం నెగ్గడానికి ప్రతిపక్ష పార్టీలకు 148 మంది సభ్యులు ఉండగా, 146 మంది సభ్యులతో కాంగ్రెస్ సర్కార్ రెండు ఓట్ల మైనారిటీలో ఉంది. ఆ రోజు శ్రీ చంద్రబాబు నాయుడు గారు విప్ జారీ చేయకుంటే రాష్ట్ర విభజన కూడా జరిగి ఉండేది కాదని ఖచ్చితంగా చెప్పగలుగుతాను.

(సభానాయకుడు తనకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Yes, Jagan Mohan Reddy garu, please be seated. Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఆర్థిక ఇబ్బందులున్నాయి. దీనిని అధిగమించడానికి అన్ని మార్గాలను ఆలోచిస్తున్నాం. (పాత దినపత్రికల నకళ్ళను చదువుతూ) give farm

inputs, not loan waiver – YSR, రుణాల రద్దు వద్దు, మాఫీకి బదులుగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వండి, కేంద్రానికి రాజశేఖర్ రెడ్డి సూచన.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

MR.SPEAKER: Please let him complete, please be seated.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, వారు ఎందుకు అంత భయపడి పోతున్నారు. వినే ఓపిక ఉండాలి. మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) అన్‌రూల్‌గా ప్రవర్తించడం సరి కాదు. మీరు అడిగిన వాటికి సమాధానం చెబుతున్నాం. సభ హుందాతనాన్ని అగౌరవపరుస్తున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: All the members are requested to be seated. Kindly ask only clarifications, let the Leader of the House answer first. సమాధానం చెప్పిన తరువాత మీరు మాట్లాడండి. Let the Leader of House answer the clarifications. Please be seated. సమాధానం చెబుతారు, దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ప్రతి ఒక్క మాటకు అడ్డు పడుతున్నారు. సమాధానం చెప్పేటప్పుడు ఓపికతో వినాలి. మీ ఇంట్లో మాట్లాడుకోండి ఇక్కడ కాదు.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం గురించి ఆలోచించాలి. దేనికైనా సరే పూర్వపరాలుంటాయి. ప్రతి ఒక వ్యక్తిని గత చరిత్ర వెంటాడుతుంటుంది. ఆరోజున రాజశేఖర్ రెడ్డి గారు వద్దంటే మేం పోరాడాం. మళ్లీ వచ్చిన తరువాత మేమే ఇప్పించామని క్రెడిట్ తీసుకునే పరిస్థితికొచ్చారు. చివరకు ఇన్‌పుట్ సబ్సిడీని కొంత మంది రైతులకిచ్చారు. నేనేమి చెబుతున్నాను? వీళ్లు కూడా ఆదాయమే లేదు రైతు రుణ మాఫీ ఎలా చేస్తారని అడిగారు. నేను అడుగుతున్నాను. ఏమిటంటే మీరే అన్నీ మాట్లాడుతున్నారు. డబ్బుల్లేవని అంటున్నారు ఇప్పుడే రుణ మాఫీ చేయమనంటున్నారు. ఇప్పుడే సంతకం పెట్టమంటారు. నేను ఆ విషయమే చెప్పాను. మీరు కన్‌ఫ్యూజ్ అయిపోయారు, పబ్లిక్‌ను కన్విన్స్ చేయలేకపోయారు, టోటల్‌గా ఇప్పుడు కూడా కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. మేం కన్‌ఫ్యూజన్‌లో లేం, క్లారిటితో ఉన్నాం. ప్రజలకు చెప్పాం, వారిని ఒప్పించాం కాబట్టే మేం ఇక్కడికొచ్చాం. తప్పకుండా రుణ మాఫీ ఏ విధంగా చేయాలో చేసే ధైర్యం, చేసే చొరవ, చేసే కమిట్‌మెంట్ మాకుంది, చేస్తాం. అంతేగానీ ఇప్పుడే సంతకం చేస్తావా, లేకపోతే ఇంకొకటి చేస్తావా అని అడగడం కరెక్టు కాదు. అందుకనే మీరు ముందు కన్‌ఫ్యూజన్ నుంచి బయటకురండి. కన్‌ఫ్యూజ్ కావద్దండి. ప్రజలకు క్లారిటి

ఉంది, రైతులకు క్లారిటీ ఉంది, నాకు క్లారిటీ ఉంది కాబట్టి నేనిచ్చిన మాటను నిలబెట్టుకుంటానని ప్రజలనుకుంటున్నారు. రాజకీయం చేయాలని మీరనుకుంటున్నారు. మీ రాజకీయాలేమి పనిచేయవు. మీరేమి చింతించాల్సిన పని లేదు.

అధ్యక్షా, నేనొకటే ఆలోచించాను. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల చితికిపోయారు. ఎంత కష్టమైనా సరే బరువు భరించాలనుకున్నాను. సర్దార్ వల్లభాయ్ పటేల్ చాలా కాలం క్రిందట హోం మినిస్టర్‌గా ఉన్న సమయంలో ఒక మాట చెప్పారు. "నాయకుడిగా మన బాధ్యతలను మనమే తలకెత్తుకుందాం, అప్పుడు ప్రజలు తమ బాధ్యతలను తామే స్వీకరిస్తారు". అంటే దానర్థమేమిటి? నాయకుడిగా మన బాధ్యతలను మనమే తలకెత్తుకుందాం అప్పుడు ప్రజలు తమ బాధ్యతలను తామే స్వీకరిస్తారు. అదే నేను ఇప్పుడు చేస్తున్నాను. భారమని నాకు తెలుసు. భారమైనా మీరు కాదన్నారు. నేను ఇది అవును, చేస్తాను, నిరూపిస్తానని చెప్పే ప్రజల ముందుకుపోయాను. అదే నాకు మీకు ఉన్న వ్యత్యాసం. ప్రజల భారాన్ని మోయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. రైతులను రుణ విముక్తులను చేయడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తప్పకుండా చేస్తాను. మీరు చూస్తూనే ఉండండి. తప్పకుండా అది జరుగుతుంది. అంతేగాని వేరే భ్రమలు మీరు పెట్టుకోవద్దు. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకమునుపే, రుణ మాఫీ ఫైల్ పైన సంతకం చేయకమునుపే, ఎప్పుడు సంతకం చేస్తారు, ఎప్పటి నుంచి అమలవుతుంది అని అడగటం భావ్యం కాదు. ఇంకా నా దగ్గరకు ఫైల్ కూడా రాలేదు. ఇదెక్కడి విడ్డూరం? నాకైతే అర్థం కాలేదు. ఇది తొలి శాసనసభ సమావేశం. నేను ఇంతకుముందే అన్ని విషయాలను చెప్పాను. అన్నీ విన్న తరువాత కూడా వీరి పరిస్థితి చూస్తుంటే నాకే జాలేస్తోంది.

(వైఎస్ఆర్‌సిపి సభ్యుల నుంచి సభకు అంతరాయం)

కాస్తో కూస్తో మీకు వినే ఓపికైనా ఉండాలి కదా? కనీసం ఫైల్‌ను స్టడీ చేయాలి కదా? స్టడీ చేయకుండా ఇప్పుడే సంతకం పెడతావా, ఎక్కడ సంతకం పెడతావో చెప్పని అంటే ఏం చేయాలనే అనుభవం నాకు లేదా? మీరు చెప్పింది చేయడానికే నేను ఇక్కడకు వచ్చానా? కాదు. ప్రజలకు చెప్పింది చేయడానికే నేను ఇక్కడకు వచ్చాను తప్ప మీ కోసం నేను ఇక్కడకు రాలేదు. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోండి. మీరు కన్‌ఫ్యూజ్ అయిపోయారు. ఆ కన్‌ఫ్యూజన్‌లో ఏదేదో మాట్లాడుతున్నారు తప్ప ఇంకొకటి కాదు. నిన్న మొన్న ఒక మాజీ మంత్రి మాట్లాడతాడు. ఏమనంటే "మేమేమి సన్యాసులం కాదు, రాజకీయవాదులం, మరో 25 వేల మంది ఆదర్శ రైతుల ఎంపిక. అధికులు మావారే - మాజీ మంత్రి రఘువీరా". అంటే వారి

కోసం మీరు పోరాడుతున్నారు. మీకు కాంగ్రెస్ పార్టీకి తేడా ఏమీ లేదు. కానీ తేడా ఏమిటని మీరు నిర్ణయించుకోవాలి.

అధ్యక్షా, నేను ఫైనల్‌గా ఒకటే చెబుతున్నాను.

(వైఎస్ఆర్‌సిపి సభ్యులు వారి స్థానాల్లో నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ భూమా నాగిరెడ్డి: సార్, క్లారిటీ కావాలి.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. నాగిరెడ్డి గారూ, దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: నాకు క్లారిటీ ఉంది. ఒకటే వారికి చెబుతున్నాను. నాకైతే క్లారిటీ ఉంది. ఏం చేయాలన్నది నాకు స్పష్టత ఉంది. వర్కౌట్ చేస్తున్నాను. భారత ప్రభుత్వంతో various alternatives కూడా వర్కౌట్ చేస్తున్నాను. మీరు సహకరిస్తే ఏవైతే అవినీతి డబ్బులున్నాయో మొత్తం డబ్బులిస్తే తక్షణమే రైతు రుణ మాఫీ చేస్తాం. ఒక నిమిషంలో పనైపోతుంది. కాబట్టి అనవసరంగా ఎవరో చెప్పిన మాటలు విని సభకు రావద్దండి.

(వైఎస్ఆర్‌సిపి సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మీరు ఒకదానికొకటి లింక్ పెట్టొద్దు. అది వేరు ఇది వేరే. అందుకనే వాస్తవ పరిస్థితులందరికి తెలియాలని series of white papers రేపటి నుంచి గానీ, ఎల్లుండి నుంచి గానీ రిలీజ్ చేస్తాను. వాస్తవ పరిస్థితి ప్రజలకు తెలియాలి. అక్కడి నుంచి రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టాలు తెలియాలి. అక్కడి నుంచి మళ్లీ ప్రజలను ఇన్‌వాల్వ్ చేసి రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ఆ విధంగా అభివృద్ధి చేస్తాం. మీరు చూడండి. నేనిచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నాను. కష్టపడతాను, నేనిచ్చిన హామీలను నిలబెట్టుకుంటా. మళ్లీ మీరు ఏం చెప్పాల్సిన పనిలేదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. ఒక కొటేషన్ చదివి వినిపిస్తాను.

అధ్యక్షా, స్వామి వివేకానంద గారు ఒక మాట చెప్పారు. ఇది చెప్పిన తరువాత వీళ్లందరూ వింటారని నేను అనుకుంటున్నాను. వినకపోతే వాళ్ల విజ్ఞతకే నేను వదిలిపెడతాను. “We are responsible for what we are and what we are has been the result of our action; it certainly follows in the future and it can be produced by the present action. So, we have to know how to act.” ఒకప్పుడు చేసిన పాపాలు ఇప్పుడు అనుభవిస్తున్నాం. దాని ఫలితాలే ఈ కర్మ. కర్మ ఫలితాలనే ఇప్పుడు మనం అనుభవిస్తున్నాం. ఈరోజు చేసే కర్మ ఫలితాలు భవిష్యత్‌లో అనుభవిస్తాం. మన చేతుల్లో శక్తి

ఉంది. ఏ విధంగా మనమనుకుంటే అవి జరుగుతాయి. నాకైతే చాలా దృఢ సంకల్పముంది. ఈ కొటేషన్‌ను మేమెప్పుడూ నమ్ముతాం. అందుకనే ఈ రోజు నేను చేసే ఏ కర్మ, ఏ పనిచేసినా అది ఈ రాష్ట్ర భవిష్యత్‌కు ఉపయోగం ఉంటుంది. కాబట్టి ఎవరూ భయపడనవసరం లేదు. ఒకప్పుడు మనం చేసిన కర్మ వల్ల కూడా ఇప్పుడు అవస్థలు పడుతున్నాం. దాన్ని కూడా కరెక్ట్ చేస్తాం. తప్పకుండా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం మీరు కూడా సహకరించమని మరొకసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. కొటేషన్ విన్న తరువాత కూడా మీరెవరైనా మాట్లాడితే అది మీ విజ్ఞతకే వదిలిపెడతాను.

MR. SPEAKER : The question is :

That the following motion moved by Sri Dhulipalla Narendra Kumar is before the House.

**"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in the First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 21-06-2014."**

**(Pause)**

**The Motion was adopted and the resolution was passed.**

**MR. SPEAKER: Now, I would like present the current session statistics before the House.**

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
**STATISTICS FOR THE FIRST SESSION**
**19-06-2014 TO 24-06-2014.**

| | |
|---|---|
| 1. No. of days for which the Assembly sat | 5 |
| 2. No. of hours for which the Assembly worked | Hrs.19 Mts.25 |
| 3. No. of speeches made by the Members | 52 |

| | |
|---|---|
| 4. No. of statements made by the Ministers | 1 |
| 5. No. of Bills introduced | 1 |
| 6. No. of Bills Passed | 1 |
| 7. No. of Government Resolutions adopted | 3 |

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 24-06-2014

| | |
|---|---|
| 1. Telugu Desam Party | 101 |
| 2. Y.S.R. Congress Party | 66 |
| 3. Bharatiya Janata Party | 4 |
| 4. Navodaya Party | 1 |
| 5. Independent | 1 |
| 6. Vacant | 2 |
| Total | 175 |

**Now, with the consent of the House, I adjourn the House Sine Die.**

**(The House then adjourned Sine Die at 2-30 PM)**